ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

హైదరాబాద్

fb.com/vaartha Digital

Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

6-2-2026 శుక్రవారం సంపుటి: 32 సంచిక: 06 పేజీలు: 10+4 వెల: 6.50

విద్వేష ప్రసంగాల నియంత్రణకు చట్టం తీసుకొస్తాం: సిఎం 2

డబ్ల్యుపిఎల్ చాంపియన్‌గా ఆర్సీబి 7

# జాతీయ హోదాలేదా?

## పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును పట్టించుకోని ప్రధాని మోడీ

### బిఆర్‌ఎస్, బిజెపి కుమ్మక్కు రాజకీయాలు

### కరీంనగర్‌కు ఔటర్‌రింగ్‌రోడ్డు

### కెసిఆర్‌కు ఎటిఎంగా మారిన కాళేశ్వరం

### చొప్పదండి 'ప్రజాపాలన' సభలో సిఎం రేవంత్



చొప్పదండి మండలం 'ప్రజాపాలన ప్రగతిబాట' సభలో సిఎం రేవంత్

**చొప్పదండి, ప్రభాతవార్త:** పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టులకు ప్రధాని నరేంద్ర మోదీ జాతీయ హోదాను కల్పించలేదని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. గురువారం కరీంనగర్ జిల్లా చొప్పదండి మండల పరిధిలోని గుమ్లాపూర్ గ్రామంలో చొప్పదండి శాసనసభ్యుడు మేడిపల్లి సత్యం అధ్యక్షతన ఏర్పాటుచేసిన ప్రజాపాలన ప్రగతి బాట బహిరంగ సభలో ముఖ్యమంత్రి పాల్గొని మాట్లాడారు..తెలంగాణ ఉద్యమ సమయంలో రాష్ట్రం ఏర్పాటు చేస్తామని సోనియాగాంధీ మాట ఇచ్చి మాట తప్పకుండా తెలంగాణను ఇచ్చారన్నారు. పదేళ్లు అధికారాన్ని బిఆర్ఎస్ పార్టీకి కట్టబెట్టిన వేల కోట్లు సంపాదించుకున్నారే తప్ప ప్రజలకు చేసింది ఏమీ లేదన్నారు. పదేళ్ల తర్వాత ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకుంటే ఇప్పుడు వాళ్లు విషం చుమ్ముతున్నారని విమర్శించారు. ప్రజా ప్రభుత్వంలో పేదలకు ఇందిరమ్మ ఇళ్లను ఇచ్చామన్నారు.రైతులకు ఉచిత కరెంటు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిందని తెలిపారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా 10 లక్షల వరకు పేదలకు ఉచిత వైద్యాన్ని అందిస్తున్న ఘనత కాంగ్రెస్‌కు దక్కుతుందన్నారు. సన్న బియ్యం,ఆర్టీసీలో మహిళలకు ఉచిత సౌకర్యాన్ని కల్పించామన్నారు.ఢిల్లీ నుంచి వచ్చిన పెద్దమనిషి పాలమూరుకు వచ్చారని బండి సంజయ్, కిషన్ రెడ్డి,డీకే అరుణ సమావేశానికి హాజరయ్యారని పాలమూరు రంగారెడ్డి లకు జాతీయ హోదా ఎందుకు కల్పించలేదని వాళ్ళు ఎందుకు అడగలేదని ఆరోపించారు.కాంగ్రెస్ కార్యకర్తలు మున్సిపల్ ఎన్నికల్లో ఒక్క సీటు కూడా బిజెపిని గెలవనీయరని డంకపతంగా చెప్పారు.బిజెపి జాతీయ అధ్యక్షుడు ఎందుకు ప్రస్తావించలేదని ప్రశ్నించారు. మెట్రో రైలు రెండోదశ గురించి కాళేశ్వరం విచారణపై మాట్లాడకపోవడం విడ్డూరంగా ఉందన్నారు.మూసి ప్రక్షాళన నిధులు ఉసెత్తలేదని ఏ మొహం పెట్టుకొని బిజెపి జాతీయ నాయకులు రాష్ట్రానికి వస్తున్నారన్నారు. పార్లమెంటు ఎన్నికలలో బిఆర్ఎస్ అవయవదానం చేసి బిజెపిని ఎనిమిది స్థానాల్లో గెలిపించిందన్నారు.అసెంబ్లీ సాక్షిగా తీర్మానం చేసి కాళేశ్వరంపై సిబిఐ విచారణ చేయాలని కేంద్రానికి పంపిస్తే ఆరు నెలలైనా ఎందుకు చర్యలు తీసుకోలేదో చెప్పాలని డిమాండ్ చేశారు. కాళేశ్వరం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు ఏటీఎంగా మారిందని,ప్రధాని ఎందుకు

>>2



# వారి తప్పుల్ని సవరిస్తున్నా

## కాంగ్రెస్‌కు ఆలోచనలు లేవు, ప్రణాళిక లేదు

### విపక్షాలపై నిప్పులు చెరిగిన ప్రధాని నరేంద్ర మోడీ

### వాణిజ్య ఒప్పందాలపై రాజ్యసభలో వివరణ

### ఖర్గేపై సెటైర్లు.. విపక్షాలు వాకౌట్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5:** విపక్షాలతో పాటు గతంలో ప్రధానులుగా పనిచేసిన వాళ్ల తప్పిదాల్ని సరిచేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు ప్రధాని నరేంద్ర మోడీ ఇవాళ రాజ్యసభలో వెల్లడించారు. బుధవారం లోక్ సభలో విపక్ష నేత రాహుల్ గాంధీని మాట్లాడనివ్వకుండా అడ్డుకున్నందుకు నిరసనగా గురువారం ప్రధాని ప్రసంగాన్ని అడ్డుకునేందుకు విపక్షాలు ప్రయత్నించాయి. రాజ్యసభలో రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాద తీర్మానానికి సమాధానంగా, భారతదేశం నేడు అనేక దేశాలకు విశ్వసనీయ భాగస్వామి అని, ప్రపంచ సంక్షేమం కోసం దేశం తన పాత్రను పోషిస్తోందని ప్రధాని మోదీ అన్నారు. దేశం కోసం కాంగ్రెస్‌కు ఎటువంటి దార్శనికత, ప్రణాళిక లేదా ఆలోచనలు లేవని ప్రధాని విమర్శించారు. ఓవైపు తాను ప్రసంగం చేస్తున్నా నిలబడి నినాదాలు చేస్తున్న విపక్ష నేత మల్లికార్జున ఖర్గేను ఉద్దేశించి "మీ వయస్సు ప్రకారం మీరు కూర్చుని నినాదాలు చేయవచ్చని ప్రధాని మోడీ చురకలు అంటించారు. నినాదాలు చేసిన తర్వాత ప్రతిపక్షాలు రాజ్యసభనుండి వాకౌట్ చేశాయి. ప్రధానమంత్రి తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ. అనంతరం అభివృద్ధి చెందిన దేశాలకు వృద్ధ్యాప్యం వస్తుంటే, మన దేశానికి మాత్రం యవ్వనం వస్తోందన్నారు. ప్రపంచంలో అత్యంత ముఖ్యమైన ప్రతిభావంతులైన సమూహాలలో మనదీ ఒకటన్నారు. ప్రపంచ సంఘర్షణల సమయంలో భారతదేశం ఒక ఆశాకిరణంగా నిలుస్తోందన్నారు. భారతదేశం అధిక వృద్ధి, తక్కువ ద్రవ్యోల్బణం ప్రత్యేక కలయికను కలిగిఉందని ప్రధాని మోడీ గుర్తుచేశారు. ప్రపంచం మొత్తం ప్రపంచ దక్షిణాది గురించి మాట్లాడుతుందని, భారత్ ప్రపంచ దక్షిణాదికిస్వరంగా మారిందన్నారు.గతంలో భారత్‌తో ఒప్పందాలు చేసుకోవడానికి

>>2

## ఓటర్ల సవరణకు రాష్ట్రంలో 'సర్'

### ఏప్రిల్, మే నెలలో షెడ్యూలు

### రాష్ట్ర ఎలక్టోరల్ ఆఫీసర్ సుదర్శన్‌రెడ్డి

**హైదరాబాద్, ఫిబ్రవరి 5, ప్రభాత వార్త:** తెలంగాణలో ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ చట్టం (ఎస్ఐఆర్) అమలు కానుందని రాష్ట్ర ఎలక్ట్రోరల్ ఆఫీసర్ సుదర్శన్‌రెడ్డి ప్రకటించారు. సర్ అమలు కోసం రాష్ట్రంలో ముందస్తు ఏర్పాట్లు జరుగుతున్నాయని వెల్లడించారు. ఈ మేరకు సర్ అమలు సన్నాహక చర్యల్లో భాగంగా గురువారం రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఆయన సమావేశం నిర్వహించారు. సర్ అమలు నేపథ్యంలో రాజకీయ పార్టీలు పోలింగ్ బూత్ స్థాయి ఏజెంట్లను నియమించుకోవాలని తెలిపారు.అమలులో రాజకీయ పార్టీల బీఎల్ఏలు, బూత్‌స్థాయి అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. ఓటర్ల జాబితా సవరణలో కచ్చితత్వం, పారదర్శకత, సకాలంలో సమస్యల పరిష్కారం

>>2



# గ్రూప్-1 అభ్యర్థులకు ఊరట

## సింగిల్ జడ్జి తీర్పును రద్దు చేసిన సిజె ధర్మాసనం

### హైకోర్టు తీర్పును స్వాగతించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, ప్రభాతవార్త, ఫిబ్రవరి 5:** తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తరువాత మొదటిసారిగా నిర్వహించిన గ్రూప్-1 నియామకాలపై గతంలో సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పును సీజే ధర్మాసనం గురువారం రద్దు చేస్తూ తుది తీర్పును ప్రకటించింది. హైకోర్టు తీర్పుతో గ్రూప్-1లో నియామకం పొందిన అభ్యర్థులతోపాటు, తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టిజిపిఎస్‌సి)కి ఊరట లభించినట్టయింది. హైకోర్టు తీర్పును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వాగతించారు. వాదనలు పూర్తయిన అనంతరం తుది తీర్పుకు రెండు వాయిదాలు తీసుకున్న ధర్మాసనం గురువారం తుదితీర్పును ప్రకటించింది. తుది తీర్పు గ్రూప్-1లో ఎంపికైన అభ్యర్థులకు, తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టిజిపిఎస్‌సి)కి అనుకూలంగా వచ్చింది. గత ఏడాది డిసెంబర్ 30న గ్రూప్-1 నియామకాలపై తుది వాదనలు జరిగిన విషయం తెలిసిందే. ఇరువాదనలు విన్న ధర్మాసనం.. తీర్పును ఈ ఏడాది జనవరి 22న వెలువరించనున్నట్టు ప్రకటించింది. జనవరి 22న తుది తీర్పును మరోసారి వాయిదా వేసి.. ఫిబ్రవరి 5న వెలువరించనున్నట్టు సీజే ధర్మాసనం ప్రకటించింది. కేసుకు సంబంధించిన తీర్పు కాపీ ఇంకా సిద్ధం కాలేదని న్యాయవాదులకు డివిజన్ బెంచ్ సమాచారం ఇచ్చింది. ఈ నేపథ్యంలోనే తుది తీర్పును ఈ నెల 5న వెలువరించనున్నట్టు ప్రకటించింది. గ్రూప్-1 పరీక్షల నిర్వహణ, కరెక్షన్, బయోమెట్రిక్ నిబంధనల అమలులో లోపాలు ఉన్నాయంటూ పలువురు అభ్యర్థులు గతంలో హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై విచారణ జరిపిన సింగిల్ బెంచ్, గ్రూప్-1 ఫలితాలను రద్దు చేస్తూ తీర్పునిచ్చిన విషయం తెలిసిందే. జవాబు పత్రాలను తిరిగి మూల్యాంకనం చేయాలని, అవసరమైతే పరీక్షను మళ్లీ నిర్వహించాలని ఆదేశిస్తూ సింగిల్ బెంచ్ స్టే విధించిన విషయం తెలిసిందే. అనంతరం సింగిల్ బెంచ్ తీర్పును సవాల్ చేస్తూ తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టిజిపిఎస్‌సి)తోపాటు గ్రూప్-1కి ఎంపికైన అభ్యర్థులు డివిజన్ బెంచ్‌లో అప్పీల్ చేశారు. ఈ కేసును ప్రధాన న్యాయమూర్తి ధర్మాసనం విచారణ జరిపి.. సింగిల్ బెంచ్ ఇచ్చిన స్టేను ఎత్తివేస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. నియామకాలు మాత్రం కోర్టు ఇచ్చే తుది తీర్పునకు లోబడి ఉంటాయని ధర్మాసనం స్పష్టం చేసింది. సింగిల్ బెంచ్ తీర్పుపై సీజే ధర్మాసనం స్టే విధించడంతో.. ప్రభుత్వం వేగంగా స్పందించి ఎంపికైన 562 మంది అభ్యర్థులకు నియామక పత్రాలను అందజేసింది.

>>2



2

# 4 వారాల్లో రెగ్యులర్ డిజిపిని నియమించాలి

### తెలంగాణ ప్రభుత్వం, యుపిఎస్సీకి సుప్రీంకోర్టు ఆదేశం






పార్లమెంటు సమావేశాల నేపథ్యంలో గురువారం సమావేశమైన కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే, సీనియర్ నేతలు రాహుల్ తదితరులు

# రాష్ట్రంలో 'సర్'

>> కోసం స్థానికులనే బీఎల్‌ఏగా నియమించాలని పార్టీలకు సూచించారు. బూత్ స్థాయిలో బలమైన సమన్వయం ఈ ప్రక్రియకు కీలకమని ఆయన స్పష్టం చేశారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 12 రాష్ట్రాల్లో ఎస్‌ఐఆర్ ప్రక్రియ కొనసాగుతున్నదని.. మిగతా రాష్ట్రాలకు సంబంధించి తెలంగాణలోనూ షెడ్యూల్ ఏప్రిల్, మే మధ్య ప్రకటించే అవకాశం ఉందని వివరించారు. నోటిఫికేషన్ వెలువడిన తర్వాత సమయం పరిమితంగా ఉంటుండటంతో రాష్ట్రంలో ముందస్తు సన్నాహక పనులు ఇప్పటికే ప్రారంభమయ్యాయని చెప్పారు. ఇందులో భాగంగా 2025 ఓటర్ల జాబితాలో ఉన్న ఓటర్లను 2002 ఎస్‌ఐఆర్‌లో నమోదైన ఓటర్లతో అనుసంధానించేలా టేబుల్‌టాప్ మ్యాపింగ్ చేపట్టామని తెలిపారు. అనంతరం ఫీల్డ్ స్థాయి మ్యాపింగ్ కొనసాగుతుండగా, ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో నివాసాలను గుర్తించి ధృవీకరించేందుకు బీఎల్‌ఓలు ఇంటింటి సర్వేలు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. ఎస్‌ఐఆర్ సమయంలో ప్రతీ పోలింగ్ ప్రాంతాన్ని బీఎల్‌ఓలు మూడు నుంచి నాలుగు సార్లు సందర్శిస్తారని తెలిపారు. మొదటి సందర్శనలో ఎన్యుమరేషన్ ఫారాలు పంపిణీ చేస్తారని.. తదుపరి సందర్శనల్లో ముందుగా అందుబాటులో లేని కుటుంబాలను కవర్ చేస్తారని చెప్పారు. సన్నాహక దశలో మ్యాపింగ్ కాకపోయిన ఓటర్లు కూడా ఎస్‌ఐఆర్ సమయంలో తమ వివరాలు సమర్పించుకునే అవకాశం ఉంటుందని స్పష్టం చేశారు. బూత్ స్థాయిలో ఫిర్యాదులను తగ్గించి, అర్హులైన ఏ ఒక్క ఓటరు కూడా ఓటర్ల జాబితా నుంచి తప్పిపోకుండా చేయడంలో బీఎల్‌ఏల నియామకం సహాయపడుతుందని చెప్పారు. ఈ సమావేశంలో అదనపు సీఈఓ వాసం వెంకటేశ్వర్‌రెడ్డి, డిప్యూటీ సీఆర్‌ఓ హారిసింగ్ తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

### విద్వేష ప్రసంగాల నియంత్రణ కోసం

# అసెంబ్లీ సమావేశాల్లో చట్టం తీసుకొస్తాం

### ముస్లింలకు 4శాతం రిజర్వేషన్ల కోసం సుప్రీంకోర్టుకు జనాభా వివరాలిస్తాం

### మున్సిపల్ ఎన్నికల్లో మైనారిటీ అభ్యర్థులను గెలిపించుకోవాలని పిలుపు

### జమీయత్ ఉలేమా-ఇ-హింద్ సంస్థ సభలో ప్రసంగించిన సిఎం రేవంత్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఫిబ్రవరి5:** దేశంలో మైనార్టీలు, మెజార్టీ ప్రజలు కలిసి ముందుకు వెళ్ళడానికి జమీయత్ ఉలెమా-ఇ-హింద్ సంస్థ పాటుపడుతోందని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. గురువారం సాయంత్రం హైదరాబాద్‌లోని జమియత్ ఉలెమా -ఇ -హింద్ సంస్థ ఏర్పాటు చేసిన సభలో సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. లోకసభ ఎన్నికల్లో తాను మల్కాజిగిరి నుంచి బరిలో దిగినప్పుడు జమియత్ స్వచ్ఛందంగా తనకు సహకరించిందని గుర్తు చేసుకున్నారు. తాను గల్లీ నుంచి ఢిల్లీ వెళ్లడానికి ఈ సంస్థ సహకరించిందని పేర్కొన్నారు. తద్వారా హిందువులతోపాటు ముస్లింలు తనను గెలిపించి పార్లమెంట్‌కి పంపారని ఆయన వివరించారు.

ఈ నేపథ్యంలో లోక్‌సభలో పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీకి తోడుగా ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాపై తాను పోరాటం చేశానని చెప్పారు. మైనార్టీల అండతో తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైందని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ అనేక మంది మైనార్టీ నేతలకు అవకాశం ఇచ్చిందని సీఎం రేవంత్ సోదాహరణగా వివరించారు.

సల్మాన్ ఖుర్షీద్, హమ్మద్ పటేల్ తదితర నేతలు కాంగ్రెస్ పార్టీలో అగ్ర నాయకులయ్యారని గుర్తు చేశారు. ఇక రాష్ట్రంలో అజారుద్దీన్, షబీర్ అలీ లాంటి వాళ్లకు ఎంఎల్‌ఏ టికెట్‌లు సైతం ఇచ్చామని తెలిపారు. అవకాశం ఉన్న చోట్ల మైనార్టీ నేతలకు అవకాశం ఇచ్చామన్నారు. అలాగే 8 కార్పొరేషన్ల చైర్మన్లుగా మైనార్టీలను నియమించామని గుర్తు చేశారు.

అజారుద్దీన్ ఎన్నికల్లో ఓడిపోయినా ఎమ్మెల్సీగా అవకాశం ఇచ్చి మంత్రిని చేశామన్నారు. పార్టీ టికెట్ ఇచ్చినప్పుడు ఆయనను గెలిపించుకునే బాధ్యత మీదేనంటూ వారికి స్పష్టం చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో మైనార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలని సీఎం రేవంత్ పిలుపునిచ్చారు. విద్వేష ప్రసంగాల నియంత్రణ కోసం రానున్న అసెంబ్లీ సమావేశాల్లో చట్టం తీసుకు రానున్నట్లు ప్రకటించారు. విద్వేష ప్రసంగాలకు అడ్డుకట్ట వేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని స్పష్టం చేశారు. దేశం అభివృద్ధి చెందాలంటే అంతా కలిసి మెలిసి ముందుకు సాగాలని సీఎం రేవంత్ ఆకాంక్షించారు. పెట్టుబడులు రావాలంటే శాంతి భద్రతల పరిరక్షణ ముఖ్యమన్నారు. ఏ ఒక్కరి వల్ల దేశం అభివృద్ధి చెందదని తెలిపారు. ఒక్కరే పదవిలో ఎల్లకాలం ఉండలేరన్నారు. వైఎస్ రాజశేఖర రెడ్డి రాష్ట్రంలో మైనార్టీలకు నాలుగు శాతం రిజర్వేషన్లు కలిపించారని గుర్తు చేశారు. ఈ రిజర్వేషన్ల అంశం ప్రస్తుతం సుప్రీంకోర్టులో ఉందన్నారు. కులగణన చేసినప్పుడు రాష్ట్రంలో మైనార్టీ జనాభా కూడా లెక్కించామని వివరించారు. సుప్రీంకోర్టులో నాలుగు శాతం రిజర్వేషన్ల కేసు విచారణకు వచ్చినప్పుడు మైనార్టీ జనాభా లెక్కలను అందిస్తామని వారికి ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. మైనార్టీలకు నాలుగు శాతం రిజర్వేషన్లు అమలు అయ్యేలా కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన రిజర్వేషన్ల వల్ల అనేక మందికి ఉద్యోగాలు వచ్చాయని వివరించారు. విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలంటూ మైనార్టీలకు ఈ సందర్భంగా సూచించారు. మైనార్టీలకు ఇచ్చిన 4 శాతం రిజర్వేషన్లు రద్దు చేస్తామని కేంద్ర మంత్రి అమిత్ షా అంటున్నారని విమర్శించారు. అమిత్ షాకు దమ్ముంటే తెలంగాణలో అధికారంలోకి రావాలని తాను సవాల్ విసిరానని చెప్పారు. ఒక పార్టీ(బిఆర్‌ఎస్) అవయవ దానం చేయడం వల్ల బీజేపీ ఓట్ల శాతం భారీగా పెరిగిందని సీఎం రేవంత్ అభిప్రాయపడ్డారు.

# జారి పడ్డా!

### కాలికి గాయమైంది, అయినా పార్లమెంట్‌కు వస్తా

### కాంగ్రెస్ ఎంపి శశిథరూర్ వెల్లడి



గురువారం గాయంతో పార్లమెంటుకు వచ్చిన ఎంపి శశిథరూర్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5:** సీనియర్ కాంగ్రెస్ నేత, ఎంపి శశిథరూర్ గురువారం పార్లమెంట్‌లో చక్రాల కుర్చీలో దర్శనమిచ్చారు. ఏమైంది సార్ అంటూ సహచర ఎంపీలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. బుధవారం పార్లమెంటు నుండి బయటకు వస్తున్నప్పుడు కింద పడిపోయాను. దురదృష్టవశాత్తు, వెంట్రుకవాసి (హెయిర్‌లైన్ ఫ్రాక్చర్) గాయం అయింది," అని ఆయన అన్నారు. గాయం అయినప్పటికీ, తాను పార్లమెంటు సమావేశాలకు మరియు అధికారిక విధులకు హాజరవుతూనే ఉంటానని థరూర్ చెప్పారు. "ప్రతిరోజూ వస్తాను. వచ్చే వారం కూడా కమిటీ సమావేశాలకు హాజరవుతాను, అయితే దురదృష్టవశాత్తు వీల్‌చైర్‌లో రావాల్సి ఉంటుంది," అని ఆయన అన్నారు. అంతకు ముందు, థరూర్ పార్టీ అంతర్గత చర్చలకు హాజరు కానందుకు క్షమాపణలు చెప్పారు. తాను కొన్ని వైద్య పరీక్షలు చేయించుకోవాల్సి వచ్చిందని వివరించారు. "దయచేసి నన్ను క్షమించండి, తాను ఇక్కడ లేను ఎందుకంటే తాను క్లినిక్‌లో ఎక్స్ రే తీయించుకోవడానికి వెళ్లి ఆసుపత్రికి వెళ్లాల్సి వచ్చింది. దీని కారణంగా, మా పార్టీ సమావేశంలో జరిగిన చర్చలలో పాల్గొనలేకపోయాను," అని శశిథరూర్ వివరించారు.

## వారం - వర్జ్యం

06-02-2026, శుక్రవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
మాఘమాసం, ఉత్తరాయణం
శిశిర ఋతువు, కృష్ణపక్షం, ధనిష్ఠ కార్తె
పంచమి రా.1.22
హస్త రా.12.27
వర్జ్యం : ఉ.9.08-10.52
దు.ఉ.8.56-9.42, 2) మ.12.45-1.31
శుభసమయం:ఉ.7.30-8.30,సా.6.15-6.45
రాహుకాలం - ఉ.10.30-12.00

## వార్తాఫలం

**మేషం:** నంతానాన్ని క్రమశిక్షణలో ఉంచడానికి గాను మీరు చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి.చిరకాల స్వప్నం నెరవేరే సమయం.

**వృషభం:** మిత్రులతో ఏర్పడిన విభేదాలు పరిష్కారమవుతాయి. వ్యవహారాలలో ఆటంకాలు ఎదురైనా అధిగమిస్తారు.

**మిథునం:** శత్రువర్గం సృష్టించే సమస్యలు సైతం అధిగమిస్తారు. ఆరోగ్యం పట్ల మెలుకువ అవసరం. శ్రమ అధికం.

**కర్కాటకం :** గతంలో కొనుగోలు చేసిన కమర్షియల్ భూములను అమ్మకానికి పెడతారు. కీలక నిర్ణయాలు తీసుకుంటారు.

**సింహం:** అనుమానంగా ఉన్న వ్యవహారాలతో సందేహాలు మరింత బలపడతాయి. వృత్తిలో స్వల్ప మార్పులు.

**కన్య :** ఉద్యోగాలలో వెసలుబాటు తెచ్చుకొని ఎంతోకొంత సమయాన్ని కేటాయించి కుటుంబ సభ్యులతో గడుపుతారు.

**తుల:** కొద్దిపాటి పెట్టుబడులతో అధిక లాభాలను తెచ్చే స్వల్పకాలిక వ్యాపారాలపైన దృష్టిని సారిస్తారు. వస్త్రలాభం.

**వృశ్చికం:** మీ భావాలను ఉద్దేశాలను అర్థం చేసుకోగల ఆత్మీయ వర్గం అందుబాటులో ఉంటారు.కొత్త మిత్రులు పరిచయమవుతారు.

**ధనుస్సు:** కుటుంబంలో ఏర్పడిన చికాకులు తొలుగుతాయి. ఉద్యోగులకు ఇంక్రిమెంట్లు రాగలవు.పోటీ పరీక్షలలో విజయం.

**మకరం:** రాజకీయ, కళా రంగాల వారికి ప్రోత్సాహకరంగా ఉంటుంది. ధనలాభం, ప్రయత్నాలు ఫలిస్తాయి. వస్త్రలాభం.

**కుంభం:** భూ వివాదాలు తీరి లబ్ధి పొందుతారు. నూతన వస్త్రాలు, ఆభరణాలు కొనుగోలు చేస్తారు.క్రయ విక్రయాలలో లాభాలు.

**మీనం :** దూరప్రాంత యత్నాలు సానుకూలపడతాయి. సాంకేతిక విద్యలపై ఆసక్తి చూపుతారు.వాహన సౌఖ్యం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# జాతీయ హోదాలేదా?

>> సిబీఐ విచారణ చేపట్టలేదని ప్రశ్నించారు. ఫార్ములా ఈ రేస్ కేసులో ఐఏఎస్ పై విచారణకు కోరుతూ లేఖ రాస్తే ఇప్పటివరకు కూడా కేంద్రం స్పందించకపోవడం వెనక ఆంతర్యమేంటని ప్రశ్నించారు.కాంగ్రెస్ పార్టీని దెబ్బతీసేందుకు బిజెపి,బిఆర్‌ఎస్ కుమ్మక్కై రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. రెండేళ్లలో ఏం చేశారని బిజెపి తమల్ని ప్రశ్నిస్తుందన్నారు. 10 ఏళ్లలో బిఆర్‌ఎస్ ఏం చేసిందో 12 సంవత్సరాలలో మోడీ ప్రభుత్వం ఏం చేసిందో చర్చించుకుందాం రండి అని సవాల్ విసిరారు. రెండేళ్లలో రాష్ట్రంలో తాను చేసిన అభివృద్ధి చెబితే గుండెలు పగులుతాయని అన్నారు.నిరుద్యోగులకు 70 వేల ఉద్యోగాలను భర్తీ చేశామని అన్నారు.100 నియోజక వర్గాలలో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూలను నిర్మిస్తున్నామని పేర్కొన్నారు.హాస్టల్ విద్యార్థులకు కాస్మోటిక్ డైట్ చార్జీలు పెంచామన్నారు.చొప్పదండి నియోజకవర్గంలోని గంగాధరలో డిగ్రీ కాలేజీ మంజూరు చేశామని తెలిపారు. రైతులు 25 లక్షల 35వేల మందికి రెండు లక్షల రుణమాఫీ చేశామన్నారు. తొమ్మిది రోజుల్లో 9,000 కోట్లు రైతు భరోసా అందించిన ఘనత కాంగ్రెస్‌కు దక్కుతుందని పేర్కొన్నారు. కేవలం రైతుల కోసం రెండేళ్లలో లక్ష కోట్లు ఖర్చు చేశామని తెలిపారు. సన్నవాడ్లు క్వింటాలుకు 500 బోనస్ అందించామన్నారు. నాడు వరివేస్తే ఉరి అంటే నేడు రైతులు పండించిన ప్రతి గింజను కాంగ్రెస్ ప్రభుత్వం కొనుగోలు చేసి అన్నదాతకు అండగా నిలిచిందన్నారు.ఆడబిడ్డలు కట్టుకునే చీరల్లో కూడా గత ప్రభుత్వం కమిషన్లు తీసుకున్నారని ఆరోపించారు. రాత్ర ప్రభుత్వం ఆడబిడ్డలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణాన్ని అందించి రెండు ఏళ్లలో 9000 కోట్లు ఖర్చు చేశామని తెలిపారు.రెండేళ్లలో 27 కోట్లు మహిళలకు రుణాలు అందించి వ్యాపార రంగంలో వారిని ప్రోత్సహించామని తెలిపారు.ఆడబిడ్డలను ఆర్టీసీ బస్సులకు యజమానులను చేశామని పేర్కొన్నారు. రాష్ట్రాన్ని దోచుకుని అప్పుల పాలు చేసి ఫామ్ హౌస్ లో కెసిఆర్ పడుకున్నారని విమర్శించారు.ఆయన సడ్డకుని కొడుకు ఇసుకనే కాదు మిడ్ మానేరు ఇండ్లను కూడా వదలలేదని ఆరోపించారు. 2027 లో గోదావరి పుష్కరాలు వస్తున్నాయని బాసర నుంచి భద్రాచలం వరకు గోదావరి పరివాహక ప్రాంతంలో ఉన్న ఆలయాలు అన్నింటిని అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. అవసరం ఉన్న చోట అభివృద్ధి చేసి పర్యాటక క్షేత్రంగా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. మేడారం సమ్మక్క సారలమ్మ దర్శనానికి కేసీఆర్,కేటీఆర్, హరీష్ రావు రాలేదని పేదల దేవుళ్ళను మొక్కేందుకు వారికి నా మూషిగా ఉంటుందన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే నంబర్‌వన్‌గా తీర్చిదిద్దుతానని అన్నారు.కరీంనగర్ కు ఔటర్ రింగ్ రోడ్డు నిర్మించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. బండి సంజయ్ రంకలేయడం కాదని కాలేశ్వరంపై సిబిఐ విచారణ చేసి కేసీఆర్ ను బొక్కల వేయాలన్నారు.ఢిల్లీ నుంచి కరీంనగర్ మున్సిపల్ అభివృద్ధికి ఏం నిధులు తెచ్చారు బండి సంజయ్ తెలుపాలన్నారు.ఎవరు ఏమి ఇచ్చిన ఇవ్వకపోయినా తెలంగాణ అభివృద్ధి ఆగదన్నారు.రానున్న మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించి,అభివృద్ధికి బాటలు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ చేనేత జౌళి శాఖ కరీంనగర్ జిల్లా ఇన్చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,ఐటి శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్,సాంఘిక సంక్షేమ గిరిజన శాఖ మంత్రి ఆడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ విప్పు ఆది శ్రీనివాస్,ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, విజయ రమణారావు,గ్రంథాలయ సంస్థ చైర్మన్,కరీంనగర్ నియోజకవర్గ ఇంచార్జీ రాజేందర్ రావు, డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాసరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్,ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రజాపతి నిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# వారి తప్పుల్ని సవరిస్తున్నా

>> ఏ దేశం సిద్ధంగా లేదని, కానీ ఇవాళ యూరప్, అమెరికా ఒప్పందాలు చేసుకున్నాయని గుర్తుచేశారు. తన మాటల్ని నమ్మకపోతే గతంలో ఎర్రకోట వద్ద ప్రధానులు చేసిన ప్రసంగాలను పరిశీలించాలన్నారు.

వారికి ఎటువంటి ఆలోచన, దార్శనికత, ప్రణాళిక లేదనేదనేది అర్థమవుతోందనంటూ ప్రధాని మోడీ వ్యాఖ్యానించారు. వారి చెత్తను శుభ్రం చేయడమే తన పని అని ప్రధాని మోడీ పునరుద్ఘాటించారు. "మోడీ తేరీ కబ్రా ఖుదేయి (మోదీ కోసం సమాధి తవ్వండి)" అని పదే పదే చేస్తున్న ప్రయత్నాలు చివరికి విఫలమవుతాయని ప్రకటించారు. 25 సంవత్సరాలుగా వారు ఈ "కబ్రా ఖుదేయి" నినాదంతో తనను ప్రతిరోజూ అవమానించారని, అయినప్పటికీ తాను స్థిరంగా ఉన్నానని, ఆర్టికల్ 370 రద్దు, ఈశాన్యంలో ఉగ్రవాదాన్ని అంతం చేయడం, పాకిస్తాన్ ఉగ్రవాద స్థావరాలపై సర్జికల్ దాడులు, నక్సల్స్‌పై బలమైన చర్యలు, పాకిస్తాన్‌తో కాలం చెల్లిన నదుల భాగస్వామ్య నిబంధనలను రద్దు చేయడం వంటి ప్రధాన నిర్ణయాల ద్వారా నడిపించబడ్డానని ఆయన పేర్కొన్నారు. రాజ్యాంగంపై ప్రసంగించే ప్రతిపక్షాల హక్కును ఆయన తిరస్కరించారు, అత్యున్నత రాజ్యాంగ పదవిలో ఉన్న ఆదివాసీ మహిళను అవమానించారని ఆరోపించారు, రాష్ట్రపతి ద్రౌపది ముర్మును ప్రస్తావిస్తూ. భూపేన్ హజారికకు "భారతరత్న" పట్ల అసంతృప్తిని అసోంకు అవమానంగా, సిక్కుల పట్ల ద్వేషాన్ని పెంచుతుందని పేర్కొంటూ, ఈశాన్య ప్రాంతాలను కాంగ్రెస్ అవమానించిందని ప్రధాని మోడీ ఆరోపించారు. ప్రతిపక్షాలు కపటత్వాన్ని ప్రదర్శిస్తున్నాయని, తనకు వ్యతిరేకంగా కుట్ర పన్నారని ఆరోపిస్తూ "మొహబ్బత్ కీ దుకాన్" (ప్రేమ దుకాణాలు) అనే నినాదాన్ని ఎత్తి చూపుతూ ప్రధాని మోడీ ఆరోపించారు.

ప్రస్తుతం భారత్ సంస్కరణల దిశగా పయనిస్తోందని, మన దేశంతో ఒప్పందాలు కుదుర్చుకోవడానికి ప్రపంచం ఆసక్తిగా ఉందని తెలిపారు. అమెరికా వాణిజ్య ఒప్పందం తర్వాత, ప్రపంచం స్థిరత్వంతో పాటు మన వేగాన్ని కూడా గుర్తిస్తుందన్నారు. ఈ ఒప్పందం యువతకు ప్రయోజనం చేకూరుస్తుందన్నారు. ప్రపంచ మార్కెట్ వారి కోసం తెరిచామన్నారు. భారతదేశం అనేక దేశాలతో భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న వాణిజ్య ఒప్పందాలపై సంతకం చేస్తోందని, అది యూరోపియన్ యూనియన్‌తో వాణిజ్య ఒప్పందం అయినా లేదా ఇటీవల అమెరికాతో జరిగిన ఒప్పందం అయినా, మొత్తం ప్రపంచం ఈ వాణిజ్య ఒప్పందాలను బహిరంగంగా ప్రశంసిస్తోందని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వారం అన్నారు.

**సిక్కుల పట్ల కాంగ్రెస్ అగ్రనేతకు ఎందుకంత ద్వేషం**

సిక్కుల పట్ల కాంగ్రెస్ అగ్రనేతకు (రాహుల్ గాంధీకి) ఎంత ద్వేషం ఉందో ఆయన మాటల్లోనే కనిపించిందని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అన్నారు. కాంగ్రెస్ పార్టీని ఎంతోమంది వీడారని, కానీ ఆ పార్టీ ముఖ్య నేత మాత్రం రవ్‌నీత్ బిట్టును పార్లమెంట్ ఆవరణలో అవమానించారని మండిపడ్డారు.

సిక్కుల పట్ల ఆయనకు ఉన్న ద్వేషం ఈ మాటల్లో కనిపించిందని వ్యాఖ్యానించారు. ఇదేనా మీరు తెరిచిన మొహబ్బత్ కీ దుకాణం అని ప్రశ్నించారు. ఇదే చోట ఓ ఎంపీని కాంగ్రెస్ అగ్రనేత ద్రోహి అనడం దారుణమని అన్నారు. అతనికి గర్వం తలకెక్కిందని అన్నారు. ఆ పార్టీకి దూరదృష్టి, ఎటువంటి ప్రణాళిక లేదని విమర్శించారు. రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాదాల తీర్మానానికి సవరణలను ప్రతిపాదించగా, తిరస్కరించారు. ఈ సవరణలను ప్రతిపాదించిన చాలా మంది సభ్యులు ఓటింగ్ సమయంలో సభలో లేరు. ప్రధాన ధన్యవాద తీర్మానాన్ని ఓటింగ్‌కు ఉంచి, మూజువాణి ఓటు ద్వారా ఆమోదించడంతో చర్చను అధికారికంగా ముగించారు.




గురువారం పార్లమెంటు ఆవరణలో మోడీ సర్కార్‌కు వ్యతిరేకంగా ఆందోళన చేస్తున్న విపక్ష ఎంపీలు

# 4 వారాల్లో రెగ్యులర్ డిజిపిని నియమించాలి

### తెలంగాణ ప్రభుత్వం, యుపిఎస్సీకి సుప్రీంకోర్టు ఆదేశం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఫిబ్రవరి5:** తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి నియామకాన్ని సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో దాఖలైన పిటిషన్‌పై గురువారం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా సర్వోన్నత న్యాయస్థానం కీలక ఆదేశాలు జారీ చేసింది. హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ యూపీఎస్సీ.. సుప్రీంకోర్టును ఆశ్రయించింది. డీజీపీ నియామకాన్ని సస్పెండ్ చేయాలంటూ దాఖలైన పిటిషన్‌పై విచారణ చేపట్టిన న్యాయస్థానం.. వాదనలు విని విచారణను ముగించింది. ఇటీవల తెలంగాణ హైకోర్టు డీజీపీ నియామకాన్ని సవాల్ చేసిన పిటిషన్‌ను కొట్టివేస్తూ.. పూర్తిస్థాయి డీజీపీ నియామక ప్రక్రియను నాలుగు వారాల్లో పూర్తి చేయాలని యూపీఎస్సీతో పాటు తెలంగాణ ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది సుప్రీం కోర్టు. ఈ ప్రక్రియను యూపీఎస్సీ, తెలంగాణ ప్రభుత్వం సమన్వయంతో నిర్వహించాలని స్పష్టంగా ఆదేశించింది. ఈ విషయంలో హైకోర్టు తీర్పును సుప్రీం న్యాయస్థానం సవరించింది. గత ఏప్రిల్ నెలలో రాష్ట్ర ప్రభుత్వం పంపిన ప్రతిపాదనలను పరిగణనలోకి తీసుకోవాలని యూపీఎస్సీ సహా రాష్ట్ర ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది. అర్హత కలిగిన అధికారుల జోన్ ఆఫ్ కన్సిడరేషన్‌లో వారి పరస్పర ప్రతిభ(ఇంటర్-సే మెరిట్) ఆధారంగా ఎంపిక జరగాలని పేర్కొంది. తెలంగాణ ఒక్కటే కాదని ప్రకాశ్‌సింగ్ తీర్పును పట్టించుకోకుండా డిజిపి నియామకానికి ప్రతిపాదనలు పంపని రాష్ట్రాలు మరికొన్ని ఉన్నాయని సుప్రీంకోర్టు పేర్కొంది.

రెగ్యులర్ డిజిపి స్థానంలో యాక్టింగ్ లేదా అడ్హాక్ డిజిపిలను నియమించే విధానం పెరిగిందని, దీంతో ఆలస్యం వల్ల అర్హత కలిగిన సీనియర్ అధికారులకు అన్యాయం జరుగుతోందని అభిప్రాయపడింది. డిజిపి నియామకానికి సంబంధించి రాష్ట్రాలు సమయానికి ప్రతిపాదనలు పంపేలా వారికి లేఖ రాసేందుకు యుపిఎస్సీకి అధికారం ఇస్తున్నామని తెలిపింది. రాష్ట్రాలు స్పందించకపోతే ప్రకాశ్‌సింగ్ కేసులో యుపిఎస్సీ దరఖాస్తు దాఖలు చేయాలని సర్వోన్నత న్యాయస్థానం ఆదేశించింది. అవసరమైతే సంబంధిత రాష్ట్రాలపై బాధ్యత, జవాబుదారీతనంపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. సుప్రీంకోర్టు తీర్పుతో తెలంగాణలో రెగ్యులర్ డీజీపీ నియామకంపై నెలకొన్న అనిశ్చితి తొలిగే అవకాశం కనిపిస్తోంది. నాలుగు వారాల్లో నియామకం పూర్తి కావాల్సి ఉండటంతో రాష్ట్ర పోలీస్ పరిపాలనలో కీలక మార్పులు చోటుచేసుకునే అవకాశముంది.

# 7, 8 తేదీల్లో పవన్ కల్యాణ్ ప్రచారం

**హైదరాబాద్, ప్రభాతవార్త, ఫిబ్రవరి 05:** తెలంగాణ రాష్ట్రంలో ఈ నెల 11న జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా జనసేన అధినేత, ఏపి ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తెలంగాణలో ప్రచారంలో పాల్గొననున్నారు. ఈ నెల 7, 8 తేదిల్లో తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో పాల్గొంటానని పవన్ కళ్యాణ్ తెలంగాణ నాయకులకి చెప్పారు. తెలంగాణ జనసేన నాయకులతో ఆయన గురువారం ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జనసేన పార్టీ ఉపాధ్యక్షులు బొంగునూరి మహేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రామ్ తల్లూరి, తెలంగాన ఇన్‌ఛార్జీ శంకర్‌గౌడ్‌తోపాలు ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ఈ నెల 11 న తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో, తెలంగాణ జనసేన నాయకులతో పవన్ కళ్యాణ్ సమావేశమయ్యారు. వారికి దిశానిర్దేశం చేసిన జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఈ నెల 7,8 తేదీల్లో జనసేన పార్టీ అభ్యర్థులకు, బీజేపీ పార్టీకి మద్దతుగా ఎన్నికల ప్రచారంలో పాల్గొంటానని తెలియజేశారు.

# గ్రూప్-1 అభ్యర్థులకు ఊరట

>> ప్రస్తుతం గ్రూప్-1లో ఎంపికై నియామకాలు పొందిన వారు ఉద్యోగాలను కొనసాగిస్తున్నారు. తుది తీర్పు కోసం ఎదురు చూస్తున్న గ్రూప్-1 నియమిత అభ్యర్థులతోపాటు, టిజిపిఎస్‌సికి సీజే ధర్మాసనం గురువారం ఇచ్చిన తుది తీర్పుతో భారీ ఊరట లభినట్లయింది.

**హైకోర్టు తీర్పును స్వాగతించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి**

గ్రూప్-1 నియామకాలపై హైకోర్టు వెలువరించిన తీర్పును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వాగతించారు. గురువారం ఆయన సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా హైకోర్టు తీర్పుపై స్పందించారు. ఎన్ని కుట్రలు పన్నినా న్యాయపోరాటంలో విజయం సాధించామని ట్వీట్‌లో పేర్కొన్నారు. ఉద్యోగాలకు ఎంపికైన 562 మంది గ్రూప్-1 అభ్యర్థులకు అభినందనలు తెలియజేశారు. రాష్ట్ర ఆవిర్భావం తర్వాత తొలి గ్రూప్-1 అధికారులైన మీరంతా రాష్ట్ర పునర్నిర్మాణానికి అంకితం కావాలని పిలుపునిచ్చారు.

# ఏ ఎన్నికలకైనా ఇక్కడి డబ్బులే!

### దోచుకోవడమే కాంగ్రెస్, బిఆర్‌ఎస్ పరమావధి: కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

### రాంచందర్‌రావు ప్రత్యేక పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్

**హైదరాబాద్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ బంగారు బాతు అయిందని కేంద్ర బొగ్గుగనుల శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి విమర్శించారు. దేశంలో ఎక్కడ ఎన్నికలు జరిగినా ఇక్కడి నుంచే డబ్బులు వెళుతున్నట్లు ఆరోపించారు. ప్రభుత్వ భూములు అమ్మడం, అప్పులు చేయడం ఈ రెండే కాంగ్రెస్‌కు తెలిసిన విషయాలని స్పష్టం చేశారు. బీఆర్‌ఎస్, కాంగ్రెస్ పాలనలో పన్నేండేళ్లుగా పట్టణ స్థానిక సంస్థలు ఎలా నిర్వీర్యమయ్యాయో అన్న అంశంపై నగరంలోని ముషీరాబాద్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచందర్‌రావు ప్రత్యేక పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా సేవ్ తెలంగాణ పేరుతో ప్రత్యేక పాటను విడుదల చేశారు. అనంతరం కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.కాంగ్రెస్, బీఆర్‌ఎస్ రెండూ కలిసి ధనిక తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్‌ది ప్రజా ప్రభుత్వం కాదని, అవినీతి, దోపిడీ ప్రభుత్వమని విమర్శించారు. పురపాలికల్లో వీధి దీపాలకు కూడా డబ్బులు ఇవ్వలేని పరిస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని విమర్శించారు. ఏపీలో అనేక విమానాశ్రయాలు ఉన్నాయని, మరి తెలంగాణలో ఎందుకు లేవని సీఎం రేవంత్‌రెడ్డిని నిలదీశారు. పదేళ్లపాటు అధికారంలో ఉన్న బీఆర్‌ఎస్‌కు దోచుకోవడం మీదనే ధ్యాస ఉండేదని, అభివృద్ధి మీద అణాపైసా దృష్టి పెట్టలేదని విమర్శించారు. ప్రస్తుతం అధికారంలోకి ఉన్న కాంగ్రెస్‌కు తెలంగాణ బంగారు బాతు అయిందని, దేశంలో ఎక్కడ ఎన్నికలు జరిగినా ఇక్కడే నుంచి డబ్బులు పంపించాల్సిన పరిస్థితి ఏర్పడిందని సంచలన ఆరోపణలు చేశారు. తెలంగాణను రక్షించుకోవాలంటే బీజేపీతోనే సాధ్యమని, ఎన్నికలు ఏవైనా బీజేపీకి ఓటేస్తేనే తెలంగాణ మళ్లీ బంగారు తెలంగాణగా మారుతుందని స్పష్టం చేశారు. రాష్ట్రాన్ని పదేళ్ల పాటు బీఆర్‌ఎస్ దోచుకుంటే రెండేళ్లుగా కాంగ్రెస్ నేతలు దోచుకుంటున్నారని, ఫలితంగా ధనిక తెలంగాణ నేడు అప్పుల తెలంగాణగా మారిందని రాంచందర్‌రావు మండిపడ్డారు. పదేళ్ల బీఆర్‌ఎస్ పాలనలో ఎన్ని కుంభకోణాలు జరిగాయో జాగృతి అధ్యక్షురాలు కవితను అడిగితే తెలుస్తుందని, రెండున్నరేళ్లుగా కాంగ్రెస్ పాలనలో జరిగిన అక్రమాల గురించి మంత్రులను అడిగితే తెలుస్తుందని వ్యాఖ్యానించారు. అవినీతి, అక్రమాలకు పాల్పడడంలో కాంగ్రెస్, బీఆర్‌ఎస్ దొందూ దొందేనని విమర్శించారు. ప్రజా ధనాన్ని ఈ రెండు పార్టీలు దోచుకు తింటున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనికి తోడు తెలంగాణలో ట్యాక్స్ టెర్రరిజం రాజ్యమేలుతోందని ఆరోపించారు. ప్రస్తుతం రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీలపై రూ.3600 కోట్ల అప్పు ఉందని చెప్పారు. .మహిళలకు ఫ్రీ బస్సు అని చెప్పి డొక్కు బస్సులు నడుపుతున్నారని దుయ్యబట్టారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి సరిగా మూడేళ్లు కూడా కాలేదని, అప్పుడే రూ.80 వేల కోట్ల అప్పు చేశారని మండిపడ్డారు. రాష్ట్రంలో మహిళలకు భద్రత పూర్తిగా కరువైందని, శాంతిభద్రతలు క్షీణించాయని విమర్శించారు. ప్రభుత్వ ఉద్యోగులు రిటైర్మెంట్ బెనిఫిట్స్ పొందలేక సుమారు 40 మంది వరకు ఆత్మహత్య చేసుకోవడం బాధాకరమని అన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వకపోవడం, రైతులకు రుణమాఫీ, రైతు భరోసా అమలు చేయకపోవడం, ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీలు నెరవేర్చకపోవడం వల్ల ప్రజలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని చెప్పారు. ఆటో డ్రైవర్లు, నేత కార్మికుల ఆత్మహత్యలు, ప్రభుత్వ దవాఖానాల్లో డాక్టర్ల కొరత, నిరుద్యోగం పెరిగిందని వెల్లడించారు. తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ సర్కారు పాలనలో రాజకీయ నైతికత పూర్తిగా పతనమైందని, ముఖ్యంగా పార్టీ ఫిరాయింపులు ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నాయని ఆయన విమర్శించారు. బీఆర్‌ఎస్ కు ఓటు వేస్తే కాంగ్రెస్‌కు ఓటు వేసినట్లేనని ప్రజలు గుర్తించాలని పిలుపునిచ్చారు. జీవో నం.27 ద్వారా రూ.6.3 లక్షల కోట్ల భూముల దోపిడీ, మూసీ సుందరీకరణ పేరుతో ప్రజాధన దుర్వినియోగం, భూ లావాదేవీలు మరియు ప్రభుత్వ కాంట్రాక్టుల్లో భారీ కమిషన్లు కొనసాగుతున్నాయని రాంచందర్‌రావు ఆరోపించారు. 11 ఏళ్లలో తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం రూ.12 లక్షల కోట్ల నిధులు విడుదల చేసిందని స్పష్టం చేశారు. జాతీయ రహదారులు, రైల్వేలు, అమృత్ మిషన్ ద్వారా రూ.9,512 కోట్ల మేర అభివృద్ధి పనులు జరిగాయని వెల్లడించారు.

# రాష్ట్ర బడ్జెట్ ప్రతిపాదనలు సిద్ధం

## కేటాయింపులపై నియంత్రణ
## శాఖల అవసరాల్లో 20 శాతం కోత
## ఆర్థిక శాఖకు చేరిన విభాగాల డిమాండ్లు
## సమీక్షలు నిర్వహించనున్న డిప్యూటీ సిఎం భట్టి

**హైదరాబాద్, మార్చి 5, ప్రభాతవార్త:** రాష్ట్ర 2026-27 అంచనా బడ్జెట్‌కు సంబంధించి శాఖల వారీగా అవస రాలపై ఆర్థిక శాఖకు ప్రతిపాదనలు అం దాయి. ప్రభుత్వ విభాగాలు ఆదాయాలు, వ్యయాలు, పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులకు అవసరమైన నిధులు, ప్రస్తుతం పనిచేస్తున్న ఉద్యోగులు, కాంట్రాక్టు సిబ్బంది సంఖ్య, వారి జీతాలు మరియు భత్యాలపై అయ్యే ఖర్చు వంటి అంశాలను కలుపుకొని అంచనాలను రూపొందించాయి. ఈ ప్రతిపాదనలను సంబంధిత విభాగాల ముఖ్య కార్యదర్శులు సమీక్షి ంచి, వాస్తవ అవసరాలు తదితర అంశాలపై వ్యాఖ్యలతో ఆర్థిక శాఖకు సమర్పిం చారు. ఇక ఈ నెల 3వ తేదీలోగా వాటిని తమ సంబం ధిత శాఖ కార్య దర్శులకు పంపాలని శాఖాధిపతులను ఆర్థిక శాఖ ఆదేశించింది. ఆ తర్వాత, వాటిని సమీక్షి ంచి, తగిన వ్యాఖ్యలతో ఈ నెల 6వ తేదీలోగా ఆర్థిక శాఖ యొక్క ఇంటిగ్రేటెడ్ ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ (ఐఎఫ్ఎంఐఎస్)లో ఆన్‌లైన్‌లో సమర్పించాలని పేర్కొంది. దీని ప్రకారం, అన్ని విభాగాలు అంచనాలను సిద్ధం చేసి ఆర్థిక శాఖకు పంపా యి. ఈ నేపథ్యంలో ఈ ప్రతిపాదనలపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సమీక్షలు నిర్వహించేందుకు సిద్ధమయ్యారు. ప్రధానంగా కేంద్ర 2026-27 ఆర్థిక బడ్జెట్‌పై భారీగా ఆశలు పెట్టుకున్న తెలంగాణ సర్కార్ అందులో రాష్ట్రానికి కేటాయింపులు నిరాశాజనకంగా ఉండటంతో అసం తృప్తితో ఉంది. ఈ నేపథ్యంలో కొత్త బడ్జెట్ రూప కల్పనలో ఆర్థిక శాఖ ఆచితూచి వ్యవహరిస్తోంది. ప్రధా నంగా ఆరు గ్యారంటీ పథకాల అమలుకు కావాల్సి న నిధుల సేకరణపై దృష్టి సారిస్తూనే, మరోవైపు ఇతర విభాగాల్లో వ్యయాన్ని కట్టడి చేయనుంది. ఆర్థిక నియం త్రణను పాటించేలా ప్రభుత్వ శాఖలన్నీ తగిన చర్యలు తీసుకోనుండి. ఫలితంగా ప్రస్తుత బడ్జెట్‌లో 20 శాతం కోతపడే అవకాశాలు ఉన్నట్లు ఆర్థిక శాఖ అధికారవర్గాలు చెబుతున్నాయి. ప్రస్తుత ఆర్థికం ముగిసే మార్చి 31వ తేదీ వరకూ అన్ని శాఖలు చేయనున్న వ్యయాన్ని 30 నుండి 50 శాతం వరకూ తగ్గించేలా ఆర్థిక శాఖ అధికా రులు చర్యలు తీసుకుంటున్నారు.

ఈ పరిస్థితుల్లోనే ప్రస్తుత 2025-26 బడ్జెట్‌ను సవరించిన అంచనా బడ్జెట్ పరిమాణాన్ని దాదాపు 20 శాతం తగ్గించ నున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుత బడ్జెట్ ప్రకారం మొత్తం ఆదాయం రూ.2.84 లక్షల కోట్లుగా ఉండాలి. కానీ మార్చి నాటికి ఇది రూ.2.60 లక్షల కోట్ల వరకు పరిమి తం కావచ్చని ఆర్థిక శాఖ అధికారులు భావిస్తున్నారు.

కాగా ప్రస్తుత 2025-26 ఆర్థిక సంవత్సరానికి రూ.3.04 లక్షల కోట్లతో తెలంగాణ అంచనా బడ్జెట్ రూపొందించారు. రూ.3,04,965 కోట్ల వ్యయంతో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో రెవెన్యూ వ్యయం రూ. 2,26,982 కోట్లు కాగా, మూలధన వ్యయం రూ. 36,504 కోట్లుగా ఉంది. రాష్ట్రం అప్పులు రూ. 5,04,814 కోట్లుగా పేర్కొన్నారు ఆరు గ్యారంటీల అమలుకోసం బడ్జెట్‌లో 56,084 కోట్లను ప్రభుత్వం కేటాయించింది. వీటిని దృష్టిలో ఉంచుకుని వచ్చే 2026-27 అంచనా బడ్జెట్‌కు ఆర్థిక శాఖ రూపకల్పన చేస్తోంది.

## అశ్లీల పాట పాడిన చంద్రహాస్‌పై జూబ్లీహిల్స్ ఠాణాలో కేసు నమోదు

**హైదరాబాద్ (జూబ్లీహిల్స్), ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:** అశ్లీల పాట పాడిన నటుడు చంద్రహాస్‌పై జూబ్లీ హిల్స్ పోలీసులు సుమోటో కింద కేసు నమోదు చేశారు. జూబ్లీహిల్స్ పోలీసుల కథనం ప్రకారం.. బుధవారం రాత్రి 8.30 గంటల సమయంలో జూబ్లీహిల్స్ కానిస్టేబుల్ నితీష్‌కుమార్ సోషల్ మీడియా ఖాతాలను పర్యవేక్షిస్తుండగా, యూట్యూబ్‌లో ఒక విడియోను గమనించారు. ఆ విడియోలో నటుడు చంద్రహాస్ బహిరంగంగా అశ్లీల పదజాలంతో కూడిన పాట ను పాడినట్లు కనిపించింది. ఆ పాటలోని పదాలు అసభ్యంగా ఉండటంతోపాటు, నైతిక విలువలకు భంగం కలిగించే విధంగా ఉన్నట్లు గుర్తించి జూబ్లీ హిల్స్ ఠాణాలో ఫిర్యాదు చేశారు. పరిశీలనలో భాగంగా ఫిబ్రవరి 1న సాయంత్రం 7 గంటల నుంచి రాత్రి 9 గంటల మధ్యలో జూబ్లీ హిల్స్‌లోని దసపల్లా హోటల్‌లో ఉన్న ప్రతాపరుద్ర బాంక్వెట్ హాల్‌లో జరిగిన బరబర్ ప్రేమిస్తా సినిమా ప్రీరిలీజ్ ఈవెంట్ సందర్భంగా పాడినట్లు గుర్తిం చారు. ఆ కార్యక్రమానికి అన్ని వయసుల వారు హాజరైనట్లు విడియోలో స్పష్టమైంది. బహిరంగ ప్రదేశంలో అశ్లీలంగా పాట పాడి ప్రజల భావోద్వేగాలను దెబ్బ తీశారనే ఆరోపణలపై నటుడు చంద్రహాస్‌పై సంబంధిత చట్టాల ప్రకారం చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో కోరారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు ప్రారంభించారు. ఇదిలా ఉండగా మాదాపూర్ ఠాణాలో సైతం బిగ్ టీవీ రిపోర్టర్ వేముల అశోక్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు మాదాపూర్ పోలీసులు సైతం మరో కేసు నమోదు చేశారు.


నటుడు చంద్రహాస్

## సిగ్గుతో తల దించుకుంటున్నా..
### ఎంపి ఈటల సంచలన వ్యాఖ్యలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 5, ప్రభాత వార్త:** రాష్ట్ర ప్రభుత్వ చేతకాని తనం కారణంగా సంవతరం న్నరగా మారేడుపల్లిలో పేదలకు డబుల్ బెడ్ ఇళ్లు ఇప్పించలేక పోతున్నందుకు ఎంపీగా సిగ్గుతో తలదించుకుంటున్నానని బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు ఎంపీ ఈటల రాజేందర్ సంచ లన వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు గురువారం మారేడు పల్లిలో డబుల్ బెడ్ ఇళ్ల కోసం స్థానికులు చేస్తున్న ధర్నాలో పాల్గొని మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... రేవంత్ సర్కారుకు ప్రజలన్నా, ప్రజాప్రతినిధులన్నా గౌరవం లేదని మండిపడ్డారు. ఇక్కడ 2017లోనే ఇళ్ల నిర్మాణం పూర్తయినప్పటికీ, నాడు భూమి ఇచ్చిన పేదవారికి హామీ మేరకు ఇల్లు ఇచ్చే దమ్ము కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదని దుయ్య బట్టారు. ఎన్నిసార్లు అడిగినా కలెక్టర్ పట్టించుకోవడం లేదని, రాష్ట్ర గృహనిర్మాణ శాఖ మంత్రికి చెప్పినా పని కావడం లేదన్నారు. ఈ విషయంలో హైదరాబాద్ ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ కూడా ఏమీ చేయడంలేదని మండిపడ్డారు. ఇప్పటికైనా వెంటనే అర్హులైన పేదలకు ఇళ్లు కేటాయించాలని డిమాండ్ చేశారు.

## సింగిల్ డిజిట్‌కు పడిపోయిన టమాటా ధరలు
### అధ్వాన్నంగా రైతుల పరిస్థితి

**హైదరాబాద్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:** తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌ల్లో టమాటా రైతుల పరిస్థితి అధ్వాన్నంగా తయారింది. క్రితం వరకు ఆశాజనకంగా ఉన్న ధరలు ఒక్కసారిగా సింగిల్ డిజిట్‌కు పడిపోవడంతో అన్నదాతలు కన్నీరు పెడుతున్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంటకు కనీసం కోత కూలీలు, రవాణా ఖర్చులు కూడా రావడం లేదని వాపోతున్నారు. మార్కెట్లలో టమాటా ధరలు కనిష్ట స్థాయికి చేరుకున్నాయి. పొలాల్లో వ్యాపారులు కిలో టమాటా కేవలం రూ.4 నుంచి రూ.5 వరకు మాత్రమే కొనుగోలు చేస్తున్నారు. గత నెలలో రూ.30 నుంచి రూ.40 వరకు పలికిన ధరలు ఇలా ఒక్కసారిగా పడిపోవడంతో రైతులకు ఏ చేయాలో తెలియని పరిస్థితి నెలకొంది. ఇక కొందరు రైతులు గిట్టుబాటు ధర లేక పంటను మార్కెట్లకు తీసుకురాకుండా పొలాల్లోనే వదిలేస్తుండగా, మరికొందరు రోడ్లపైన పారబోసి తమ నిరసనను వ్యక్తం చేస్తున్నారు. హైదరాబాద్‌తో పాటు, తెలంగాణలోని వివిధ ప్రాంతాల్లో పలు రైతు బజార్లలో రూ.10 చొప్పున క్రయవిక్రయాలు జరుగుతున్నాయి. ఓ వైపు రైతు దగ్గర కేవలం రూ.5 లకే కొనుగోలు చేస్తున్న వ్యాపారులు, బహిరంగ మార్కెట్లో మాత్రం సామాన్య వినియోగదారుడికి రూ.10 నుంచి రూ.20 వరకు విక్రయిస్తు న్నారు. రైతుకు లాభం లేక, అటు వినియోగదారుడికి తక్కువ ధరకే దొరకక మధ్యలో దళారులు మాత్రమే లాభపడుతున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. ఆసియాలోనే అతిపెద్ద టమాటా మార్కెట్గా పేరుగాంచిన ఆంధ్రప్రదేశ్‌లోని మదనపల్లిలో కూడా ధరల పతనం కొనసాగుతోంది.

## ఉపకరణాల కోసం 10లోగా దరఖాస్తులు
### దివ్యాంగుల సహకార సంస్థ ఛైర్మన్ వీరయ్య

**హైదరాబాద్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేయనున్న ఉచిత ఉపకరణాల కోసం ఈ నెల 10వ తేదీ లోగా దరఖాస్తు చేసుకో వాలని దివ్యాంగుల కోఆపరేటివ్ కార్పొరేషన్ ఛైర్మన్ మత్తినేని వీరయ్య తెలిపారు. ఈ మేరకు దీనికి సంబంధించి ఒక ప్రకటనలో గతంలో దరఖాస్తు చేసుకొని అవకాశం రాని వారు సైతం తిరిగి దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. దరఖాస్తుల్లో ఏమైనా సమస్యలు ఎదురైతే ఛైర్మన్ కార్యాలయ ఇన్‌చార్జి రజిని సెల్ నంబర్ 9959583502లో ఉదయం 10 నుంచి సాయంత్రం 6 గంటల వరకు సంప్రదించాలని కోరారు. దీనికి సంబంధించి కండరాల బలహీనత, వెన్నుముక సమస్యలు 40 శాతం, శరీరక దివ్యాంగులు (12 నుండి 55 యేళ్లలోపు) 80 శాతం ఉన్నవారికి బ్యాటరీ వీల్ చైర్‌కు, చదువుతో నిమిత్తం లేకుండా 40 శాతం కంటే ఎక్కువ వైకల్యం కలిగిన వారు మొబైల్ బ్యాటరీ ట్రైసైకిల్ హైబ్రిడ్ వీల్‌చైర్‌కు, ఇంటర్, అంతకు మించి విద్యార్హత (18 నుండి 55 ఏండ్ల లోపు) కలిగి 40 శాతం పైన ఉన్నవారు అటాచ్‌మెంట్ వీల్‌చైర్, డిగ్రీ విద్యార్హత, వీహెచ్ (55 శాతం పైన), హెచ్‌హెచ్ (51 శాతం పైన) ఉన్నవారు లోఎండ్ ల్యాప్‌ట్యాప్స్, పీజీ తత్స మాన విద్యార్హత (వైకల్యం 40 శాతం లేదా అంతకు మించి ఉన్న వారు హైఎండ్ ల్యాప్ టాప్స్, వీహెచ్ (55 శాతం పైన), హెచ్‌హెచ్ (51 శాతం పైన) ఉన్న వారు ట్యాబ్స్, 10వ తరగతి, వీహెచ్ (50 శాతం పైన), హెచ్‌హెచ్ (51 శాతం పైన (16 నుండి 55 యేళ్లలోపు ఉన్న వారు 5జీ స్మార్ట్ ఫోన్లకు అర్హత కలిగి ఉంటారని వివరించారు.

## మేడారం జాతరలో మైనర్ బాలికపై గ్యాంగ్‌రేప్ జరగలేదు

### ప్రాథమికంగా నిర్ధారించిన జాతీయ మహిళా కమిషన్ ఎంక్వయిరీ కమిటీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 5:** ములుగు జిల్లాలో జరిగిన మేడారం సమ్మక్క సారలమ్మ జాతర సందర్భంగా 13 ఏళ్ల బాలికపై జరిగినట్లుగా వస్తున్న అత్యాచార ఆరోపణలపై జాతీయ మహిళా కమిషన్ (ఎన్సీడబ్ల్యూ) తీవ్రంగా స్పందించింది. ఈ అమానుష ఘటనపై కమిషన్ సుమోటోగా కేసు నమోదు చేయడమే కాకుండా, వాస్తవాలను నిగ్గుతేల్చేందుకు గురువారం ప్రత్యేక విచారణ కమిటీని ఏర్పాటు చేసింది. మేడారం జాతరలో ఒక మైనర్ బాలికపై యువకులు అత్యాచారానికి పాల్పడినట్లుగా ఆరోపణలు చోటు చేసుకున్నదానిపై జాతీయ మహిళా కమిషన్ ఛైర్పర్సన్ విజయ రహత్కర్ తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ విచారణకు ఆదేశించారు. ఈ ప్రత్యేక విచారణ కమిటీకి ఎన్సీడబ్ల్యూ సభ్యురాలు డెలినా ఖోంగ్డప్ అధ్యక్షత వహించనుండగా, సీనియర్ కోఆర్డినేటర్ కంచన్ ఖట్టర్ సభ్యురాలిగా వ్యవహరించ నున్నారు. ఈ విచారణ కమిటీకి ములుగు జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీతో నియమించబడిన ఓ న్యాయవాది సహకరిస్తారని జాతీయ మహిళా కమిషన్ నుంచి ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈ కమిటీ గురువారం ములుగు జిల్లాకు వెళ్లి విచారణను ప్రారంభించింది. మహిళా కమిషన్ సభ్యురాలు డెలినా, కంచన్ కట్టర్ ఆధ్వర్యంలో విచారణ కమిటీ మధ్యాహ్నం ములుగు జిల్లాకు చేరుకుంది. ములుగు కలెక్టరేట్‌లో కలెక్టర్ దివాకర, ఎస్పీ రామ్‌నాథ్ కేకన్ తో విచారణ కమిటీ భేటీ అయింది. అనంతరం మేడారం జాతర పరిసరాలలో గ్యాంగ్ రేప్ జరిగిందని భావిస్తున్న ప్రాంతం పరిశీలన చేసింది. జాతరలో ఎలాంటి గ్యాంగ్ రేప్ ఘటన జరగలేదని ప్రాథమికంగా నిర్ధారణకు వచ్చింది. పోలీసుల నుండి లిఖిత పూర్వక రిపోర్ట్ వచ్చాక జాతీయ మహిళా కమిషన్‌కు ఫైనల్ నివేదిక అందించనున్నట్లు ఎంక్వయిరీ బృందం తెలిపింది.

## వ్యవసాయ విద్యకు బాటలు వేస్తున్న రేవంత్ సర్కార్

### ప్రతి ఉమ్మడి జిల్లాలో వ్యవసాయ కళాశాల స్థాపనకు ప్రభుత్వ నిర్ణయం
### నిజామాబాద్ జిల్లాలో కొత్త వ్యవసాయ కళాశాలకు నేడు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శంకుస్థాపన

**హైదరాబాద్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:** రాష్ట్రంలో వ్యవసాయాన్ని ఆధునీకరించడం, యువతను వ్యవసాయ రంగంలో ఆకర్షించడం మరియు రైతుల ఆదాయాన్ని పెంచడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు. వ్యవసాయ విద్య విస్తరణలో సీఎం రేవంత్ నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం తనదైన ముద్ర వేస్తోందని తెలిపారు. ఇందులో భాగంగా తెలంగాణ ప్రభుత్వం నూతనంగా నిజామా బాద్‌లో కొత్త వ్యవసాయ కళాశాల నిర్మాణాన్ని చేపట్టిందని, ప్రతి ఉమ్మడి జిల్లాలో వ్యవసాయ కళాశాల ఉండేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని ప్రకటించారు. ఈ మేరకు వ్యవసాయ నిజామాబాద్ జిల్లాలో కొత్త వ్యవసాయ కళాశాలకు సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా శుక్రవారం శంకుస్థాపన జరగనుందని గురువారం ఒక ప్రకటనలో ప్రకటించారు. రాష్ట్రంలో వ్యవసాయ విద్యను మరింత విస్తరించి, రైతు సంక్షేమం-వ్యవసాయ అభివృద్ధికి బలమైన పునాది వేయాలనే లక్ష ్యంతో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని చెప్పారు. ఈ క్రమంలో నిజామాబాద్ జిల్లాలో కొత్త వ్యవసాయ కళాశాల నిర్మాణానికి సీఎం ఆమోదం తెలిపారని పేర్కొన్నారు.'నిజామాబాద్ జిల్లాలోని సుద్దపల్లి, నడపల్లి గ్రామాల పరిధిలో ఉన్న తెలంగాణ యూనివర్సిటీ క్యాంపస్‌లోని సర్వే నంబర్లు 265/1, 277, 334లో మొత్తం 120 ఎకరాల విస్తీర్ణంలో ఈ ఆధునిక వ్యవసాయ కళాశాల నిర్మాణం జరగనుంది. వ్యవసాయరంగంలో నూతన సాంకేతికతలు, పరిశోధన, శిక్షణ, రైతు సేవలను ఒకేచోట అందించేందుకు ఈ కళాశాల రూపుదిద్దుకోనుంది. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో ఏర్పడనున్న ఈ కళాశాల రాష్ట్ర వ్యవసాయ రంగానికి ఒక ముఖ్య మైలురాయిగా నిలవనుంది.

విద్యార్థులకు ఆధునిక వ్యవసాయ విద్య అందించడంతో పాటు రైతులకు ప్రత్యక్ష ప్రయోజనం చేకూరే విధంగా ప్రణాళికలు రూపొందించబడాయి' అని మంత్రి తెలిపారు. కాగా.. విద్యార్థులకు కావాల్సి న సదుపాయాలన్నీ యూనివర్సిటీలో పూర్తి స్థాయిలో ఏర్పాటవడంతో విద్యార్థులకు ప్రాక్టికల్ శిక్షణ, ఆధునిక పరిశోధన, రైతులకు ప్రత్యక్ష శిక్షణ, నూతన సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి రానుం దని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కళాశాల ద్వారా ఉత్తర తెలంగాణ ప్రాంతంలోని విద్యార్థులకు ఉన్నత స్థాయి వ్యవసాయ విద్య అందుబాటులోకి రానుండగా, రైతులకు నూతన పంట విధానాలు, సాంకేతిక పరిజ్ఞానం, విత్తనాల అభివృది, సాగు విధానాలపై శిక్షణలు అందించి వ్యవసాయ ఉత్పాదకత పెంపునకు దోహదం చేస్తుందని తెలిపారు.

### ఆలిండియా జాక్టో అధ్వర్యంలో టెట్ మినహాయింపు కోసం
## జంతర్ మంతర్ వద్ద ఉపాధ్యాయుల ధర్నా

### సంఘీభావం తెలిపిన ఎంపిలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:** ఇన్‌సర్వీసు ఉపాధ్యాయులకి టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్(టెట్) తప్పనిసరి చేస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై ఉపాధ్యాయులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకి టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఉపాధ్యాయులు గురు వారం దేశ రాజధాని ఢిల్లీలోని జంతర్ మంతర్ దగ్గర భారీ ధర్నాను చేపట్టారు. ధర్నాకు పార్లమెంటు సభ్యులు సైతం సంఘీభావం ప్రకటించారు. ఇన్ సర్వీస్ ఉపాధ్యా యులందరూ తప్పనిసరిగా టెట్ రాయాలని సుప్రీంకోర్టు తీర్పు ఫలితంగా దేశవ్యాప్తంగా ఉపాధ్యాయులు నెలకొన్న ఆందోళనకు కేంద్ర ప్రభుత్వం చొరవ తీసుకొని సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్ వేయాలని, విద్యా హక్కు చట్టం-2010 లోని సెక్షన్ 23 సవరించాలని కోరుతూ ఆల్ ఇండియా జాక్టో పక్షాన దశల వారి ఆందోళన కార్యక్రమంలో భాగంగా గురువారం ఢిల్లీలోని జంతర్ మంతర్‌లో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు ధర్నాకు ఆల్ ఇండియా జాక్ స్టీరింగ్ కమిటీ సభ్యులు సిఎన్ భార్తి, చావరవి, కత్తి నరసింహారెడ్డి, సదానంద గౌడ్‌లు అధ్యక్ష వర్గంగా వ్యవహరించారు. ధర్నాకి వేలాది మంది ఉపాధ్యాయుల నినాదా లతో జంతర్ మంతర్ హోరెత్తింది. ఈ ధర్నా శిబిరానికి కేరళ రాష్ట్రానికి చెందిన పార్లమెంట్ సభ్యులు జాన్ బ్రిటీష్, శివ దాసన్, తమిళనాడు నుండి సెల్వరాజ్, కర్ణాటక నుండి కుమార్ నాయక్, బీహార్ నుండి రాజారామ్ సింగ్, సిపిఐ నాయకులు కె నారాయణ, అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం నాయ కులు బి. వెంకట్, ప్రపంచ ఉపాధ్యాయ సమాఖ్య అధ్యక్షుడు అమియ కుమార్‌తోపాటు వివిధ ఉపాధ్యాయ, అధ్యాపక సంఘాల నాయకులు మాట్లాడుతూ.. సీనియర్ ఉపాధ్యాయులను పరీక్షల పేరుతో ఆందోళన గురి చేయడం సరికాదన్నారు. సుప్రీంకోర్టు తీర్పు అమలు జరగకుండా కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని చట్టాన్ని సవరిం చాలని, అందుకోసం పార్ల మెంటులో ఉపాధ్యాయుల పక్షాన పోరాడుతామని భరోసాను ఇచ్చారు.




## రాష్ట్రంలో పెరగనున్న భూముల ధరలు!

### రిజిస్ట్రేషన్ల అధికారులు అధ్యయనం
### సమీకృత రిజిస్ట్రారు కార్యాలయాలు
### రాష్ట్ర సర్కార్ కీలక నిర్ణయం

**హైదరాబాద్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:** రాష్ట్రంలో భూముల ధరలు పెరగనున్నాయి. ఈ మేరకు రేవంత్ సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. భూ ముల మార్కెట్ విలువ సవరణపై అధ్యయనం చేసేందుకు స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే గత యేడాది హైదరాబాద్ ఔటర్ రింగ్‌రోడ్డు లోపల ప్రాంతంలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల పరిధిలో ఉన్న భూముల విలువ సవరణపై ప్రతిపాదనలు సిద్ధం చేశారు. ఆ తర్వాత తెలంగాణ వ్యాప్తంగా సవరణ చేపట్టాలనే ప్రతిపాదనలు వచ్చాయి. ఈ మేరకు భూములు మార్కెట్ పెంపుపై ప్రతిపాదనలు సైతం సిద్ధం చేశారు. అయితే ప్రభుత్వం నుంచి ఆమోదం మాత్రం రాలేదు. ఈ క్రమంలో ఇటీవల గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ప్రభుత్వం పలు మార్పులు చేపట్టింది. జీహెచ్ఎంసీ కోర్ అర్బన్ ప్రాంతాన్ని 12 జోన్లుగా విభజించింది. వాటిలో 60 సర్కిళ్లు, 300 డివిజన్లు ఏర్పాటు చేసింది. ఈ మార్పులను అనుసరించి ఆయా సర్కిళ్ల వారీగా భూముల వాస్తవిక విలువపై ఒక నివేదిక ఇవ్వాలని ప్రభు త్వం స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖకు సూచించినట్లు తెలిసింది. మరోవైపు రాష్ట్రంలో సబ్ రిజిస్ట్రార్, జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయాలకు సంబంధించి చాలాకాలంగా ఎలాంటి మార్పులు చేపట్టలేదు. ప్రస్తుతం కోర్ అర్బన్ మార్పుల కార ణంగా వీటికి సంబంధించి కూడా సంస్కరణలు చేపట్టే అవకాశాలున్నట్లు అధికార వర్గాలు వెల్ల డిస్తున్నాయి. రాబడి అధికంగా ఉండే ప్రాంతాలను కలుపుతూ కొత్తగా రిజిస్ట్రార్ కార్యాలయాలు ఏర్పాటుచేసే అవకాశాలున్నాయని చెబుతున్నారు. ఇక రాష్ట్ర సర్కార్ రిజిస్ట్రేషన్ల శాఖలో పారదర్శకతను పెంచడానికి, ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి మరో కీలక నిర్ణయం తీసుకుంది. సమీకృత సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. ఇప్పటికే మంత్రి పొంగులేటి పలు ప్రాంతాల్లో వీటి ఏర్పాటుకు భూమి పూజ సైతం చేసారు. ఈ విధానంలో భాగంగా పలు సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలను ఒకేచోట చేర్చి కార్పొరేట్ తరహాలో అత్యాధునిక భవన సముదాయాలను ఒకేచోట ఉండే విధంగా నిర్మిస్తు న్నారు. ప్రతి జిల్లాలోనూ ఇవి ఏర్పాటు కానున్నాయి. ఈ సమీకృత ఆఫీసుల్లోనే మ్యారేజ్ రిజిస్ట్రేషన్ల కోసం మినీ మ్యారేజ్ హాల్స్, గర్భిణుల కోసం ఫీడింగ్ రూమ్స్, వృద్ధులు, దివ్యాంగులకు ప్రత్యేక వెయిటింగ్ హాల్స్ వంటి ఆధునిక వసతులు కల్పిస్తున్నారు.


**దక్షిణ మధ్య రైల్వే**
Follow us on X @SCRailwayIndia
దక్షిణ మధ్య రైల్వే యొక్క టెండర్ ప్రకటనల వివరములు మా వెబ్‌సైట్ :www.scr.indianrailways.gov.in పై చూడవచ్చును.

**ఇ-టెండర్ ప్రకటన** PUB/1881

దిగువ పనులకు గాను, దిగువ సంతకందారుచే IREPS ద్వారా ఇ-టెండర్లు కోరబడుతున్నాయి.

బహిరంగ టెండర్ నోటీసు నం.: B-E29-TRD-TNDR-41-2025-26 తేది: 02.02.2026 టెండర్ నం. : B-E29-TRD-TNDR-41-2025-26, పని పేరు: విజయవాడ డివిజన్ - బిజెడ్‌వి డివిజన్ పరిధిలో రిలయబిలిటీ దృష్ట్యా పాత PSI పరికరాల మార్పిడి పని. అంచనా వ్యయం: రూ. 1,27,15,630/- పని పూర్తి కాలపరిమితి: 12 నెలలు, బిడ్ సెక్యూరిటీ (బయానా) : రూ. 2,13,600/-, టెండర్ ముగింపు తేదీ & సమయం: 05.03.2026న 15.00 గం.లకు.

క్ర. సం.: 1 టెండర్ డాక్యుమెంట్ ఖర్చు: లేదు

పూర్తి వివరాలు, నిబంధనలు మరియు షరతుల కొరకు www.ireps.gov.in వెబ్‌సైట్‌ను దర్శించగలరు.

ఎన్‌బి : టెండర్ తెరవాల్సిన తేదీ ప్రభుత్వ సెలవు దినంగా ఉన్నట్లయితే, తదుపరి పని దినంలో టెండర్ తెరవబడును.

సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ / TrD/విజయవాడ

**ఇ-టెండరు ప్రకటన నెం. GNT/E.27, 28 & 29/TrD/2025-26** PUB/1882

దిగువ పనులకు గాను, కాంట్రాక్టర్ల నుండి ఇ-టెండర్లు 25-02-2026 న మ. 3.30 గం.ల వరకు దిగువ సంతకందారుచే కోరబడుతున్నాయి.

క్ర. సం.: 01 టెండర్ టైటిల్ : GNT-NDKD: పెదకూరపాడు స్టేషన్ యార్డులో రాజ నం.27 కిమీ 29/13-14 స్థానంలో 2-లేన్ రాదీ నిర్మాణం మరియు తుమ్మలచెరువు - నడికుడి స్టేషన్ల మధ్య LC నం.81 కిమీ 93/16-17 స్థానంలో 2-లేన్ ROB నిర్మాణానికి సంబంధించిన 25KV OHE మార్పులు పనులు. టెండర్ రిఫ్. నం.: GNT/E.27/TrD/2025-26 తేదీ: 03-02-2026, అంచనా వ్యయం: రూ. 36,04,274.75/-, బయానా : రూ. 72,100/-, టెండర్ ఫారం ఖర్చు (తిరిగి చెల్లించబడదు) : లేదు.

క్ర. సం.: 02 టెండర్ టైటిల్ : GNT-KCC సెక్షన్: గుంటూరు -నంబూరు స్టేషన్ల మధ్య LC నం.03 కిమీ 3/25-27 స్థానంలో 4-లేన్ ROB నిర్మాణానికి సంబంధించిన 25KV OHE మార్పులు పనులు. టెండర్ రిఫ్. నం.: GNT/E.28/TrD/2025-26 తేదీ: 03-02-2026, అంచనా వ్యయం: రూ. 44,67,842.56/-, బయానా : రూ. 89,400/-, టెండర్ ఫారం ఖర్చు (తిరిగి చెల్లించబడదు) : లేదు.

క్ర. సం.: 03 టెండర్ టైటిల్ : గుంటూరు డివిజన్ - OHE మౌలిక సదుపాయాల విశ్వసనీయత మెరుగుదల పనులు PSI. టెండర్ రిఫ్. నం.: GNT/E.29/TrD/2025-26 తేదీ: 03-02-2026, అంచనా వ్యయం: రూ. 2,40,27,761.21/- (జీఎస్టీ సహా), బయానా : రూ. 2,70,200/-, టెండర్ ఫారం ఖర్చు (తిరిగి చెల్లించబడదు) : లేదు.

ఇ -బిడ్ల ఆన్‌లైన్ సమర్పణకు చివరి తేదీ & సమయం: 25-02-2026న 15.30 గం.ల వరకు.

టెండర్ తెరుచు తేదీ తరువాత ప్రభుత్వ సెలవు దినంగా ప్రకటించబడితే, తదుపరి పని దినంలో టెండర్లు తెరవబడును. టెండర్‌కు సంబంధించిన పూర్తి వివరాల కోసం 03-02-2026 నుండి 25-02-2026 న 15.30 గంటల వరకు www.ireps.gov.in వెబ్‌సైట్‌ను దర్శించగలరు. ఇతర సమాచారము/ సవరణలు ఏవైనా ఉన్నట్లయితే అవి కేవలం www.ireps.gov.in ఇ-పోర్టల్ ద్వారా మాత్రమే తెలియజేయబడును.

సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ / టీఆర్‌డి, గుంటూరు.

**ఇ-టెండరు ప్రకటన నెం. GEM/2026/B/7172502** PUB/1883

దిగువ పనులకు గాను, కాంట్రాక్టర్ల నుండి ఇ-టెండర్లు 25-02-2026న 10.00 గం.ల వరకు దిగువ సంతకందారుచే కోరబడుతున్నాయి.

క్ర. సం.: 01 టెండర్ టైటిల్ : గుంటూరు డివిజన్: టీఆర్‌డి డిపో గుంటూరు మరియు జీబిడి టీఆర్‌డి డిపో అవసరాల కోసం, టీఆర్‌డి ఆస్తుల సాధారణ నిర్వహణ మరియు బ్రేక్‌డౌన్ పనుల నిమిత్తం, కనీసం 6.0 టన్నుల లోడ్ సామర్థ్యం కలిగిన క్యారియర్ పరిమాణాలు కనీసం 19L x 7W x 7H అడుగులు & 02 హెవీ డ్యూటీ లారీలను క్యారియర్‌తో సహా రెండు సంవత్సరాల కాలానికి అద్దెకు తీసుకునే పని. టెండర్ రిఫ్. నం.: GEM/2026/B/7172502 తేదీ: 30-01-2026, అంచనా వ్యయం: రూ. 49,74,068.16/-, బయానా : రూ. 99,500/-. టెండర్ ఫారం ఖర్చు (తిరిగి చెల్లించబడదు) : లేదు.

ఇ -బిడ్ల ఆన్‌లైన్ సమర్పణకు చివరి తేది & సమయం : 23-02-2026 న ఉదయం 10.00 గంటల వరకు.

పూర్తి వివరాల కోసం 30-01-2026 నుండి 23-02-2026 న ఉదయం 10.00 గంటల వరకు www.gem.gov.in వెబ్‌సైట్‌ను దర్శించగలరు. ఇతర సమాచారము/ సవరణలు ఏవైనా ఉన్నట్లయితే అవి కేవలం సంబంధిత ఇ -పోర్టల్ ద్వారా మాత్రమే తెలియజేయబడును.

సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ / టీఆర్‌డి, గుంటూరు.

A2383

తదుపరిగా టెండరు షరతులు/ వివరములు మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కొరకు వెబ్‌సైట్ : https://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in వద్ద దర్శించవలసిందిగా కోరడమైనది.



**దక్షిణ మధ్య రైల్వే**
Follow us on X @SCRailwayIndia
మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in పై ద.మ. రైల్వే యొక్క టెండర్ ప్రకటనల వివరాలను చూడవచ్చును.

**టెండర్ ప్రకటన నం. C-SG-PT-ABS-04 NW-WD తేది: 04.02.2026** PUB/1886

భారత రాష్ట్రపతి తరఫున Dy.CSTE/ ప్రాజెక్ట్‌లు/Tele/SC వారు క్రింది పనికి ఇ-టెండర్లను కోరుతున్నారు.

టెండర్ నంబర్ మరియు తేది: C-SG-PT-ABS-04 NW-WD తేదీ: 04.02.2026. పనిపేరు: దక్షిణ మధ్య రైల్వేలో గుంతకల్ డివిజన్ యొక్క నల్వార్-వాడి సెక్షన్‌లో సిగ్నలింగ్ & కవచ్ పనుల ఆటోమెటిక్ బ్లాక్ యొక్క ఏర్పాటు కొరకు సమగ్ర సిగ్నలింగ్ మరియు టెలికమ్యూనికేషన్ పనులు. ప్రాజెక్ట్ అంచనా ధర : రూ.28,25,65,603.82/-. బిడ్ సెక్యూరిటీ: రూ. 15,62,800/-. పని పూర్తి చేయు కాలం: 12 నెలలు. బిడ్ ముగింపు తేదీ (బిడ్ డ్యూ తేదీ) : 07.03.2026 11.00గం. వద్ద. బిడ్ తెరచు తేది: 07.03.2026 11.00గం. తర్వాత. ఆఫర్ చెల్లుబాటు: బిడ్ ముగింపు తేది నుండి 120 రోజులు. టెండర్ బుక్‌లెట్ ధర: రూ.0/-.

ఇండియన్ రైల్వే ఇ-టెండరింగ్ పోర్టల్ www.ireps.gov.inలో బిడ్డింగ్ మొత్తం ఉంది. ఈ టెండర్‌కు మేన్యువల్ ఆఫర్లు అనుమతించబడవు. తదుపరి వివరాలు www.ireps.gov.inలో చూడవచ్చు.

Dy.CSTE/ప్రాజెక్ట్‌లు/బెర్/ సికింద్రాబాద్.

**టెండర్ ప్రకటన నం. G/E.29/Tr./ టెండర్ ప్రకటన /49/2025-26 04-02-2026** PUB/1887

భారత రాష్ట్రపతి తరఫున సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్/ట్రాక్షన్/గుంతకల్ వారు క్రింది పనులకు ఇ-టెండర్లను కోరుతున్నారు.

టెండర్ నం: GTL-TRD-29-eTN-80-2025-26. పనిపేరు: గుంతకల్ డివిజన్ రేణిగుంట స్టేషన్ వద్ద ట్రిప్ షెడ్ యొక్క అభివృద్ధి పెంపునకు సంబంధించిన OHE మార్పు. సుమారు విలువ : రూ.31,97,896.50/-. బయానా: రూ.64,000/-.

టెండర్ ముగింపు తేదీ మరియు సమయం 26.02.2026, 15:00గం. వద్ద

గమనిక: బిడ్డర్లను టెండర్ డాక్యుమెంట్‌ను www.ireps.gov.in నుండి ఉచితంగా డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును. టెండర్ బిడ్డింగ్ మరియు ఇతర వివరాలకు http://www.ireps.gov.inకు లాగిన్ అవ్వండి.

సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ ట్రాక్షన్, గుంతకల్.

**బహిరంగ ఇ-టెండర్ ప్రకటన నం. B/E.EGS/ 19/2025-26 తేది: 05.02.2026** PUB/1888

భారత రాష్ట్రపతి తరఫున దిగువ సంతకందారు క్రింది పనులకు క్రింద పేర్కొన్న తేదీపై 15.00గం. వరకు ఇ-టెండర్లను కోరుతున్నారు.

1. B/E.29/II/EGS/35/25-26 తేదీ: 03.02.2026 పనిపేరు: BZA డివిజన్‌లో సంక్షిప్త-కాల భద్రతా చర్యలుగా ట్రాక్ మెషిన్ క్యాంపింగ్ కోచ్‌లకు విద్యుత్ అనుసంధాన ఏర్పాటు. పరిమాణం: 27 కోచ్‌లు. పూర్తి చేయు కాలం: 03 నెలలు. టెండర్ విలువ: (రూ) 32,30,145/-. బయానా/బిడ్ సెక్యూరిటీ: (రూ) 64,600/-. టెండర్ డాక్యుమెంట్ ధర- నిల్. ముగింపు తేది: 24.02.2026.

1. "www.ireps.gov.in" వద్ద వెబ్‌సైట్‌లో ప్రచురించబడిన టెండర్ డాక్యుమెంట్స్‌లో పూర్తి పని యొక్క స్వభావ వివరాల వంటివి, పై పనుల ఇవే స్వభావం, అర్హతా ప్రమాణం వగైరా అందుబాటులో ఉన్నాయి.
2. ఏ టెండర్‌కైనా మార్పులు/సవరణలు గమనికను టెండర్ ముగింపు తేదీకి ముందే www.ireps.gov.in వెబ్‌సైట్‌లను కాగోరు టెండర్‌దారులు వీక్షించవలసినదిగా సూచించడమైనది.
3. సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్, నిర్వహణ, SC రైల్వే విజయవాడ వారి కార్యాలయంలో న్యూస్ నోటీస్ బోర్డులో టెండర్ ప్రకటన కూడా ప్రదర్శించబడింది దానిని చూడవచ్చు.
4. ఏ కారణం చెప్పనక్కర్లేకుండానే టెండర్ రద్దు చేసే హక్కు రైల్వేకు రిజర్వ్ అయివుంది.

"www.ireps.gov.in" వద్ద మా సైట్ వీక్షించండి

డివిజనల్ రైల్వే మేనేజర్ (విద్యుత్) విజయవాడ.

**ఇ-టెండర్ ప్రకటన నం. 486/DRM/W/GNT**

డివిజనల్ రైల్వే మేనేజర్ (పనులు) గుంటూరు వారు క్రింది పేర్కొన్న పనులకు 04.03.2026 యొక్క 15:30గం. వరకు ఇ-టెండర్లను కోరుతున్నారు.

క్ర.సం:1 టెండర్ ID: 2839, Sr.DEN/DEN/ DEN/ వెస్ట్. పని వివరణ: గుంటూరు డివిజన్. NDPU-STUR స్టేషన్ల మధ్య కిమీ 30/4-5 వద్ద సూపర్ సర్వేలకు LC294 బదులుగా సబ్ వే ఏర్పాటు. (బ్యాలెన్స్ పనులు). సుమారు విలువ : రూ.3,44,31,950/-. బిడ్ సెక్యూరిటీ : రూ. 3,22,200.

1. ఇ-టెండర్ ఆన్‌లైన్ దాఖలు చివరి తేదీ: 04.03.2026 యొక్క 15:30గం. వరకు. సవివర సమాచారానికి వెబ్‌సైట్ www.ireps.gov.inకు లాగిన్ అవ్వండి.
2. తదుపరి కమ్యూనికేషన్/సవరణ ఏవైనా ఇ-పోర్టల్ www.ireps.gov.in ద్వారా మాత్రమే తెలుపబడును.

డివిజనల్ రైల్వే మేనేజర్ (వర్క్స్) గుంటూరు.

A2388

తదుపరి టెండరు నిబంధనలు /వివరములు మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్‌కు, దయచేసి వెబ్‌సైట్లు http://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in చూడవచ్చును.



**hmda హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ**
4వ అంతస్తు, స్వర్ణజయంతి కమర్షియల్ కాంప్లెక్స్, అమీర్‌పేట్, హైదరాబాద్

**HMDA చట్టం. 2008 యొక్క 15(4) సెక్షన్ క్రింద బహిరంగ ప్రకటన**

**(Go.Ms.No.26 MA & UD విభాగం, తేది: 29.01.2026)**

G.O.Ms.No.33 MA&UD Dept తేది: 24.01.2013, ప్రకారం జారీ అయి ప్రకటించబడిన MDP-2031లో సూచించబడిన భూమి వినియోగానికి హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ చట్టం 2008 (చట్టం నం.8 ఆఫ్ 2008) యొక్క సెక్షన్ 15 యొక్క ఉప-సెక్షన్ (1)చే సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ ప్రభుత్వం ఇందుమూలంగా ఈ క్రింది మార్పు చేస్తోంది.

G.O.Ms.No.33 MA&UD Dept తేది: 24.01.2013 ప్రకారం జారీ అయిన ప్రకటించబడిన మాస్టర్ ప్లాన్ MDP-2031 ప్రకారం సెమీ పబ్లిక్ వినియోగం పబ్లిక్ కొరకు ప్రస్తుతం ఏదైతే నిర్దేశించబడిందో ఆ 33205 చ.మీ. (8.205) ఎకరాలు యొక్క విస్తీర్ణానికి, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, మేడ్చల్ (గ్రా & మం) యొక్క సర్వే నం.1112 పార్ట్‌లోని ఆ స్థలం ఇప్పుడు నివాసిత వినియోగంగా అధికార యుతంగా నిర్దేశింపబడింది. పై భూమి సంబంధిత వివరాలు వెబ్ సైట్‌లు: http://gazette.telangana.gov.in// మరియు http://hmda.gov.in//లో అందుబాటులో ఉన్నాయి.

సం/-. ప్రణాళికాధికారి (GR), HMDA.

DIPR.NO. 15010-PP/CL/ADVT/1/2025-26 తేది: 05.02.2026



**నిందితుడైన వ్యక్తి యొక్క హాజరు కోరుతూ బహిరంగ ప్రకటన**

**(Cr.PC(ii) సెక్షన్ 82(2) చూడండి)**

ఇది ఇలా ఉండగా E. విజయ్‌కుమార్ యజమాని/అధీకృత సంతకందారుడు M/s అక్షయత్ ఫెర్టిలైజర్స్ సీడ్స్ అండ్ పెస్టిసైడ్స్ R/o ఇం.నం. 1-79, చిల్లపల్లి మునిపల్లి సంగారెడ్డి, తెలంగాణ, FIR No/CC No.1722/2021, U/s 138 NI చట్టం, Ps ఆనంద్ పర్బత్, న్యూ ఢిల్లీలో నేరం చేసారని (లేదా చేసినట్లు అనుమానించబడి) నిందితులైన వ్యక్తి(లు)గా, నా ఎదుట ఫిర్యాదు చేయబడింది. మరియు సదరు నిందితుడైన వ్యక్తి(లు) ఆపై జారీ అయిన అరెస్ట్ యొక్క వారంట్ E. విజయ్‌కుమార్ అతడు దొరకనందున తిరిగి వచ్చింది మరియు ఇది ఇలా ఉండగా సదరు నిందితుడైన వ్యక్తి(లు) E. విజయకుమార్ తప్పించుకొని పారిపోయాడని (లేదా సదరు వారంట్ సర్వీస్ తప్పించుకోవటానికి తనంతటగా దాక్కున్నాడని) నాకు తృప్తి కలిగేటట్లు చూపించి నందున, FIR No/CC No.1722/2021, U/s 138 NI చట్టం, Ps ఆనంద్ పర్బత్, న్యూ ఢిల్లీ యొక్క సదరు E. విజయకుమార్ ఫిర్యాదుకు సమాధానానికి ఈ న్యాయ స్థానం ఎదుట తేదీ 02.04.2026న ఉ.10.00గం. వద్ద లేదా ముందు హాజరు కావలసివుందని ఇందుమూలముగా బహిరంగ ప్రకటన చేయడమైనది.

ఉత్తర్వుచే
శ్రీ గౌరవ్ సింగ్
జుడిషియల్ మేజిస్ట్రేట్-ఫస్ట్ క్లాస్-06
(వెస్ట్) రూమ్ నం.355
తీస్ హజారీ న్యాయస్థానాలు ఢిల్లీ.

DP/1353/CD/2026
(కోర్ట్ మేటర్)

వార్త

ఈర్ష్యలేకపోవడం, దానగుణం, ప్రియభాషణం, స్వచ్ఛమైన హృదయం ఇవి విజయానికి సోపానాలు.

-జీన్ ఫ్రాముజాన్

# సంక్షోభంలో యువజనం!

చేయబోయేపనిని గూర్చి తెలుసుకోవడం వివేకం. ఎలా చేయాలో తెలుసుకోవడంనైపుణ్యం. పూర్తి చేయడం సామర్థ్యం. ఈ మూడింటిలోనూ సాఫల్యం చెందితేనే పరిపూర్ణత లభిస్తుంది. అనుకున్న లక్ష్యాన్ని సాధించగలుగుతాం. ఇది వ్యక్తులకైనా, సంస్థలకైనా, ప్రభుత్వాలకైనా వర్తిస్తుంది. దేశంలో కోట్లాది మంది యువతీ యువకులు నిరాశానిస్పృహల్లో మునిగితేలుతున్నారనే విషయం పెద్దలకు తెలియంది కాదు. వారిలో నూతనోత్సాహం నింపి జీవితం పట్ల ఆశలు రేకెత్తించి కార్యోన్ముఖులను చేసేందుకు తీసుకోవాల్సిన చర్యల గూర్చి కూడా పెద్దలకు క్షుణ్ణంగా తెలుసు. కానీ ఆవైపు అడుగులు పడడం లేదు. రాజకీయ నాయకులు ఎప్పుడూ రాబోయే ఎన్నికల గూర్చి ఆలోచిస్తే రాజనీతిజ్ఞులు భావితరాల భవిష్యత్ గురించి మదనపడుతుంటారు. ఆధునాతన ప్రపంచంలో కాలాన్ని మించిన వేగంతో శస్త్రసాంకేతిక రంగాలు పురోగమిస్తున్నాయి. ఆధునిక మానవుడు అపూర్వమైన మేధసంపత్తిని సంతరించుకుని శ్రద్ధాయుక్తులు, ప్రతిభాసామర్థ్యాలతో విశ్వాంతరాలపై సాధిస్తున్న విజయాల వెనుక యువశక్తి పాత్ర అత్యంత కీలకమైందనే విషయం కూడా అందరికి తెలిసిందే. నవభారత నిర్మాణానికి ఉద్యమించి దేశ కీర్తిప్రతిష్టలను ఇనుమడింప చేయాల్సిన పవిత్ర బాధ్యత యువత భుజస్కంధాలపై ఉందనే విషయం పాలకపెద్దలు పదేపదే సెలవిస్తుంటారు. కాగితాలపై కళావిన్యాసంతో ఈలక్ష్యాన్ని సాధించడం సాధ్యం కాదని దేశంలోని పల్లెపల్లెల్లో, బస్తీల్లోనూ స్థితిగతులను చక్కదిద్ది ఆర్థికంగా, సామాజికంగా, సంస్కృతికంగా యువజనులందరిని కలిపి ఐక్యతతో కృషి చేస్తే దేశానికి ఉజ్వల భవిష్యత్ సుసాధ్యమవుతుందనే విషయం కూడా తెలియందేమీ కాదు. ఇందుకోసం అనేక పథకాలు ప్రవేశపెట్టారు. మారిన కాలానుగుణ పరిస్థితుల దృష్ట్యా ముఖ్యంగా విద్యావిధానంలో మార్పులు చేయాల్సిన అవసరం ఉందని స్పష్టంగా తెలిసినా ఆ కోణంలో నిర్దిష్టమైన చర్యలు తీసుకోలేకపోతున్నారు. కొన్ని సందర్భాల్లో తీసుకున్నా అమలుకు నోచుకోవడం లేదు. చాలా మంది విషయంలో చదివే చదువుకు, జీవనోపాధికి సంబంధం లేకుండాపోతున్నది. ఇంజినీరింగ్ విద్యను అభ్యసించిన విద్యార్థులు ఎందరో వారి చదువుతో సంబంధం లేని హోంగార్డులు, చివరకు నాలుగో తరగతి ఉద్యోగానికి కూడా క్యూలు కడుతున్నారు. ఒకరిద్దరు కాదు.వేలసంఖ్యలో నియామకాలకు హాజరవుతున్నారు. అంతేకాదు ఈ ఉద్యోగాలకోసం లక్షలాది రూపాయలు ఖర్చు చేసుకుంటున్నారు.అన్నిటికంటే ముఖ్యంగా ప్రభుత్వ ఉద్యోగం అనేది ఒక బంగారు కొలువుగా మారిపోయింది. ఆ ఉద్యోగంలో చేరితే ఆ కుటుంబానికి ఆరోగ్య, ఆర్థిక, భద్రత లభిస్తాయనే ఆశలు పెరిగిపోయాయి. అటు కేంద్రప్రభుత్వం, ఇటు రాష్ట్రప్రభుత్వాలు ఉద్యోగ నియామకాలకు సంబంధించి ప్రకటనలు ఇస్తున్నారు. కొంతమేరకు నియామకాలు కూడా జరుగుతున్నాయి.ఆ ఉద్యోగాల కోసంగ్రామాల్లో ఉన్న యువత పట్టణాలకు చేరుకొని కోచింగ్ సెంటర్లబాట పడుతున్నారు. వేలాది రూపాయలు ఖర్చు చేసుకుంటున్నారు. దీనిని సొమ్ము చేసుకునేందుకు కొన్ని కోచింగ్ సెంటర్లు తమ శక్తి కొలదీ ప్రయత్నాలు చేస్తున్నాయి. పరీక్షలు ఆలస్యమయ్యే కొద్దీ ఈ కోచింగ్ సెంటర్లకు అంతగా లక్ష్మీప్రసన్నం ఉంటుంది. మరొకపక్క ఎలాంటి అవకతవకలు లేకుండా,దళారుల ప్రమేయానికి ఆస్కారం లేకుండా ఈ ఉద్యోగాల ఎంపిక ప్రక్రియ పూర్తి చేసేందుకు ఆయా ప్రభుత్వాలు ప్రయత్నాలు చేస్తున్నా శతకోటి దరిద్రాలకు అనంత కోటి ఉపాయాలున్నట్లు ఈ దళారులు ఏదో ఒక రూపంలో ఎక్కడో ఒక చోట చొచ్చుకుపోయేందుకు ప్రయత్నం చేస్తున్నారు. ఇక దేశంలో ప్రభుత్వ కొలువుల కోసం ఎదురు చూస్తున్న కోట్లాది మంది యువతీయువకులకు ప్రభుత్వపరంగా ఉద్యోగాలు కల్పించడం అనేది సాధ్యమయ్యే పనికాదు. అలా కోరుకోవడం కూడా ఏమాత్రం సమంజసం కాదు. పోని స్వయం ఉపాధి పథకాలైనా అవకతవకలకు, అవినీతికి దూరంగా నడుస్తున్నాయంటే అదీ లేదు. ఉత్తరమో, దక్షిణమో లేకుండా ఫైళ్లు కదలని పరిస్థితి.యువజన శక్తులే దేశాభివృద్ధికి బాటలంటూ ఉపన్యాసాలు ఇస్తూ దేశవ్యాప్తంగా స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు లక్షలాది కోట్లరూపాయలు యువజన సంక్షేమానికి వెచ్చించినా ఆశించిన ఫలితాలు కన్పించడం లేదు. యువజనుల్లో రోజురోజుకు నిరుత్సాహం పెరిగిపోతున్నది. అన్నిటికంటే ముఖ్యంగా దేశప్రగతికి పట్టుగొమ్మలైన గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న యువత పరిస్థితి మరింత దారుణంగా తయారవుతున్నది.చదివిన చదువుకు తగిన ఉపాధి దొరక్కపోయినా జీవించేందుకు అవసరమైన కనీస సంపాదనకు సైతం నోచుకోని దుర్భర పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతున్నారు. ఉన్నత చదవులు చదివిన యువకులు గ్రామాల్లో రోజువారీ వ్యవసాయ పనులకు వెళ్లలేక ఒకవేళ పరిస్థితుల ప్రభావంతో విధిలేక వెళ్లినా అలవాటు లేని కష్టం చేయలేక దేశవ్యాప్తంగా కోట్లాది మంది యువతీయువకులు పడుతున్న ఇబ్బందులు అన్నీ ఇన్నీ కావు. మరొకపక్క ఉద్యోగాలు ఇప్పిస్తామని నిరుద్యోగులను మోసం చేసే కార్యక్రమాలు దేశంలో నిరాటంకంగా జరుగుతున్నాయి. ఇదంతా లేతమనసులపై చెరగని ముద్ర వేస్తున్నది. సమాజంపై ప్రేమ, అభిమానం ఉన్న యువతీయువకులే పగద్వేషంతో రగలిపోతున్నారు. మరికొందరు నిస్సహాయకస్థితిలో జీవితంపై విరక్తి చెంది బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. ఇప్పటికైనా పాలకులు కళ్లు తెరవాలి.యువతీయువకుల్లో ఆత్మవిశ్వాసంపెంచాలి. అందుకు ముఖ్యంగా ప్రభుత్వవైఖరిలో మార్పురావాలి.

ఆత్మవిశ్వాసం లేకపోవడమే మన అపజయాలెన్నింటికో ప్రధాన కారణం.




సి. బాబే

ఆరోగ్యం, మంచి శరీర స్థితిని కలిగి ఉండటం బంగారాన్ని మించిన మహద్భాగ్యం.



సిసిరో

# ప్రజావాక్కు



## వ్యర్థాల నిర్వహణ పెద్ద సవాల్

ప్రపంచవ్యాప్తంగా పట్టణీకరణ పెరుగుతున్నకొద్దీ వ్యర్థాల నిర్వహణ ఒక పెద్ద సవాలుగా మారింది. ఈ సమస్యకు పరిష్కారంగా వ్యర్థాలనుండి విద్యుత్ ఉత్పత్తి చేసే సాంకేతికత అందుబాటులోకివచ్చింది.పునర్వినియోగానికి వీలు కాని వ్యర్థ పదార్థాలను ఉపయోగపడే ఇంధనంగా, ప్రధానంగా వేడి లేదా విద్యుత్తుగా మార్చే ప్రక్రియనే వ్యర్థాల నుండి విద్యుత్ ఉత్పత్తి అంటారు. ఇది కేవలం చెత్తను నిర్మూలించడమే కాకుండా, పెరుగుతున్న విద్యుత్ అవసరాలను తీర్చడానికి ఒకప్రత్యామ్నాయ మార్గంగా ఉపయోగపడుతుంది. ఈ విద్యుత్తును ఉత్పత్తి చేయడానికి వివిధ పద్ధతులు ఉన్నాయి. దహన ప్రక్రియలో వ్యర్థాలను భారీ ఉష్ణోగ్రత వద్ద కాల్చి ఆవిరి ద్వారా విద్యుత్తును సృష్టిస్తారు. మరొక పద్ధతిలో తక్కువ ప్రాణవాయువుతో వ్యర్థాలను వాయువుగా మారుస్తారు.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## ప్రభుత్వంలో చలనం శూన్యం

రాజకీయ నాయకులకు ఓ మంచి గుణం ఉంది.ఏది అడిగినానో అనిచెప్పరు.కానీఆఅడిగినదాన్నిజన్మలో చేయరు. ఇది పెద్దచెత్త ప్రవృత్తి. గత దశాబ్దంపైగాఇ.పి.ఎస్. ఫించను దారులకు రూ.వెయ్యి రూపాయల నుంచి కనీసం 7500కు పెంచమని అర్థిస్తున్నా ప్రభుత్వం అయ్యో అలాగా తప్పక చూస్తామని అంటున్నారు. బడ్జెట్‌కు ముందుగా కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ గారికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీగారికి మెయిల్స్, లేఖలు అనేకం పంపినా, ప్రభుత్వంలో చలనం శూన్యం. ఇంకెవరి కాళ్ళు, చేతులు పట్టుకోవాలి?

- డా.ఎన్.ఎస్.ఆర్.మూర్తి, సికింద్రాబాద్

## సమయాన్ని తగ్గించడమే లక్ష్యం

ప్రతిపాదిత హైదరాబాద్-బెంగళూరు హైస్పీడ్ రైలు కారిడార్ ప్రాంతీయ అనుసంధానాన్ని గణనీయంగా మెరుగుపరచనుంది.ముఖ్యంగా హైదరాబాద్, కర్నూలు, అనంతపూర్ మధ్య ప్రయాణ సమయాన్ని తగ్గించడం ద్వారా ఈ ప్రాజెక్ట్ కీలక పాత్రపోషిస్తుంది. ఈ మెరుగైన అనుసంధానం వల్ల ఉద్యోగులు, రోజువారీ ప్రయాణికులు, వ్యాపార సంస్థలు వ్యాపారవేత్తలు వంటి అనేక వర్గాలకు విస్తృత ప్రయోజనాలు కలుగుతాయి.

- నిమ్మగడ్డ కృష్ణ, హైదరాబాద్

## అమెరికా సుంకాల ఆట.. కాసేపు ఊరట

తాజాగా భారత్ వాణిజ్యంపై వడ్డించిన 50 శాతం సుంకాల్ని 18 శాతానికి తగ్గిస్తూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించడం ఊరట. ఆయన ఇంతవరకూ ప్రపంచ దేశాలకు వివిధ పేర్లతో వడ్డిస్తున్న సుంకాల కన్నా, మిత్రుడంటూ భారత్ పట్ల పెంచిన సుంకాలే అధికం.రష్యాఇంధనం కొంటున్నందుకు ప్రతీకారంగా పాతిక శాతం, ఇచ్చీ పుచ్చుకున్న విధానంలో పాతిక శాతం వెరసిఏభై శాతం పన్నులు నిర్ణయించారు. ఇప్పుడు వాటిని 18 శాతంగా ప్రకటించడం హర్షణీయమే. కానీ కొన్ని సందేహాలు మిగిలి ఉన్నాయి. భారత్‌తో స్వేచ్ఛావాణిజ్య ఒప్పందం కుదరబోతుంది అన్నారు.మంచిదే.పనిలో పనిగా భారత్ తమ మాట విని రష్యా ఇంధనాన్ని కొనుక్కోవడం ఆపేస్తుందని చెప్పారు. అది చెప్పాల్సింది మనం కదా!అలా ఆపడం ద్వారా చిరకాల మిత్రుడిని, ప్రయోజనాన్ని, స్వతంత్ర నిర్ణయాన్ని భారత్ వదులుకో వస్తుంది.అందుకనే మన ప్రధాని ఆ మాటపై మౌనం వహించారు.భారత్ మిగతా దేశాలతో వరుసగా చేసుకుంటున్న వాణిజ్య ఒప్పందాలే ట్రంప్‌ని కదిలించి ఉంటాయి.

-డా.డి.వి.జి. శంకరరావు, పార్వతీపురం

## పేదల బడ్జెట్ ప్రవేశ పెట్టాలి

కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న బడ్జెట్ పేదల బడ్జెట్‌గా ఉండాలి. ముఖ్యంగా రైతు వ్యవసాయానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలి. అలాగే విద్య, ఆరోగ్య, సంక్షేమానికి పెద్ద పీట వేయాలి. బడ్జెట్ లక్షల కోట్ల రూపాయలతో రూపొందించినా కేటాయించిన నిధులను ప్రజలకు చేరువయ్యే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.అలాగే ప్రజలకు ఉపయోగపడేలా బిల్లులు ఆమోదించాలి. పేదలకు నిరాశ్రయులకు వసతి కల్పించాలి. బడ్జెట్‌తో దేశాభివృద్ధికి దోహద పడాలి.

-డి చాంద్ బాషా, కర్నూలు

## సెమికండక్టర్ ప్రాజెక్టు

బడ్జెట్ రాజకీయ ప్రయోజనాలను దూరంగా పెట్టింది అని చెప్పవచ్చు. అలాగే బలహీన రాష్ట్రాలు అనే పేరుతో ప్యాకేజీలు ఇచ్చే సంప్రదాయానికి మంగళం పాడింది. నిజానికి ఇది మంచి ఆలోచనే సుమ. బడ్జెట్4అంశాలపైన ప్రత్యేక దృష్టిని పెట్టింది. ఎందుకంటే బీహార్ లాంటి రాష్ట్రాలు సారవంతమైన నేలను కలిగి ఉండినాకూడా ప్రణాళికలురూపొందించకుండా వెనుకబడిపోయాం.కేంద్రం ప్రస్తుతపరిస్థితులకు అనుగుణంగా సెమికండక్టర్ ప్రాజెక్ట్ 2.0 నీ ప్రకటించడం కూడా గమనించవచ్చు.

-భారత అవినాష్, జనగాం

మన వి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# ఇంతకు అసలు 'దొంగ'లెవరు?

**ఈ కేసు వ్యవహారం అధికారులకు ఈ సంఘటన తర్వాత భారతదేశంలో దేశీయ నిఘా వ్యవస్థలు వున్నాయా? వుంటే ఎవరి ప్రయోజనాల కోసం పనిచేస్తున్నాయి? అనే మీమాంస కలుగుతోంది. ఈకేసు విషయం వెలుగు చూసిన ప్రారంభంలో బిజెపి, కాంగ్రెస్ పార్టీ నాయకులు మీ పార్టీకి చెందిన డబ్బు అంటే మీ పార్టీకి చెందిన డబ్బు అంటూ పరస్పరం ఆరోపణలు చేసుకొన్నారు. త్వరలో తమిళనాడులో జరగనున్న ఎన్నికల నేపథ్యంలో ఈ ఆరోపణలు చేసుకున్నప్పటికీ ఆ తర్వాత ఎవరికి వారు మౌనం పాటిస్తున్నారు. నిజానికి ఈ కేసుకు సంబంధించిన మూలాలు రాజకీయ పార్టీ నేతల వద్దనే వున్నాయని ప్రజలు భావిస్తున్నారు. రాజకీయ పార్టీల నేతలు ఈ అపవాదు నుంచి బయట పడాలంటే ఈ కేసుకు సంబంధించిన వివరాలను వీలున్నంత త్వరగా బహిర్గతం కావడం అవసరం. అంతేకాకుండా నిఘావ్యవస్థలకు చెందిన అధికారులు ఈ కేసుకు సంబంధించిన పూర్వపరాలను వెల్లడించి, సంబంధిత వ్యక్తులను అరెస్టు చేయడం ద్వారా తమ సమర్థతను చాటుకోవాల్సిన అవసరం వుంది.**



అన్నవరపు బ్రహ్మయ్య

'ఎక్కడి దొంగలు అక్కడే గప్‌చుప్ సాంబారు బుడ్డీ' చిన్నప్పుడు ఆడేట మాదిరిగా కనిపించకుండాపోయినా 400 కోట్ల రూపాయలతో కూడిన రెండు కంటైనర్ల విషయంలో ఎవరికి వారే సర్దుకున్నట్లుగా వుంది.అధికారంలో వున్న కొంతమంది నాయకులు, ఉన్నతాధికారులు వేల కోట్ల రూపాయల అవినీతి కార్యకలాపాలకు సంబంధించిన వార్తలు వినడానికి అలవాటు ప్రజలకు ఈ డబ్బుతో కూడిన కంటైనర్లు కనిపించకుండా పోవడం చిత్రవిచిత్రంగా అనిపిస్తోంది. అలవోకగా వింత వింత అంశాలతో సినిమాలు తీసే దర్శకుల స్క్రీన్‌ప్లేకు మించి ఈ కంటైనర్ల కథనం నడిచినట్టుగా వుంది. సహజంగా జవాబు దొరకని ప్రశ్నను బిలియన్ డాలర్ల ప్రశ్న అని అంటారు. ఈ సంఘటనకు సంబంధించి సామాన్య ప్రజలలో అనేక ప్రశ్నలు వెంటాడుతున్నాయి. అసలు ఆ కంటైనర్లలో వున్నది రూ. 400కోట్లేనా లేక లెక్కకు మించిన కోట్లు వున్నాయా? వందల కోట్ల రూపాయలతో కూడిన కంటైనర్లు కనిపించకుండా పోవడం ఏమిటి?అసలు ఎక్కడ బయలు దేరాయి? ఎక్కడకు వెళుతున్నాయి? ఈ డబ్బు ఎవరికి సంబంధించినది? వారికి ఈ డబ్బు ఎలా వచ్చింది? ఇంత పెద్దమొత్తంలో డబ్బు నిల్వ చేస్తే ఆయా రాష్ట్రాలలో వున్న పోలీసులు ఏం చేస్తున్నారు? డబ్బుతో కూడిన కంటైనర్లు కనిపించకుండా పోయాయంటూ రెండు వారాల తర్వాత పోలీసులకు ఫిర్యాదు చేసిన వ్యక్తి ఇన్‌కంటాక్స్ చెల్లిస్తున్నాడా? ఆ వ్యక్తి గురించి ఇడి ఇప్పటి వరకు నోరు విప్పడం లేదు ఎందుకని? ఇంకా అనేక ప్రశ్నలు వెంటాడుతున్నాయి. ప్రజలలో తలెత్తిన ఈ ప్రశ్నల విలువ ఎంతో నిఘా అధికారులు చెప్పాల్సి వుంటుంది. సహజంగా ఇంట్లో బంగారం/డబ్బు పోయిందని పోలీసు స్టేషన్లో ఫిర్యాదు ఇస్తే ఫిర్యాదులో పేర్కొన్న మొత్తంలో సగానికి మాత్రమే కేసు నమోదు చేస్తారు. అందువల్ల కనిపించకుండా పోయినా ఆ రెండు కంటైనర్లలో వున్నవి 400 కోట్లరూపాయలేనా అని ప్రజలు అనుమానిస్తున్నారు. కనిపించకుండా పోయినా కంటైనర్లు సరుకులు చేరవేసే కంటైనర్లా లేక స్కూటర్లు కార్లు రవాణా చేసే పొడవాటి కంటైనర్లా? అనే ప్రజల అనుమానాలకు ఎవరు సమాధానం చెబుతారు. అంతేకాకుండా నిజంగా ఫిర్యాదు దారుడు చెబుతున్నట్టుగా కనిపించకుండా పోయినవి రెండు కంటైనర్లేనా లేక ఇంకా వున్నాయి అనే అనుమానం కూడా తేలాల్సి వుంది.డబ్బుతో కూడిన కంటైనర్లు కనిపించకుండా పోయిన వార్త చదివితే స్వతంత్ర భారతదేశంలో ఏదైనా సాధ్యమేనని పిస్తోంది. పోలీసు స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేస్తే, పోలీసులు ఫిర్యాదు చేసిన వ్యక్తి తల్లిదండ్రులు, కులం మొదలుకొని అనేక వివరాలు సేకరిస్తారు. కానీ 400 కోట్ల రూపాయల వాహనాలు తప్పిపోయాయని ఫిర్యాదు చేసిన వ్యక్తికి సంబంధించిన పూర్తి వివరాలను పోలీసు చెప్పడం లేదు.కిషోర్ అనే రియల్ ఎస్టేట్ వ్యాపారికి సంబంధించిన డబ్బు అని, విరాట్ గాంధీ అనే హవాల వ్యాపారికి సంబంధించిన డబ్బు అనే వదంతులు వచ్చాయి. ఈ డబ్బుకు సంబంధిం



చిన వ్యక్తి ఒకరు ఆంధ్రప్రదేశ్లోని తిరుపతి నగరంతో కూడా సంబంధం కలిగివున్నట్టు వార్తలు వచ్చాయి. ఇన్ని రకాల వార్తలు బయటకు వచ్చినప్పటికీ పోలీసులు పూర్తిస్థాయి వివరాలు తెలియక చెప్పడం లేదా తెలిసినా గోప్యత పాటిస్తున్నారా? అనేది అర్థం కావడం లేదు. అయితే ఈ కేసుకు సంబంధించి అరుగురు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకొని విచారణ చేసి సాయంత్రానికి వదిలివేసినట్టు వార్తలు వచ్చాయి. నిజానికి నిందితులను అరెస్టు చేయాలి కానీ, అదుపులోకి తీసుకోవడం ఏమిటో అర్థం కావడం లేదు. ఫిర్యాదు దారుడు మహారాష్ట్రలో పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ, ఫిర్యాదు దారుని సొంత రాష్ట్రం ఏది? ఏ రాష్ట్రంలో వ్యాపారం చేస్తున్నాడు?చేస్తున్న వ్యాపారంఏమిటి? అనే విషయాలు తెలియడం లేదు. అంతేకాకుండా అవినీతికి సంబంధించి ఏ చిన్న వార్త వెలుగు చూసినా రాష్ట్రాలలో అవినీతి నిరోధక సంస్థలు (ఎసిబిలు), కేంద్రప్రభుత్వానికి చెందిన సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సిబిఐ), ఎకనమిక్ ఎఫెన్సెస్ డిపార్ట్మెంటు (ఈడి)లకు చెందిన అధికారులు చుట్టుముడతారు. కానీ మహారాష్ట్రలోని ఎసిబి అధికారులు కానీ, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తమిళనాడుకు చెందిన అధికారులు కానీ పట్టించుకున్న దాఖలా కనిపించడం లేదు. అదేవిధంగా సిబిఐ, ఈడి అధికారులు కూడా వీరు ఇంకా రంగంలోకి దిగలేదు. డబ్బుకు సంబంధించిన ఎవరైనా బహిరంగంగా 400 కోట్ల రూపాయలను కంటైన్నర్ల ద్వారా తరలించారంటే పైన తెలిపిన అధికారుల ఇజ్జత్కా సవాల్ అని చెప్పాలి. సహజంగా ఇటువంటి వ్యవహారాలన్ని గుట్టు చప్పుడు కాకుండా జరుగుతాయి. ఒకవేళ బయట పడినా ఎవరికి వారే తేలుకుట్టిన దొంగలా వుండిపోతారు. కానీ ఇందుకు విరుద్ధంగా 400కోట్ల రూపాయలు కనిపించకుండా పోయాయని పోలీసులకు ఫిర్యాదు చేయడం ఆశ్చర్యం కలిగిస్తోంది. ఒకవేళ పోలీసులు, నిఘా అధికారులు డబ్బుతో కూడిన కంటైన్నర్లను పట్టుకొన్నప్పటికీ ఇన్ని వందల కోట్ల రూపాయాలకు లెక్క చెప్పడం అంత తేలికైన వ్యవహారం కాదు. అయినప్పటికీ డబ్బు కనిపించకుండా పోయిందని పోలీసులకు ఫిర్యాదు చేయడం వెనుక కూడా ఏదోబలమైన కారణం వున్నట్టు అనిపిస్తోంది. మొత్తంగా ఈ కేసు వ్యవహారం అధికారులకు ఈ సంఘటన తర్వాత భారతదేశంలో దేశీయ నిఘా వ్యవస్థలు వున్నాయా? వుంటే ఎవరి ప్రయోజనాల కోసం పనిచేస్తున్నాయి? అనే మీమాంస కలుగుతోంది. ఈకేసు విషయం వెలుగు చూసిన ప్రారంభంలోబిజెపి, కాంగ్రెస్ పార్టీ నాయకులు మీ పార్టీకి చెందిన డబ్బు అంటే మీ పార్టీకి చెందిన డబ్బు అంటూ పరస్పరం ఆరోపణలు చేసుకొన్నారు. త్వరలో తమిళనాడులో జరగనున్న ఎన్నికల నేపథ్యంలో ఈ ఆరోపణలు చేసుకున్నప్పటికీ ఆ తర్వాత ఎవరికి వారు మౌనం పాటిస్తున్నారు. నిజానికి ఈ కేసుకు సంబంధించిన మూలాలు రాజకీయ పార్టీ నేతల వద్దనే వున్నాయని ప్రజలు భావిస్తున్నారు. రాజకీయ పార్టీల నేతలు ఈ అపవాదు నుంచి బయట పడాలంటే ఈ కేసుకు సంబంధించిన వివరాలను వీలున్నంత త్వరగా బహిర్గతం కావడం అవసరం. అంతేకాకుండా నిఘావ్యవస్థలకు చెందిన అధికారులు ఈ కేసుకు సంబంధించిన పూర్వపరాలను వెల్లడించి, సంబంధిత వ్యక్తులను అరెస్టు చేయడం ద్వారా తమ సమర్థతను చాటుకోవాల్సిన అవసరం వుంది. ●

(రచయిత : సీనియర్ జర్నలిస్ట్)

# 'ఆలోచన'కు అవరోధంగా కృత్రిమ మేధ

మద్రాపు వసుంధరా దేవి

ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ నేటి విద్యారంగంలో అనివార్యమైన అంశంగా మారుతోంది. సాంకేతిక సౌలభ్యాల పేరిట ఇది పాఠశాలస్థాయిలో కూడా వేగంగా ప్రవేశిస్తోంది. అయితే స్కూల్ ఎడ్యుకేషన్ అనేది కేవలం పాఠ్యపుస్తక జ్ఞానం అందించే దశకాదు. అది పిల్లల ఆలోచనాశక్తి, వ్యక్తిత్వం, నైతిక విలువలు, సామాజిక బాధ్యతలను నిర్మించే అత్యంత కీలకమైన దశ. ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలల సందర్భంలో ఎఐ నియంత్రణలేకుండా ప్రవేశిస్తే, విద్యలో సమానత్వం, నాణ్యత, లక్ష్యసాధన అన్నవే తీవ్రంగా దెబ్బతింటున్న పరిస్థితి కనిపిస్తోంది. కానీ ఎఐ ఆధారిత అభ్యసనం పిల్లల ఆలోచనా శ్రమను తగ్గిస్తూ, సిద్ధంగా ఉన్న సమాధానాలపై ఆధారపడే అలవాటును పెంచుతోంది. ఈ ప్రభావం ప్రాజెక్ట్ వర్క్స్, హోమ్ వర్క్ వంటి కీలక అభ్యాస విధానాల్లో మరింత తీవ్రంగా కనిపిస్తోంది.ప్రాజెక్ట్ వర్క్స్ విద్యార్థిలో పరిశోధనా దృష్టి, సమాచార సేకరణ నైపుణ్యం, స్వయంగా ఆలోచించి నిర్ణయించుకునేశక్తి, ప్రదర్శనా సామర్థ్యాన్ని పెంపొందించేందుకు రూపొందించబడ్డాయి.కానీ ఎఐ ఆధారిత కంటెంట్ సులభంగా లభించడం వల్ల ప్రాజెక్ట్‌వర్క్ అసలు ఉద్దేశ్యం నశిస్తోంది. పిల్లలు సమస్యను అర్థం చేసుకోవడం, పుస్తకాలు తిరగేయడం,ఉపాధ్యాయులతో చర్చించడం వంటి దశలను దాటేసి,సిద్ధంగా ఉన్న సమాచారం కాపీ చేసి సమర్పిస్తున్నారు. దీంతో ప్రాజెక్ట్ వర్క్ ఒక అభ్యాస సాధనంగా కాకుండా, మార్కుల కోసం పూర్తి చేయాల్సిన యాంత్రిక పనిగా మారుతోంది. ఇది విద్యార్థి మేథో వికాసానికి తీవ్రనష్టం కలిగిస్తోంది. భాషాభ్యసనం విషయంలో ఈ ప్రభావం మరింత ప్రమాదకరం. ప్రభుత్వ పాఠశాలల్లోచదువుతున్న అనేక మంది పిల్లలకు పాఠశాలే భాషాభ్యాసానికి ప్రధాన వేదిక. కానీ ఎఐ తయారు చేసిన వ్యాసాలు, పేరాగ్రాఫ్లు, సమాధానాలపై ఆధారపడటం వల్ల పిల్లలు స్వయంగా వాక్యాలు నిర్మించే అవకాశాన్ని కోల్పోతున్నారు. భాషావేత్త చెప్పినట్లుగా, భాష మన ఆలోచనలను నిర్మిస్తుంది. దానిని యంత్రాలకు అప్పగిస్తే ఆలోచనలే యాంత్రికమవుతాయి. స్కూల్ దశలోనే ఈపరిస్థితి ఏర్పడితే, భావవ్యక్తీకరణలో పిల్లలు జీవితాంతం బలహీనులుగా మిగిలే ప్రమాదం ఉంది. గణితం, సైన్స్ వంటి సబ్జెక్టులో ఎఐ ప్రభావం మరింత లోతుగా ఉంది. గణితం ద్వారా పెంపొందించాల్సిన తార్కిక ఆలోచన, దశలవారీ సమస్య పరిష్కార నైపుణ్యం ఎఐ నేరుగా సమాధానాలు ఇవ్వడం వల్ల క్రమంగా తగ్గిపోతోంది. ఆల్బర్ట్ ఐన్స్టీన్ అన్నట్లు, విద్య అనేది సమస్యలకు సమాధానాలు తెలుసుకోవడం కాదు, ఎలా ఆలోచించాలో నేర్చుకోవడం. సైన్స్ విషయంలో కూడా ప్రయోగాలు, పరిశీలన, ప్రశ్నించే అలవాటు స్థానంలో స్క్రీన్ ఆధారిత సమాచారం వచ్చి చేరుతోంది. సోషల్ స్టడీస్లోనూ ఇదే పరిస్థితి. చరిత్ర, సివిక్స్, భూగోళం వంటి అంశాల ద్వారా పిల్లల్లో సామాజిక చైతన్యం, పౌరబాధ్యత పెంపొందించాల్సిన అవసరం ఉంది. కానీ ఎఐ ఆధారిత సంక్షిప్త నోట్స్‌వల్ల సంఘటనలపై లోతైన విశ్లేషణ జరగడం లేదు. ఎఐ ప్రభావం విద్యార్థులకే పరిమితం కాకుండా ఉపాధ్యాయుల బోధనా నాణ్యతపై కూడా తీవ్ర ప్రభావం చూపుతోంది. కొంతమంది ఉపాధ్యాయులు ఎఐ తయారు చేసిన నోట్స్, ప్రశ్నాపత్రాలు, వివరణలపై అధికంగా ఆధారపడుతూ స్వయంగా అధ్యయనం చేసే అలవాటును కోల్పోతున్నారు. బోధనలో సృజనాత్మకత,చర్చ, అనుభవాధారిత విధానాల స్థానంలో రెడీమేడ్ కంటెంట్ వినియోగం పెరుగుతోంది.దీనివల్ల ఉపాధ్యాయులు క్రమంగా పేలవంగా తయారవుతూ, విద్యార్థుల ఆలోచనలను ప్రేరే పించే సామర్థ్యాన్ని కోల్పోతున్నారు. డా.ఏ.పీ.జే. అబ్దుల్ కలాం అన్నట్లుఉత్తమ గురువు విద్యార్థిలో ప్రశ్నలను పుట్టిస్తాడు, సమాధానాలు కాదు. కానీ ఎఐ ప్రశ్నలను తగ్గించి, సమాధానాలనే ముందుంచుతోంది. హోమ్‌వర్క్ విషయంలో ఎఐ మరింత పెద్ద సమస్యగా మారింది.విద్యార్థి స్వయంగా హోమ్‌వర్క్‌చేశాడా, లేక ఎఐ ఆధారంగా తయారుచేశాడా అన్నది ఉపాధ్యాయులు స్పష్టంగా నిర్ధారించలేని పరిస్థితి ఏర్పడింది. ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలల్లో తరగతి బలం ఎక్కువగా ఉండటం వల్ల ప్రతి విద్యార్థి పనిని లోతుగా పరిశీలించే అవకాశం ఉపాధ్యాయులకు ఉండడం లేదు. ఫలితంగా నిజంగా కష్టపడే విద్యార్థి,ఎఐ ఆధారంగా పనిచేసిన విద్యార్థి ఒకే స్థాయిలో నిలబడుతున్నారు. ఇది క్రమంగా నిజాయితీ విలువలను దెబ్బతీస్తోంది. ఈ సమస్యలు మరింత తీవ్రమయ్యే పరిస్థితి తల్లిదండ్రుల విద్యాస్థాయి తక్కు వగా ఉన్న కుటుంబాల్లో కనిపిస్తోంది. ఆర్టిఫీషియల్ ఇంటె లిజెన్స్ విద్యకు సహాయకుడు కావాలి గానీ, ప్రభుత్వ పాఠశాలల విద్య లక్ష్యాలను దారి తప్పించే శక్తిగా మారకూడదు. ●

# భూసార పరిరక్షణతోనే సాగు ముందడుగు

దాడిశెట్టి శ్యామ్ కుమార్

భారతదేశం వ్యవసాయ రంగంలో అనేక విప్లవాత్మక మార్పులతో పాటు వ్యవసాయం చేసే విధానాల్లోఅనేక సాంకేతిక ఉపకరణాలు రైతులకు అందుబాటులోకి వస్తూ వ్యవసాయ సాగును సులభతరం చేస్తున్నప్పటికీ,క్షేత్రస్థాయిలో రైతులు అంతర్గతంగా భూసార పరిరక్షణకు పంట మార్పిడి, సేంద్రియ విధానాలపై సరైన రీతిలో ఆసక్తిచూపలేకపోవడమో లేక వ్యవసాయంలో మోతాదుకు మించిన కృత్రిమ రసాయన ఎరువుల వాడకం లేకుంటే మార్కెట్లో నకిలీ విత్తనాల చలామణి లాంటి అంశాల వలన రైతులు ప్రకృతి వైపరీత్యాల వలన కలిగే అనర్థాలు కంటే ఎక్కువగా నష్టపోతున్నారు అనే సంశయం కలగక మానదు. వ్యవసాయ రంగంలో ఆధునిక సాంకేతిక ఉపకరణాలు వ్యవసాయం చేయడానికి సహకరిస్తున్నా భూమిలో ఉన్నటువంటి నత్రజని ఫాస్ఫరస్ పొటాషియం లాంటి పోషకాలు మొక్కల పెరుగుదలకు వినియోగం అయ్యే క్రమంలో తరచుగా భూసారం తగ్గిపోవడం సహజమే. అయితే తిరిగి మరల భూసారాన్ని పెంచుకునే విధంగా పంట మార్పిడి సాంప్రదాయ విధాన పద్ధతులతోపాటు సేంద్రియ ఎరువుల వాడకంతో భూసారాన్ని పెంపొందించి అధిక పంట దిగుబడిని పెంచుకునే విధానమే సరైనది అనే అభిప్రాయం వ్యవసాయ రంగంలో తరచుగా వినిపిస్తుంటాయి. వ్యవసాయదారులు వాణిజ్యపరమైన నిత్యావసర ఆహార పంటలను పండించేందుకు ఆసక్తి చూపుతున్న, పంట దిగుబడి త్వరగా రావడానికి అనేక రకాల రసాయన ఎరువులను వాడుతున్నప్పటికీ తర్వాతి క్రమంలో అనేకసార్లు నష్టాల బారినపడుతుండటం శోచనీయం. ముఖ్యంగా భూమిలో ఆరోగ్యకరమైన మొక్కల పెరుగుదలకు ఉపయోగపడే నైట్రోజన్, ఫాస్ఫరస్, పొటాష్ లాంటి ప్రాథమిక పోషకాలను మొక్కలు భూమి నుండి గ్రహిస్తాయి తద్వారా పోషకాలు శాతం భూమిలో తగ్గుతూ వస్తుంటాయి కాబట్టి సహజంగా జీవ సంబంధమైన వ్యర్థాలు, వర్మీకంపోస్ట్ లాంటి వాటిని తరచుగా భూమిలో ఉపయోగిస్తుంటే భూసార పరిరక్షణ ఎప్పుడు నిలకడగా ఉండడమే కాకుండా పర్యావరణ పరిరక్షణకు కూడా ఎంతో దోహదపడుతుంది. పంటలకు చీడపీడ పురుగులు హానికర, తెగులు లాంటివి రాకుండా రక్షింపపడడమే కాకుండా మొక్కలు వైరస్ బ్యాక్టీరియా ఫంగస్ తెగుళ్లను తట్టుకుని నిలిచే విధంగా ఉండి రైతులకు అధిక దిగుబడి రావడానికి ఎక్కువ ఆస్కారం ఉంది. అంతేకాకుండా సేంద్రియ విధానంతో పండించిన పంటలకు మార్కెట్లో చాలా ప్రాముఖ్యత ఉంది. గ్రామీణ ప్రాంతాల్లో పశు సంపదకు కొదువలేనప్పటికీ, సాధ్యమైనంతగా పశువుల నుండి వచ్చే వ్యర్థాలను ఎరువులుగా వాడే విధానం సాంప్రదాయ వ్యవసాయ రంగంలో చాలావరకు తగ్గుతూ వస్తుంది. దీనికి ప్రధాన కారణం రైతులు కృత్రిమ రసాయన ఎరువులమీదనే ఆధారపడడం సర్వసాధారణంగా గోచరిస్తుంది. రసాయన ఎరువులు ఉపయోగించే విధానంలో కూడా అనుకున్న స్థాయిలో పంటలపై సరియైన రీతిలో పిచికారి చేయకపోవడం రసాయనాలు నేరుగా గాలి ద్వారా వాతావరణంలోకి చేరి పర్యావరణాన్ని



కూడా ఇబ్బందిని కలిగిస్తూ మానవ జీవన ఆరోగ్య స్థితిగతులపై ప్రభావితం చూపిస్తున్నాయి. పర్యావరణానికి నష్టం కలిగించని సహజమైన సేంద్రియ ఎరువుల విధానాన్నిపంట మార్పిడి విధానాన్ని ఎక్కువగా రైతులు అవలంబిస్తే మంచి పోషక విలువలతో కూడినటువంటి పంటలను భావితరాలకు అందించడమే కాకుండా శ్రేష్ఠమైన బలవర్ధకమైన వ్యవసాయ ఉత్పత్తులను ఎగుమతి చేసే అవకాశం అధికంగా ఉంటుంది.పశువుల నుండి వచ్చే జీవ సంబంధమైన వ్యర్థాలు వృక్ష సంబంధమైన ఎరువులు భూసారాన్ని పరిక్షించుకునేందుకు దోహదం చేస్తాయి. కాబట్టి జీవ వృక్ష సేంద్రియ ఎరువులను తరచుగా అవసరమైన మేరకు పంట పండించే భూమిలో వేయడం వల్ల భూసారం తగ్గకుండా పంటలు అధిక దిగుబడి రావడానికి మొక్కలకు ఎంతో సహాయం చేస్తూ ఉంటుంది.అంతేకాకుండా భూమిలో నిరంతరం ఒకే పంట వేయకుండా ప్రతి సంవత్సరం పంట మార్పిడి చేయడం ద్వారా భూసారం తగ్గకుండా రసాయన ఎరువులకు అధిక ప్రాధాన్యత ఇవ్వకుండానే పంట ఎదుగుదలకు దోహదం చేసి అధిక దిగుబడి రావడానికి ఆస్కారం ఉంటుంది. దేశంలో కొన్నిరాష్ట్రాల్లో తప్ప చాలావరకు రైతులుసేంద్రియ విధానాన్ని చేయడంలో ఆసక్తి చూపలేకపోతున్నారు ఏమో కానీ కొందరు రైతులు రసాయన ఎరువుల వాడకం వైపే ఎక్కువగా మొగ్గు చూపుతుండడం కొంతకాలం తర్వాత వ్యవసాయంలో పంటల దిగుబడి తగ్గిపోయి నష్టాలు ఏర్పడుతున్నాయి. ప్రస్తుత కాలంలో సేంద్రియ పద్ధతుల్లో పండించిన ఆహారఉత్పత్తులు ఆకుకూరలు, కూరగాయలు వాణిజ్య వ్యాపార పంటలు వరి, మొక్కజొన్న, పసుపు మిరప పప్పు దినుసులు,లాంటి వాణిజ్య వ్యాపార పంటలకుదేశీయ మార్కెట్‌తోపాటు అంతర్జాతీయంగా ఎగుమతుల్లో అధికంగా గిట్టుబాటు ధర ఉంది. అంతేకాకుండా ఆధునిక జీవన విధానాల్లో ప్రజలు కూడా సేంద్రియ ఎరువుల విధానంతో పండిన పంటలపై అవగాహన పెంచుకుంటున్న దృష్ట్యా ఆరోగ్యరీత్యా కొనుగోలు విషయంలో సేంద్రియ ఎరువుల విధానం ద్వారా పండిన పంటలకు కొంతైనా ప్రాధాన్యతను ఇస్తున్నారు. ఏదేమైనప్పటికీ వ్యవసాయ రంగంలో అనేక మార్పులు వచ్చినా భూసారం తగ్గకుండా ప్రత్యేక దృష్టి సారించాల్సిన బాధ్యత చాలా వరకు రైతులపైనే ఉంటుందనే భిన్నవాదనలు లేకపోలేదు. కొన్నిసార్లువ్యవసాయ రంగంలో తరచుగా దిగుబడి తక్కువ వస్తుండడం వీటికి ప్రధాన కారణాలు అన్వేషించి దానిని అధిగమించడానికి వ్యవసాయ సాగుకు మూలాధారమైన సేంద్రియ ఎరువుల విధానం,పంట మార్పిడి విధానాలే పరిష్కారం అనే విధానాన్ని తెలుసుకోవాల్సిన ఆవశ్యకత రైతాంగానికి ఉంది. ఈ క్రమంలో నిరంతరం పండించిన పంటవేయకుండా పంట మార్పిడి చేస్తూ వ్యవసాయం అభివృద్ధిలో వ్యవసాయ అధికారుల సలహాలు సూచనలు పాటిస్తూ రైతాంగం నష్టాలను సాధ్యమైనంతగా తగ్గించుకోవచ్చు. ప్రపంచీకరణ నేపథ్యంలో వ్యవసాయ రంగంలో విప్లవాత్మకమైన మార్పులు వస్తున్నాయని చెబుతున్నప్పటికీ,సహజంగా భూసారంలో పోషక పదార్థాలను అభివృద్ధిపరిచే విధానాలను ఆధునిక నవీన పద్ధతులతో రూపుదిద్దుకోవాల్సిన అంశాలలో విప్లవాత్మకమైన మార్పులు రావాల్సిన అవసరం ఎంతైనాఉంది. వ్యవసాయ రంగంలో సులభతరమైన ఆధునిక సాంకేతిక ఉపకరణాలు ఎన్నో వస్తున్నా భూసారాన్ని పరిక్షించుకునే విధానాలు సరిగాలేకపోతే వ్యవసాయ అభివృద్ధిలో రైతులకు ఆధునిక ఉపకరణాలు కావలసినంత ఉపయుక్తం ఏమాత్రం కావేమో. అదేవిధంగా రైతులు కూడా తమ వ్యవసాయ ఉత్పత్తులను సమృద్ధిగా పండించేందుకు వ్యవసాయ భూముల్లో భూసారం తగ్గకుండా పంట మార్పిడి సహజమైన సేంద్రియ ఎరువులు వాడకం విధానాన్ని రూపొందించే ప్రణాళికను సిద్ధం చేసుకుని వ్యవసాయంచేస్తూ నష్టపోకుండా ఆర్థికస్వావలంబన దిశగా ముందుకు పురోగమించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. ●

# లోక్‌సభలో ఎడతెగని రగడ



## ట్రేడ్ డీల్‌పై చర్చకు విపక్షాల పట్టు
## ప్లకార్డులతో నిరసన, స్పీకర్ ఆగ్రహం, వాయిదా
## ప్రధాని మోడీపై దాడికి కాంగ్రెస్ ఎంపిల కుట్ర?
## అందుకే సభకు రావద్దని ప్రధానికి చెప్పా: ఓం బిర్లా
## ప్రధాని ప్రసంగం లేకుండానే రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానం ఆమోదం
## స్పీకర్ ఆరోపణలను తోసిపుచ్చిన కాంగ్రెస్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5:** లోక్‌సభలో ఎలాంటి కార్యకలాపాలు చేపట్టకుండానే గురువారం కూడా సభ ముగిసింది. ఉదయం సభ ప్రారంభం కాగానే, భారత్– అమెరికా వాణిజ్య ఒప్పందంపై చర్చకు అవకాశమివ్వాలని ప్రతిపక్ష సభ్యులు ఆందోళనకు దిగారు. నరేంద్ర –సరెండర్ అంటూ ప్లకార్డులు చేతబూని నినాదాలిచ్చారు. స్పీకర్ ఓం బిర్లా జోక్యం చేసుకుని రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాద తీర్మానంపై చర్చ కొనసాగించాలని విపక్ష సభ్యులకు పలుమార్లు విజ్ఞప్తి చేశారు. అయినా పరిస్థితిలో మార్పు లేకపోవడంతో సభను వాయిదా వేశారు. మళ్లీ పున: ప్రారంభమైనప్పటికీ సభలో పరిస్థితి మారలేదు. ఈ సమయంలో స్పీకర్ ఓం బిర్లా మాట్లాడుతూ, ప్రధాని కుర్చీ సమీపంలో ఒక అనుచిత సంఘటన జరగవచ్చనే సమాచారం ఉన్నందున, సభలో గందరగోళం నెలకొనే ఆందోళనల నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీని సభకు హాజరుకావద్దని తాను సలహా ఇచ్చానని తెలిపారు. లోక్‌సభలో మాట్లాడుతూ బిర్లా, "అత్యంత విచారంతో తాను సభకు తెలియజేయాలనుకుంటున్నాను, నిన్న లోక్‌సభ ఛాంబర్‌లో కొందరు ఎంపీలు ప్రవర్తించిన తీరు దారుణం. లోక్‌సభ చరిత్రలో ఇలా ఎప్పుడూ జరగలేదు. మన పార్లమెంటరీ ఛాంబర్‌లో స్పీకర్‌కు గౌరవప్రదమైన స్థానం ఉంది, ఈ విషయం రాజ్యాంగంలో కూడా పేర్కొనబడింది. పార్లమెంటులో అభిప్రాయ భేదాలు ఎప్పుడూ వస్తూనే ఉంటాయి, కానీ ఇంతకు ముందు ఇలాంటి ప్రవర్తన చూడలేదు" అని అన్నారు. "ప్రతిపక్ష నాయకులు చేసినది పార్లమెంటరీ కార్యకలాపాలకు తగినది కాదు. ఇది ఒక నల్ల మచ్చ లాంటిదని తాను చెబుతాను. పార్లమెంటు సజావుగా నడవడానికి మనమందరం సహాయం చేయాలి," అని బిర్లా అన్నారు. రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాద తీర్మానాన్ని ప్రస్తావిస్తూ, సభా నాయకుడు సమాధానం ఇవ్వాల్సి ఉన్నప్పుడు కొందరు కాంగ్రెస్ ఎంపీలు అనుచిత పరిస్థితిని సృష్టించవచ్చని తనకు సమాచారం అందిందని స్పీకర్ చెప్పారు. సభా నాయకుడు రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాద తీర్మానంపై సమాధానం ఇవ్వాల్సి ఉన్నప్పుడు, కొందరు కాంగ్రెస్ ఎంపీలు ఏదైనా అనుచితమైన పని చేయవచ్చని నాకు సమాచారం అందింది. పార్లమెంటులో తాను ఇలాంటివి కూడా చూశాను' అని ఆయన అన్నారు. ఒకవేళ అలాంటి సంఘటన జరిగి ఉంటే, అది దేశ ప్రజాస్వామ్య సంప్రదాయాలను తీవ్రంగా దెబ్బతీసేదని బిర్లా అన్నారు. "ఒకవేళ అలాంటి సంఘటన జరిగి ఉంటే, అది దేశ ప్రజాస్వామ్య సంప్రదాయాలను ఛిన్నాభిన్నం చేసేది. కాబట్టి, అలాంటి పరిస్థితిని నివారించడానికి, నిన్న సభకు రావద్దని తాను ప్రధానమంత్రిని కోరాను. స్పీకర్‌గా, పార్లమెంటు మర్యాదను కాపాడటం నా బాధ్యత," అని ఆయన అన్నారు.

ఇదిలా ఉండగా, బడ్జెట్ సమావేశాల సందర్భంగా ప్రతిపక్షాలు వరుసగా నాలుగో రోజు కూడా నిరసనలు కొనసాగించడంతో, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సంప్రదాయ ప్రసంగం లేకుండానే రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాద తీర్మానాన్ని లోక్‌సభ గురువారం ఆమోదించింది. అయితే, ఈపరిణామం పూర్తిగా అసాధారణమైనది కాదు. 2004లో, అప్పటి ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ కూడా ప్రతిపక్షాల అంతరాయాల కారణంగా రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాద తీర్మానానికి సమాధానం ఇవ్వకుండా ఆమోదించారు. గురువారం కూడా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేసిన ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానం ఆమోదం పొందినప్పుడు ప్రధానమంత్రి మోదీ లోక్‌సభలో లేరు. సభను శుక్రవారానికి వాయిదా పడింది.

**ఆరోపణలు నిరాధారమైనవి:కాంగ్రెస్**

లోక్‌సభలో ప్రధానమంత్రి నరేంద్రమోడీని ప్రతిపక్ష ఎంపీలు బెదిరించారని లేదా అడ్డుకోవడానికి ప్రయత్నించారని వచ్చిన ఆరోపణలను కాంగ్రెస్ నాయకులు గురువారం తోసిపుచ్చారు, "ప్రణాళికాబద్ధమైన" సంఘటన జరిగిందనే వాదనలు అబద్ధమని, పార్లమెంటు కార్యకలాపాల్లో అంతరాయాల నుండి దృష్టిని మళ్లించే లక్ష్యంతో ఉన్నాయని పేర్కొన్నారు. ప్రతిపక్ష సభ్యులు ప్రధానమంత్రిని అడ్డుకోవడానికి లేదా హాని కలిగించడానికి ప్రయత్నించారని సూచించే నివేదికలను కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా తోసిపుచ్చారు, అలాంటి వాదనలను 'పూర్తిగా తప్పు' అని పిలిచారు. "అలాంటి సమస్య ఏమీ లేదు. ఎటువంటి ప్రణాళిక లేదు'అని ఆమె అన్నారు.

కాంగ్రెస్ ఎంపీ వర్ష గైక్వాడ్ కూడా లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా తీరును తప్పుపట్టారు. బిజెపి ఎంపీ నిషికాంత్ దూబే చేసిన వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ, మాజీ ప్రధానమంత్రులు, ఇతరులపై తాను ఉపయోగించిన "అసభ్యకరమైన భాష" అని అభివర్ణించిన దానిని పాలక పార్టీ ఆమోదించిందా అని నిలదీశారు. ప్రతిపక్ష నాయకుడితో సహా ప్రతిపక్ష ఎంపీలకు మాట్లాడే అవకాశం ఇవ్వలేదని మండిపడ్డారు.

### ప్రతిపక్ష నాయకుడిని మాట్లాడటానికి అనుమతించాలి

లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీని పార్లమెంటులో మాట్లాడటానికి అనుమతించాలని కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్ కోరారు. రాష్ట్రపతి ప్రసంగం సందర్భంగా ఆయన వ్యాఖ్యలపై లేవనెత్తిన అభ్యంతరాలు ఒక పెద్ద పార్లమెంటరీ సమస్యను సృష్టించాయని పేర్కొన్నారు. ప్రతిపక్ష నాయకుడు ఇప్పటికే ప్రజలకు అందుబాటులో ఉన్న విషయాలనే ఉటంకిస్తున్నారని థరూర్ అన్నారు. "ప్రతిపక్ష నాయకుడిని మాట్లాడటానికి అనుమతించాలి. ఆయన ఇప్పటికే ఒకపత్రికలో ప్రచురితమైన విషయాన్ని ఉటంకిస్తున్నారు.అది ఇకపై అప్రచురితమైన విషయం కాదు. ఆయన కేవలం తన అభిప్రాయాన్ని చెప్పి, ఆ తర్వాత రాష్ట్రపతి ప్రసంగంలోని ఇతరఅంశాల గురించి మాట్లాడాలనుకున్నారు. ఇంతపెద్ద అభ్యంతరం చెప్పి, ఆయనను మాట్లాడకుండా అడ్డుకోవడం ద్వారా, ఒక పెద్ద సమస్యను సృష్టించారు," అని ఆయన అన్నారు.



# చమురు కొనుగోళ్లపై భారత్‌దే తుది నిర్ణయం
## అమెరికాతో ఒప్పందంపై రష్యా స్పందన

**మాస్కో, ఫిబ్రవరి 5:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, భారత్ ప్రధానమంత్రి నరేంద్రమోడీల మధ్య కుదిరిన చరిత్రాత్మక వాణిజ్య ఒప్పందం నేపథ్యంలో రష్యా నుంచి చమురు కొనుగోళ్లపై వస్తున్న ఊహాగానాలకు మాస్కో తెరదించింది. భారత్ తన శక్తి అవసరాల కోసం ఎవరి దగ్గరైనా చమురుకొనుగోలు చేసుకునే పూర్తి స్వేచ్ఛ ఉందని, ఈవిషయంలో తాము ఎటువంటి ఆందోళన చెందడం లేదని రష్యా స్పష్టం చేసింది.

**'ఇందులో కొత్తేమీ లేదు' : రష్యా స్పందన**

రష్యాకు భారత్ ఒక వ్యూహాత్మక భాగస్వామి అని, ఇంధన రంగంలో తమ మధ్య ఉన్న బంధం ఇరు దేశాలకు ప్రయోజనకరమని రష్యా విదేశాంగశాఖ పేర్కొంది. క్రెమ్లిన్ ప్రతినిధి డిమిత్రి పెస్కోవ్ మాట్లాడుతూ 'భారత్ ఎప్పుడూ రష్యా నుంచే చమురు కొనడంలేదు. ఇతర దేశాల నుంచి కూడా కొనుగోలు చేస్తోంది. మార్కెట్ అవసరాలకు అనుగుణంగా సరఫరా దారులను మార్చుకోవడంలో భారత్‌కు పూర్తి సార్వభౌమ అధికారం ఉంది' అని వ్యాఖ్యానించారు.

**ట్రంప్ క్లెయిమ్..మోడీ మౌనం**

ఇటీవల వాషింగ్టన్‌లో జరిగిన భేటీ తర్వాత ట్రంప్ ఒక సంచలన ప్రకటన చేశారు. అమెరికాతో కుదిరిన డీల్‌లో భాగంగా రష్యా నుంచి చమురు కొనుగోళ్లను భారత్ నిలిపివేస్తుందని దానికి బదులుగా అమెరికా లేదా వెనిజులా నుంచి చమురు తీసుకుంటుందని ఆయన పేర్కొన్నారు. అయితే ప్రధాని మోడీ తన ప్రకటనలో కేవలం సుంకాల తగ్గింపు గురించి మాత్రే ప్రస్తావించారు. కానీ రష్యా చమురు కొనుగోలు నిలిపివేతపై ఎక్కడా పెదవి విప్పలేదు. కానీ దీనిపై రష్యా స్పందించి భారత్ తమ చమురు కొనుగోలు చేయమని ఎక్కడా చెప్పలేదని వివరించింది. అలాగే రష్యా–భారత్ మధ్య ఉన్న ఇంధన భాగస్వా మ్యం అంతర్జాతీయ మార్కెట్ స్థిరత్వానికి అవసరమని మాస్కో నొక్కి చెప్పింది.

**రష్యా చమురుపై భారత్ ఎంతగా ఆధారపడింది?**

2021 వరకు భారత్ దిగుమతి చేసుకునే చమురులో రష్యా వాటా కేవలం 0.2 శాతం మాత్రే ఉండేది. కానీ, 2022 ఉక్రెయిన్ యుద్ధం తర్వాత రాయితీ ధరకు రష్యా చమురు లభించడంతో భారత్ తన కొనుగోళ్లను భారీగా పెంచింది. భారత్ దిగుమతి చేసుకునే మొత్తం చమురులో సుమారు మూడోవంతు అంటే 35 శాతం రష్యా నుంచే వస్తోంది. ప్రతిరోజూ సుమారు 1.3నుంచి 1.5 మిలియన్ బ్యారెళ్ల రష్యా చమురు భారత రిఫైనరీలకు చేరుతోంది.

### రాజకీయ పార్టీల ఉచిత హామీలపై పిల్
# అత్యంత ప్రాముఖ్యతతో విచారిస్తాం




త్రిసభ్య ధర్మాసనం విచారిస్తుందని సుప్రీంకోర్టు స్పష్టీకరణ

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5:** ఎన్నికలకు ముందు రాజకీయ పార్టీలు ఉచితాలను పంపిణీ చేయడాన్ని సవాలు చేస్తూ దాఖలు చేసిన పిటిషన్లను 'అత్యంత ప్రాముఖ్యత' కలిగినవిగా సుప్రీంకోర్టు గురువారం పేర్కొంది. 'ఇది అత్యంత ముఖ్యమైనది. ప్రజా ప్రయోజనం దృష్ట్యా దీనిని ముగ్గురు న్యాయ మూర్తుల ధర్మాసనం విచారించాలి' అని భారత ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్ అధ్యక్షత వహించిన ఇద్దరు న్యాయమూర్తుల ధర్మాసనం పేర్కొంది. ఫ్రీబీ సంస్కృతిని సవాలు చేస్తూ అడ్వకేట్ అశ్విని ఉపాధ్యాయ్ దాఖలు చేసిన పిటిషన్‌ను కోర్టు దృష్టికి తీసుకువెళ్లి, ఈ విషయాన్ని మరింత ఆలస్యం చేయకుండా కోర్టును కోరారు. 'ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలువస్తున్నాయి సూర్యుడు, చంద్రుడుమాత్రమే వాగ్దానం చేయబడటానికి మిగిలి ఉన్నారు' అని పిటిషనర్ తరఫు న్యాయ వాది ఎత్తిచూపారు. 'ఇవి(ఉచితాలు) అవినీతి పద్ధతులు'అని ఆయనపేర్కొన్నారు. మార్చిలో విచారిస్తామని సిజెఐ జస్టిస్ సూర్యకాంత్ తెలిపారు.

# ‘భారత్ టాక్సీ’ సర్వీసులు మొదలు

## ఓలా, ఉబెర్ బాదుడుకు బ్రేకులు పడినట్లేనా?
## న్యూఢిల్లీలో యాప్‌ను ప్రారంభించిన అమిత్ షా





**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5:** దేశీయ టాక్సీ సేవల రంగంలో ఒక కొత్త అధ్యాయం మొదలైంది. ఓలా, ఉబర్ వంటి ప్రైవేట్ సంస్థల ఆధిపత్యానికి చెక్ పెడుతూ కేంద్ర ప్రభుత్వం మద్దతుతో రూపొందించిన 'భారత్ టాక్సీ' సేవలు గురువారం అధికారికంగా ప్రారంభమయ్యాయి. న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో కేంద్రహోం మంత్రి అమిత్‌షా ఈ వినూత్న యాప్‌ను లాంచ్ చేశారు. 'సహకార్ సే సమృద్ధి' అనే నినాదంతో డ్రైవర్లే యజమానులుగా సాగే ఈ సరికొత్త ప్రయాణం ప్రయాణికులకు కూడా ఊరటనివ్వ నుంది.

**డ్రైవరే యజమాని..** 'భారత్ టాక్సీ' అనేది కేవలం ఒక యాప్ మాత్రమే కాదు ఇది 'సహకార టాక్సీ కో ఆపరేటివ్ లిమిటెడ్' ద్వారా నడిచే ఒక సహకార వ్యవస్థ. అమూల్ విజయ గాథను స్ఫూర్తిగా తీసు కుని ఐఎఫ్‌ఎఫ్‌సిఒ, నాఫెడ్ వంటి దిగ్గజ సహ కార సంస్థల భాగస్వామ్యంతో దీనిని రూపొం దించారు. ఈ ప్లాట్‌ఫామ్‌లో చేరే ప్రతి డ్రైవర్‌ను 'సారథి' అని పిలుస్తారు. ప్రతి సారథికి ఈ సహకార సంస్థలో ఐదు షేర్లు ఉంటాయి. అంటే డ్రైవర్లు కేవలం పని చేసేవారే కాదు.. సంస్థలో భాగస్వాములు కూడా.

**జీరో కమీషన్.. ఫిక్స్‌డ్ ఫీజు:** ప్రస్తుతం ఓలా, ఉబర్ వంటి సంస్థలు డ్రైవర్ల సంపాదనలో 20 నుంచి 30శాతం వరకు కమీషన్ రూపంలో తీసుకుంటున్నాయి. కానీ 'భారత్ టాక్సీ'లో ఎలాంటి కమీషన్‌ఉండదు. డ్రైవర్లు యాప్‌ను వాడుకున్నందుకు రోజుకు కేవలం 30 రూపాయల నామినల్ ఫీజు చెల్లిస్తే సరిపోతుంది. మిగిలిన మొత్తం డ్రైవర్ జేబుకే వెళ్తుంది. దీనివల్ల డ్రైవర్ల ఆదాయం పెరగడమే కాకుండా ప్రయాణికులకు కూడా సాధారణ ధరలకే 30 శాతం తక్కువకే రైడ్స్ లభించే అవకాశం ఉంటుంది.

**ప్రయాణికుల భద్రతకు పెద్దపీట:** ప్రయాణికుల భద్రత కోసం భారత్ టాక్సీ ప్రత్యేక చర్యలు తీసుకుంది. డ్రైవర్లు అందరినీ ఢిల్లీ పోలీసుల ద్వారా క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాతే విధుల్లోకి తీసుకుంటారు. రైల్వే స్టేషన్లు, విమానాశ్రయాల్లో ఢిల్లీ పోలీసుల సహకారంతో మొత్తంగా 35 ప్రత్యేక హెల్ప్‌డెస్క్‌లను ఏర్పాటుచేశారు. ఎమర్జెన్సీ అలర్ట్స్, లైవ్ రైడ్ ట్రాకింగ్ వంటి ఫీచర్లు కూడా యాప్‌లో అందుబాటులో ఉన్నాయి.


**పైలట్ ప్రాజెక్టు సక్సెస్ కావడంతో..** గత డిసెంబరు నుంచి ఢిల్లీ, గుజరాత్‌లో జరిగిన ప్రయోగాత్మక పరిశీలనలో ఈ యాప్ అద్భుతమైన ఫలితాలను సాధించింది. రోజుకు సగటున 10,000 రైడ్స్‌ను పూర్తి చేస్తూ సుమారు 3 లక్షల మంది డ్రైవర్లు ఇప్పటికే ఈ ప్లాట్‌ఫామ్‌లో చేరారు. రాబోయే రెండేళ్లలో దేశవ్యాప్తంగా అన్ని పట్టణాలకు ఈ సేవలను విస్తరించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. అయితే ఈ భారత్ ట్యాక్సీతో ఉబర్, ఓటా వంటి సంస్థలకు బ్రేక్ పడే అవకాశం ఎక్కువగా ఉందని నిపుణులు సూచిస్తున్నారు.

# తగ్గిన పసిడి, వెండి ధరలు

**ముంబై, ఫిబ్రవరి 5:** రెండు రోజుల పెరుగుదల తర్వాత గురువారం బంగారం ధరలు స్వల్పంగా తగ్గాయి, అయితే వెండి ధర 8 శాతానికి పైగా పదునైన పతనాన్ని నమోదు చేసింది. ఉదయం 10.25 గంటల ప్రాంతంలో ఇంట్రాడే ట్రేడింగ్‌లో ఎంసిఎక్స్ ఫిబ్రవరి గోల్డ్ ఫ్యూచర్స్ 0.98 శాతం తగ్గి 10 గ్రాములకు రూ. 1,51,552కి చేరుకుంది. అదే సమయంలో, ఎంసిఎక్స్ మార్చి సిల్వర్ ఫ్యూచర్స్ 8.39 శాతం పడిపోయి కిలోకు రూ.2,46,283కి చేరింది. ఉదయం ప్రారంభ ట్రేడింగ్‌లో బంగారం, వెండి ధరలు సుమారు 6 శాతం పెరిగినప్పటికీ, ఆ స్థాయిలను నిలబెట్టుకోవడంలో విఫలమయ్యాయి.. కొత్త ఫెడ్ ఛైర్మన్‌గా కెవిన్ వార్ష్ నామినేషన్‌ను మార్కెట్లు చాలా వరకు స్వీకరించడంతో, వారం ప్రారంభంలో బంగారం, వెండి ధరలలో పతనం అదుపులోకి వచ్చిందని విశ్లేషకులు తెలిపారు. అమెరికా బలగాలు ఇరాన్ డ్రోన్‌ను కూల్చివేయడంతో ఉద్రిక్తతలు పెరిగినప్పటికీ సురక్షిత పెట్టుబడుల కొనుగోళ్లు ఇంకా కొనసాగుతున్నాయి.

# బొగ్గు గనిలో పేలుడు: 16 మంది దుర్మరణం

## మేఘాలయలో దుర్ఘటన



**షిల్లాంగ్, ఫిబ్రవరి 5:** మేఘాలయలో ఓ బొగ్గు గనిలో భారీ పేలుడు సంభవించింది. ఈ ఘటనలో 16మంది కార్మికులు మృతి చెందారు. శిథిలాల కింద మరికొంత మంది కార్మికులు చిక్కుకుని ఉన్నట్లు అధికారులు అనుమానిస్తున్నారు. కార్మికుల కోసం రెస్క్యూ బృందం సహాయక చర్యలు చేపడుతోంది. అధికార వర్గాల సమాచారం ప్రకారం, మేఘాలయలోని తూర్పు జైంటియా హిల్స్ జిల్లాలోని థాంగ్స్కు ప్రాంతంలో అనుమానిత అక్రమ బొగ్గు గనిలో భారీ పేలుడు జరిగింది. అప్రమత్తమైన అధికారులు, పోలీసులు రంగంలోకి దిగి సహాయక చర్యలు చేపట్టారు. 16 మంది కార్మికుల మృతదేహాలను రెస్క్యూ బృందాలు వెలికితీశాయని తూర్పు జైంటియా హిల్స్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ వికాష్ కుమార్ తెలిపారు. చిక్కుకుపోయిన కార్మికుల కోసం రెస్క్యూ ఆపరేషన్ ఇంకా కొనసాగుతోందన్నారు. గని లోపల బొగ్గు తవ్వకాల సమయంలో పేలుడు సంభవించిందని అనుమానిస్తున్నారు, దీని ఫలితంగా అనేక మంది కార్మికులు భూగర్భంలో చిక్కుకున్నట్లు కూలిపోయింది. పేలుడుకు ఖచ్చితమైన కారణం ఇంకా నిర్ధారించబడలేదు, కాగా ఈ సంఘటన నుండి ఒక కార్మికుడు గాయాలతో బయటపడ్డాడు. స్థానిక పోలీసులకు, అధికారులకు సహాయక చర్యల్లో సహాయం చేయడానికి జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం (ఎన్‌డిఆర్‌ఎఫ్), రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన దళం (ఎస్‌డిఆర్‌ఎఫ్) బృందాలను ఆ ప్రాంతానికి తరలించినట్లు కుమార్ చెప్పారు. ఘటనపై ఉన్నతస్థాయి దర్యాప్తుకు మేఘాలయ ప్రభుత్వం ఆదేశించింది.

# రేపు మలేసియాకు ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5:** భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈనెల 7, 8 తేదీల్లో రెండు రోజుల పాటు మలేషియాలో పర్యటించనున్నారు. వాణిజ్యం, శక్తి, సముద్ర భద్రత, పెట్టుబడులు తదితర అంశాలపై ఆ దేశంతో ద్వైపాక్షిక ఒప్పందాలు కుదుర్చుకుంటారు. మలేషియా ప్రధాని అన్వర్ ఇబ్రహీంతో ద్వైపాక్షిక చర్చలు జరుపుతారు. అక్కడ నివసిస్తున్న భారతీయులు, వాణిజ్య, వ్యాపారవేత్తలతో సమావేశమవుతారని అధికార వర్గాలు వెల్లడించాయి. కాగా, ప్రధాని మోడీ మలేషియాను సందర్శించడం ఇది మూడోసారి.

### 'రాజస్థాన్‌లో హనీమూన్ హత్య' తరహా ఘటన
# భర్తను వాకింగ్‌కు తీసుకెళ్లి ప్రియుడితో చంపించిన భార్య



**షిల్లాంగ్, ఫిబ్రవరి 5:** పెళ్లయిన మూడు నెలలకే భర్తను హత్య చేయించిందో యువతి. వాకింగ్‌కు వెళదామని తీసుకెళ్లి ప్రియుడితో కొట్టి చంపించింది. ఆపై రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించే ప్రయత్నం చేసింది. మేఘాలయ 'హనమూన్ హత్య'ను గుర్తుచేస్తున్న ఈ దారుణ ఘటన రాజస్థాన్‌లో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రాజస్థాన్‌లోని శ్రీగంగానగర్‌కు చెందిన ఆశిష్‌కు మూడు నెలల కిందట అదే ప్రాంతానికి చెందిన అంజూతో వివాహమైంది. అయితే కొన్ని రోజులకే వీరి మధ్య మనస్పర్థలు రావడంతో అంజూ పుట్టింటికి చేరుకుంది. ఆ తర్వాత పెద్దల సమక్షంలో సమస్య పరిష్కారమవడంతో మళ్లీ అత్తింటికి చేరుకుంది. జనవరి 30న రాత్రి 9 గంటల సమయంలో వీరిద్దరూ రోడ్డుపై అపస్మారక స్థితిలో పడి ఉండగా అటుగా వెళుతున్న కొందరు స్థానిక ఆసుపత్రికి తరలించారు. అయితే అప్పటికే ఆశిష్ ప్రాణాలు కోల్పోయినట్లు వైద్యులు ధృవీకరించారు. ఈ సమాచారం తెలుసుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు. గుర్తు తెలియని వాహనం తమను ఢీకొట్టిందని, ఆ తర్వాత అందులో నుంచి కొందరు వ్యక్తులు దిగి తనను బెదిరించి నగలు దోచెకెళ్లినట్లు అంజూ విచారణలో పేర్కొంది. అయితే ఆమె చెప్పిన సమాధానానికి, ఘటనా స్థలంలోని పరిస్థితులకు పొంతన లేకపోవడంతో పోలీసులకు అనుమానం వచ్చింది. అంతేగాక, అంజూకు ఎలాంటి గాయాలు కాకపోవడం, ఆశిష్ ఒంటిపై గాయాలు ఉండటంతో పోలీసులు ఆమెను గట్టిగా విచారించారు. దీంతో అసలు విషయం వెలుగులోకి వచ్చింది. అంజూ పెళ్లికి ముందు తన ఇంటి సమీపంలో నివసించే సంజూని ప్రేమించినట్లు పోలీసులు దర్యాప్తులో గుర్తించారు. వివాహం తర్వాత కూడా అతడితో ఫోన్‌లో టచ్‌లో ఉన్నట్లు తెలిపారు. పుట్టింటికి వెళ్లిన సమయంలో బాయ్‌ఫ్రెండ్‌ను కలిసిన ఆమె భర్త హత్యకు కుట్ర పన్నినట్లు పేర్కొన్నారు. ఘటన జరిగిన రాత్రి ఆశిష్‌ను తీసుకుని అంజూ నిర్మానుష్య రహదారిపై వాకింగ్‌కు వెళ్లిందని అప్పటికే అక్కడ సంజూ తన స్నేహితులతో కలిసి మాటు వేసినట్లు తెలిపారు. వారంతా ఆశిష్‌పై దాడి చేసి చంపినట్లు పోలీసులు వెల్లడించారు. ఆ తర్వాత అంజూ ఈ ఘటనను రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించే ప్రయత్నం చేసినట్లు తెలిపారు. ఈ ఘటనలో పోలీసులు నిందితులను అరెస్టు చేశారు.

# సంక్షిప్తంగా..

## ఐదు తేజస్ మార్క్1-ఎ యుద్ధ విమానాలు సిద్ధం



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5:** మిలిటరీ విమానాల ఉత్పత్తి సంస్థ హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ గురువారం కీలక ప్రకటన చేసింది. అయిదు తేజస్ మార్క్ 1-ఎ ఫైటర్ విమానాలు సంపూర్ణంగా సిద్ధంగా ఉన్నట్లు పేర్కొంది. భారతీయ వైమానికదళం కోసం ఈ యుద్ధ విమానాలను ఉత్పత్తి చేశారు. అయితే ఫ్యాక్టరీలో మరో 9 విమానాలు సిద్ధంగా ఉన్నాయని, అమెరికా జనరల్ ఎలక్ట్రిక్ సంస్థ సరఫరా చేసే ఇంజిన్ల కోసం ఎదురుచూస్తున్నట్లు హెచ్‌ఎల్ తన ప్రకటనచెప్పింది. డెలివరీకోసం అయిదు విమానాలు సిద్ధం అయ్యాయని, ఒప్పందం ప్రకారం ఆ విమానాలను రూపొందించామని, అదనంగా 9 విమానాలను, అమెరికా ఇంజిన్ల కోసం ఎదురుచూస్తున్న బెంగళూరుకు చెందిన హిందుస్థాన్ ఏరోనాటిక్స్ కంపెనీ వెల్లడించింది.

## పుచ్చకాయల వాహనంలో పేలుడు పదార్థాలు



**తిరువనంతపురం, ఫిబ్రవరి 5:** పుచ్చకాయల లోడ్‌తో వెళుతున్న మినీ లారీలో పేలుడు పదార్థాలు ఉన్నట్లు పోలీసులకు సమాచారం అందింది. దీంతో ఆ వాహనాన్ని అడ్డుకుని తనిఖీ చేశారు. పుచ్చకాయలను తొలగించారు. వాటికింద దాచిన బాక్సుల్లో భారీగా పేలుడుపదార్థాలు ఉన్నట్లు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. కేరళలోని పాలక్కాడ్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. తమిళనాడుకు చెందిన మినీ లారీలో పుచ్చకాయలమాటున పేలుడు పదార్థాలు రవాణా చేస్తున్నట్లు కేరళ పోలీసులకు సమాచారం అందింది. కాగా ఫిబ్రవరి 3న రాత్రి 9 గంటల సమయంలో వాలాయర్, వడక్కెంచేరి జాతీయ రహదారిలోని పాలక్కాడ్ ప్రభుత్వమెడికల్ కాలేజీసమీపంలో ఆ మినీలారీని పోలీసులు అడ్డుకున్నారు. పుచ్చకాయలను బయటకు తీసి వందకు పైగా పెట్టెల్లో పేలుడు పదార్థాలు ఉండటం చూసి పోలీసులు అవాక్కయ్యారు. లక్షల విలువైన 4,000 జిలెటిన్ స్టిక్స్, 17 డిటోనేటర్లను స్వాధీనం చేసుకున్నారు.

## మధ్యప్రదేశ్ ఆసుపత్రిలో కాల్పులు: నర్సు దారుణ హత్య



**భోపాల్, ఫిబ్రవరి 5:** ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేసే నర్సును ఒక వ్యక్తి హత్య చేశాడు. గన్‌తో ఆమెపై కాల్పులు జరిపాడు. ఆ తర్వాత అక్కడి నుంచి పారిపోయాడు. నర్సు హత్యపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. మధ్యప్రదేశ్‌లోని సాగర్‌జిల్లాలో ఈ సంఘటన జరిగింది. షాగఢ్ ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో 25ఏళ్ల దీప్‌శిఖా చదర్ స్టాఫ్ నర్సుగా పనిచేస్తున్నది. నైట్ డ్యూటీకి ఆసుపత్రికి చేరుకున్న నర్సు దీప్‌శిఖా ప్రధాన ద్వారం వద్ద ఉండగా గుర్తుతెలియని వ్యక్తి ఆమెపై దాడి చేశాడు. నర్సును కిందకు తోసి గన్‌తో మూడురౌండ్ల కాల్పులు జరిపి పారిపోయాడు. రక్తపు మడుగులో ఉన్న ఆమె అక్కడికక్కడే మరణించింది. ఇది చూసి స్థానికులు భయాందోళనలకు గురయ్యారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు ఆసుపత్రికి చేరుకుని ఫోరెన్సిక్ బృందాన్ని రప్పించి ఆధారాలు సేకరించారు. నర్సు మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం తరలించారు.

## వందేళ్ల వృద్ధుడికి హత్య కేసు నుంచి విముక్తి

**అలహాబాద్, ఫిబ్రవరి 5:** ఉత్తరప్రదేశ్‌లో 100 సంవత్సరాల వృద్ధుడికి దాదాపు నాలుగున్నర దశాబ్దాల తర్వాత న్యాయం దక్కింది. 1982 నాటి హత్య కేసులో ఈ వృద్ధుడిని అలహాబాద్ హైకోర్టు నిర్దోషిగా తీర్పు చెప్పింది. నాడు ఒక భూవివాదం గొడవ ఒకరి హత్యకు దారితీసింది. ఉత్తర్‌ప్రదేశ్‌లోని హమీన్‌పూర్‌లో 1982లో జరిగిన ఈ హత్య ఘటనలో మైకు అనే వ్యక్తి ప్రధాన నిందితుడు కాగా, ధనీరామ్, సత్తిదిన్ ప్రేరేపించినట్లు అభియోగాలు నమోదయ్యాయి. ఈ కేసును విచారించిన హమీన్‌పూర్ సెషన్స్ కోర్టు 1984లో ధనీరామ్, సత్తిదిన్‌కు జీవిత ఖైదు శిక్ష విధించింది. సెషన్స్ కోర్టు తీర్పుపై 40 ఏళ్ల క్రితం వారు అలహాబాద్ హైకోర్టును ఆశ్రయించారు. అప్పటి నుంచి ఆ పిటిషన్ పెండింగ్‌లో ఉంది. పిటిషన్ విచారణ దశలో ఉండగా, వారు బెయిల్ కోసం దరఖాస్తు చేసుకోవడంతో మంజూరైంది. ఈ కేసులో ప్రధాన నిందితుడు మైకు అరెస్టు కాలేదు. ఈ కేసును హైకోర్టు తాజాగా విచారణ జరిపింది. ప్రధాన నిందితుడు మైకును అరెస్టు చేయకపోవడాన్ని ప్రశ్నించింది. అనంతరం ధనీరామ్ అప్పీలుపై నిర్ణయంలో జాప్యం, ప్రాసిక్యూషన్‌లో లోపాలను ఎత్తి చూపిన న్యాయస్థానం అతడిని నిర్దోషిగా తేల్చింది. అతడి వయస్సును కూడా పరిగణనలోకి తీసుకుని నిర్దోషిగా తేల్చింది.



## తార్నాక ఆర్టిసి ఆస్పత్రికి ఎన్ఎబిహెచ్ ఎంట్రీలెవెల్ గుర్తింపు

### వైద్యసేవా ప్రమాణాల మెరుగుదలకు మరింత కృషి: సంస్థ ఎండి నాగిరెడ్డి

**హైదరాబాద్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:** తార్నాకలో ఉన్న ఆర్టిసి ఆస్పత్రి నేషనల్ అక్రిడిటేషన్ బోర్డ్ ఫర్ హాస్పిటల్స్ అండ్ హెల్త్‌కేర్ ప్రొవైడర్స్ (ఎన్ఎబిహెచ్) గుర్తింపు పొందింది. నాణ్యమైన వైద్య సేవలు, రోగి ఆరోగ్య భద్రతను నిర్ధారించే దిశగా ఆసుపత్రి చేస్తున్న నిరంతర కృషికి ఇదొక మైలురాయిగా నిలువనుంది. గత కొన్ని సంవత్సరాలుగా ఆసుపత్రిలో మెరుగైన మౌలిక సదుపాయాలు, వైద్య సేవల బలోపేతం, సేవా ప్రమాణాల మెరుగుదల కోసం కృషి చేస్తోంది. అధునాతన ఆత్యవసర, క్రిటికల్ కేర్ సేవలు, మాడ్యులర్ సూపర్ స్పెషాలిటీ ఆపరేషన్ థియేటర్లు, పూర్తిస్థాయి క్యాథ్ ల్యాబ్ ఏర్పాటు చేసి వివిధ రకాల చికిత్స సేవల్ని అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ సదుపాయాలు రోగులకు సమయానుకూలంగా, సురక్షితంగా ప్రత్యేక వైద్య సేవలను అందించడానికి సహాయపడుతున్నాయి. ఆసుపత్రి విద్యా, శిక్షణ కార్యక్రమాలు కూడా విస్తరించింది. 100 సీట్ల బీఎస్సీ నర్సింగ్ కళాశాల, వృత్తి విద్యా కళాశాల, శస్త్రచికిత్స, ఆర్థోపెడిక్స్, జనరల్ మెడిసిన్‌లో డీఎన్‌బీ పీజీ కార్యక్రమాలు ప్రారంభించబడ్డాయి. ఆర్టిసి ఉద్యోగులతోపాటు వారి కుటుంబ సభ్యులకు అత్యుత్తమ నాణ్యతతో కూడిన సురక్షిత వైద్య సేవలను అందించేందుకు ఆసుపత్రి నిరంతర కృషి చేస్తోంది. వైద్యుల సమిష్టి కృషి, పట్టుదల, అత్యుత్తమైన ఆరోగ్య సేవల్ని అందించాలనే అంకితభావమే ఈ విజయానికి సంకేతమని ఆర్టిసి ఎండి నాగిరెడ్డి అని కొనియాడారు. టీజీఎస్ఆర్టీసీ ఉద్యోగులకు, అలాగే వారి కుటుంబ సభ్యులకు మరింత మెరుగైన వైద్య సేవల్ని కొనసాగించాలని సూచించారు. ఎంతో ప్రతిష్టాత్మకమైన ఎన్ఎబిహెచ్ సర్టిఫికేషన్ పొందడం చాలా సంతోషంగా ఉందని, ఇది అందరి కృషితోనే సాధ్యమైందని తార్నాక ఆస్పత్రి మెడికల్ సూపరింటెండెంట్ శ్రీమతి శైలజామూర్తి పేర్కొన్నారు. మెరుగైన వైద్య సేవలు, నాణ్యత ప్రమాణాలకు ఇది ఒక గుర్తింపు అని పేర్కొన్నారు. ఎంట్రీ లెవల్ సర్టిఫికేషన్ విశ్వసనీయతను పెంచుతుందని, అంత రత్త ప్రక్రియలను బలోపేతం చేయాలన్నారు. తార్నాక ఆర్టిసి ఆసుపత్రికి ఎన్ఎబిహెచ్ గుర్తింపు వచ్చిన నేపథ్యంలో ఆసుపత్రి సూపరింటెండెంట్, చీఫ్ మెడికల్ ఆఫీసర్ అయిన డాక్టర్ శైలజ మూర్తి, హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్ డాక్టర్ పి శ్రీనివాస్ ఇతర వైద్య బృందాన్ని ఆర్టిసి వైస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ వై.నాగిరెడ్డి అభినందించారు.

## దేశంలోనే తొలిసారిగా ఫిష్ వ్యాక్సిన్

### ఒడిశాలో కొనసాగుతున్న పరిశోధనలు

### అక్కడ పర్యటిస్తున్న తెలంగాణ ప్రతినిధి బృందం

**హైదరాబాద్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:** దేశంలోనే తొలిసారిగా చేపల వ్యాక్సిన్‌ను అభివృద్ధి చేసేందుకు పరిశోధనలు జరుగుతున్నాయని ఐసీఏఆర్ సిఫా (ఐసీఏఆర్..సీఐఎఫ్ఏ) డైరెక్టర్ ప్రమోద్ కుమార్ సాహు వెల్లడించారు. ఒడిషా రాష్ట్ర పర్యటనలో భాగంగా తెలంగాణ మత్స్యశాఖ, ఎఫ్ఐబీ ప్రతినిధుల బృందం భువనేశ్వర్‌లోని సెంట్రల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫ్రెష్ వాటర్ అక్వాకల్చర్ (సీఐఎఫ్ఏ)ను గురువారం సందర్శించింది. ఈ సందర్భంగా డైరెక్టర్ సాహు, సీనియర్ శాస్త్రవేత్తలు సంస్థ సాధించిన ప్రగతిని తెలంగాణ బృందానికి వివరించారు. చేపల పెరుగుదలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు ఆర్ఎఫ్ఐడీ ట్యాగింగ్ విధానాన్ని అమలు చేస్తున్నామన్నారు. దాదాపు 400 ఎకరాల్లో విస్తరించి ఉన్న ఈ సంస్థలో 7 రకాల ఆహారపు చేపలు, 7 రకాల అలంకరణ చేపలపై పరిశోధనలు జరుగుతున్నాయని వివరించారు. కాగా.. కేంద్ర మత్స్య శాఖ సిఫాను ఫ్రెష్ వాటర్ అక్వాకల్చర్ స్పీషియస్ న్యూక్లియస్ బ్రీడింగ్ సెంటర్‌గా గుర్తించింది. ముఖ్యంగా రోహు, కాట్లా, కొర్రమీను, జీఐ స్కాంపి రకాల చేపలపై ప్రత్యేక దృష్టి సారించారు. తెలుగు రాష్ట్రాల్లో మంచి ఆదరణ ఉన్న కొర్రమీను చేపపై జరుగుతున్న పరిశోధనలను డైరెక్టర్ ప్రత్యేకంగా ప్రస్తావించారు. ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన ద్వారా కేంద్ర ప్రభుత్వం ఈ పరిశోధనలకు ఆర్థిక చేయూతనిస్తోందని వివరించారు.

## పదోన్నతుల కోసం ఎంపిడిఓల ఎదురుచూపులు

### యేడాది క్రితమే సాధారణ పరిపాలన శాఖకు ఫైల్

### పంచాయతీ ఎన్నికలు ముగిసిన నేపథ్యంలో ఫోకస్

**హైదరాబాద్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:** చాలాకాలంగా పదోన్నతుల కోసం ఎదురు చూస్తున్న మండల ప్రజాపరిషత్ అభివృద్ధి అధికారి(ఎంపీడీవో)ల ఎదురుచూపులు ఫలించడం లేదు. ఎంపీడీవోలకు పదోన్నతులు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు మొదలుపెడుతుందే కాని ముగించడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా 48 మంది సీనియర్ ఎంపీడీఓల జాబితాను పంచాయతీరాజ్‌శాఖ సిద్ధం చేసింది. పదోన్నతులకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన వెంటనే ఆ 48మంది ఎంపీడీవోలకు డిప్యూటీ సీఈఓలుగా పదోన్నతి రావాల్సి ఉంది. అదే విధంగా 10 మంది డిప్యూటీ సీఈవోలకు సీఈవోలుగా పదోన్నతి కల్పించాల్సి ఉంది. అయితే గత కొంత కాలంగా పదోన్నతుల కోసం ఎంపీడీవోలు ఎదురు చూడాల్సి వస్తోంది. 2019 నుంచి 2022 వరకు ఎంపీడీవోలకు పదోన్నతుల ప్రక్రియ కొనసాగింది. ఆ తర్వాత నుంచి ప్రమోషన్స్ ఊసేలేకుండా పోయిందని ఎంపీడీవోలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రమోషన్స్ కు సంబంధించిన ఫైల్‌లో కదలిక వచ్చింది. ప్రభుత్వ ఆదేశాలమేరకు ఉద్యోగుల వివరాలను పంచాయతీరాజ్‌శాఖ సిద్ధం చేసి నివేదికను సమర్పించింది. పంచాయతీరాజ్‌శాఖలో పనిచేస్తున్న ఎంపీడీఓల వివరాలను ప్రభుత్వానికి ఆ శాఖ అధికారులు అందజేశారు. ఆ సీనియర్ అధికారుల జాబితాను అందజేసి ఏడాది పూర్తవుతున్నా ఎలాంటిసానుకూల నిర్ణయం వెలువడడం లేదని ఎంపీడీవోలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

# 17,18 తేదీల్లో హైదరాబాద్‌లో బయో-ఆసియా సదస్సు

### ప్రారంభించనున్న సిఎం రేవంత్‌రెడ్డి, మంత్రి శ్రీధర్‌బాబు

### లైఫ్ సైన్సెస్, హెల్త్ టెక్నాలజీ, టెక్‌బయోపై నిపుణల చర్చలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 5:** ఆసియా ఖండంలోనే అత్యంత కీలకమైన లైఫ్ సైన్సెస్ అండ్ హెల్త్ టెక్నాలజీకి సంబంధించిన బయో-ఏసియా 2026 సదస్సు హైదరాబాద్‌లో జరగనుంది. ఈ బయో ఏసియా 23వ ఎడిషన్, రెండు రోజుల కార్యక్రమం ఫిబ్రవరి 17,18వ తేదీల్లో హైదరాబాద్‌లో జరగనున్నది. ప్రపంచవ్యాప్తంగా బయోటెక్నాలజీ, ఔషధాలు, హెల్త్ రంగాలకు చెందిన నిపుణులు, ప్రముఖులు ఈ సదస్సులో పాల్గొననున్నారు. ఈ బయో ఆసియా సదస్సును తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు, మంత్రి శ్రీధర్‌బాబుతో సంయుక్తంగా కలిసి ప్రారంభించనున్నారు.

'టెక్‌బయో అన్‌లీష్డ్: ఏఐ, ఆటోమేషన్ బయాలజీ రివల్యూషన్' అనే థీమ్ మీద సదస్సు జరగనున్నది. ఆధునిక సాంకేతికత వ్యవస్థ హెల్త్ ఇండస్ట్రీలో ఎటువంటి మార్పులు తీసుకువస్తుందనే అంశంపై కీలక చర్చలు ఈ సదస్సులో జరగనున్నాయి. అమ్జెన్, సానోఫీ, ఎలీ లిల్లీ, మిల్టెనీ బయోటెక్ వంటి ప్రముఖ అంతర్జాతీయ సంస్థల ప్రతినిధులు ఈ సదస్సులో కీలక ప్రసంగం చేయనున్నారు.

బయో టెక్నాలజీ, ఔషధాలు, ఆరోగ్య సేవలు, మెడికల్ టెక్నాలజీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ) వంటి రంగాల మీద కీలకోపన్యాసం చేయనున్నారు. ఈ సదస్సులో అమెరికాలోని యూనివర్సిటీ ఆఫ్ పెన్సిల్వేనియాకు చెందిన క్యాన్సర్ జీన్ థెరపీ నిపుణులు ప్రొఫెసర్ బ్రూస్ ఎల్. లెవిన్, అమ్జెన్ సంస్థ సీఎస్‌వో డా.హోవర్డ్ వై. చాంగ్, జర్మనీకి చెందిన మిల్టెనీ బయోటెక్ వ్యవస్థాపకులు డా. స్టెఫాన్ మిల్టెనీ, సానోఫీ సంస్థ ఈవీపీ మాడలీన్ రోచ్ వంటి ప్రముఖులు కీలకంగా మాట్లాడనున్నారు. అయితే, ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రులు పీయూష్ గోయల్, అశ్విని వైష్ణవ్ కూడా హాజరుకానున్నారు.

భారత ప్రభుత్వ ప్రధాన సలహాదారు(సైన్స్) ప్రొఫెసర్ అజయ్ కుమార్ సూద్, డ్రగ్ కంట్రోలర్ జనరల్ ఆఫ్ ఇండియా డా.రాజీవ్ సింగ్ రఘువంశీ ఈ బయో ఆసియాలో ప్రసంగించనున్నారు. 'ఫార్మా బయోటెక్ భవిష్యత్తు' అంశంపై ఒక ప్రత్యేక సీఈఓ కాన్‌క్లేవ్ నిర్వహించనుండగా, అందులో డాక్టర్ రెడ్డీస్, జైడస్, బయోకాన్, సిప్లా వంటి భారతీయ ప్రముఖ సంస్థల సీఈఓలు పాల్గొననున్నారు. అలాగే నోవార్టిస్, రోష్, నోవో నార్డిస్క్, మెడ్ట్రానిక్, మెర్క్, అస్ట్రాజెనెకా వంటి అంతర్జాతీయ సంస్థల ప్రతినిధులతో ప్యానల్ చర్చలు జరుగుతాయి.

ఈ చర్చల్లో ప్రధానంగా కొత్త తరహా బయోలాజిక్ ఔషధాలు, సెల్ జీన్ థెరపీలు, ఎంఆర్ఎన్ఏ టెక్నాలజీ వంటి అంశాలపై సమాలోచనలు జరపనున్నారు. బయోఏసియా 2026 ద్వారా హైదరాబాద్ ప్రపంచ స్థాయిలో లైఫ్ సైన్సెస్, ఆరోగ్య రంగాల్లో ప్రముఖ కేంద్రంగా మరింత గుర్తింపు పొందనుంది. గత రెండు దశాబ్దాలుగా బయో ఏషియా ఆసియాలోనే ప్రముఖ లైఫ్ సైన్సెస్, బయోఫార్మా, హెల్త్‌టెక్, మెడికల్ ఇన్నోవేషన్ రంగాల్లో ఆసియాలో అగ్రగామి వేదికగా ఎదిగింది. ప్రతి ఎడిషన్‌లో ప్రపంచ స్థాయి నాయకులు, పెట్టుబడిదారులు, శాస్త్రవేత్తలు, పరిశోధకులు, విధాన నిర్ణేతలను ఒకే వేదికపైకి తీసుకు వస్తోంది. అత్యాధునిక శాస్త్రీయ ప్రగతిని పంచు కుంటున్నారు. ఈ థీమ్ ద్వారా బయాలజీ, డేటా, డీప్ టెక్నాలజీ కలయికతో ప్రపంచవ్యాప్తంగా ఔషధ ఆవిష్కరణలు, నిర్ధారణ పద్ధతులు, థెరపీ తయారీ, ఆరోగ్య సేవల అందజేతలో చోటుచేసుకుంటున్న విప్లవాత్మక మార్పులను ప్రతిబింబిస్తుంది. టెక్‌బయో వల్ల వ్యాధులను అర్థం చేసుకునే విధానం, చికిత్సలను రూపకల్పన చేసే పద్ధతి, వైద్య సేవలను అందించే విధానం పూర్తిగా మార్పు చెందుతున్నది.

## ఫుల్‌బాల్ పోటీల నిర్వహణకు శ్రమిస్తోన్న వివిధ కమిటీలు

### పోలీసు అధికారులతో డిజిపి శివధర్‌రెడ్డి సమీక్ష




**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 5:** తెలంగాణ పోలీస్ శాఖ ఆతిథ్యమివ్వనున్న '74వ బి.ఎన్. మల్లిక్ మెమోరియల్ ఆలిండియా పోలీస్ ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్' నిర్వహణపై రాష్ట్ర డిజిపి బి.శివధర్‌రెడ్డి తన కార్యాలయంలో గురువారం సంబంధిత పోలీస్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఆల్ ఇండియా ఫుట్‌బాల్ ఛాంపియన్ షిప్ పోటీలను రాష్ట్ర పోలీస్ శాఖ ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న నేపథ్యంలో పోటీల నిర్వహణపై జరుగుతున్న ఏర్పాట్లను ఈ సందర్భంగా పోలీసు అధికారులను అడిగి తెలుసుకున్నారు. సమావేశంలో డిజిపి మాట్లాడుతూ.. వచ్చే నెల మార్చి 23 నుంచి ఏప్రిల్ 5 వరకు హైదరాబాద్ వేదికగా ఈ మెగా టోర్నీ జరగనుందని, దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాలు, కేంద్ర భద్రతా బలగాల నుంచి 53 జట్లు ఈ పోటీల్లో పాల్గొంటాయని తెలిపారు. సుమారు 2100 మంది క్రీడాకారులు, అధికారులు భాగస్వాములు కాబోతున్నారని తెలియజేశారు. మార్చి 23న జట్లన్నీ నగరానికి చేరుకుంటాయని, మార్చి 25న మధ్యాహ్నం 3 గంటలకు గచ్చిబౌలిలోని జీఎంసీ బాలయోగి స్టేడియంలో ప్రారంభ వేడుకలు నిర్వహిస్తామని డిజిపి అన్నారు. ఈ పోటీల నిర్వహణ కోసం నగరం చుట్టుపక్క మైదానాలను తనిఖీ చేశామని, మైదానాలను కొన్ని మ్యాచ్‌ల కోసం, మిగిలిన మైదానాలను ప్రాక్టీస్ కోసం కేటాయించినట్లు పేర్కొన్నారు. గచ్చిబౌలి స్టేడియం, తెలంగాణ పోలీస్ అకాడమీల వంటి మైదానాలలో ఈ పోటీలు జరగనున్నాయని తెలిపారు. పోటీల నిర్వహణ కోసం వివిధ కమిటీలు పనిచేస్తున్నాయని, క్రీడాకారులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా వసతి, రవాణా సౌకర్యాలను పకడ్బందీగా ఏర్పాటు చేశామని డిజిపి పేర్కొన్నారు. ఏప్రిల్ 5న ఫైనల్ మ్యాచ్ అనంతరం ముగింపు వేడుకలను నిర్వహించ నున్నట్లు చెప్పారు.

ఈ సందర్భంగా ఫుట్‌బాల్ క్రీడా కారులతో ఎగ్జిబిషన్ మ్యాచ్‌ను నిర్వహించే అవకాశాలను పరిశీలిస్తున్నట్లు వెల్లడించారు. గత సంవత్సరం 73వ బి.ఎన్ మల్లిక్ ఆల్ ఇండియా పోటీలను నిర్వహించిన త్రిపుర రాష్ట్రానికి వెళ్లి వచ్చిన పోలీస్ అధికారులతో సంబంధిత వివరాలను డిజిపి అడిగి తెలుసుకున్నారు.

ఈ పోటీల్లో పాల్గొనాలనుకునే జట్లు ఫిబ్రవరి 10 నుంచి మార్చి 10 వరకు ఆలిండియా పోలీస్ స్పోర్ట్స్ కంట్రోల్ బోర్డు అధికారిక పోర్టల్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుంటాయని, దేశవ్యాప్త పోలీస్ బలగాల మధ్య క్రీడా స్ఫూర్తిని, ఐక్యతను పెంపొందించేలా ఈ పోటీలను పకడ్బందీగా నిర్వహించాలని డిజిపి బి. శివధర్ రెడ్డి సంబంధిత పోలీస్ అధికారులకు స్పష్టం చేశారు. ఆర్‌బివిఆర్ఆర్ తెలంగాణ పోలీస్ అకాడమీ డైరెక్టర్ అభిలాష బిస్త్, సైబరాబాద్ సిపి ఎం. రమేష్, హైదరాబాద్ అడిషనల్ సిపి తఫ్సీర్ ఇక్బాల్, ఐజిపి, స్పోర్ట్స్ గజరావు భూపాల్ తదితరులు సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు.

## కౌలు రైతుకు అండగా రైతు కమిషన్

### ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబానికి ఆర్థిక సాయం

**హైదరాబాద్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:** సాగు కోసం చేసిన అప్పులు తీర్చలేక ఆత్మహత్య చేసుకున్న ఓ కౌలు రైతు కుటుంబానికి తెలంగాణ రైతు సంక్షేమ కమిషన్ అండగా నిలిచింది. ములుగు జిల్లాలో ఆత్మహత్య చేసుకున్న గిరిజన కౌలు రైతు కుటుంబానికి కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి చేతుల మీదుగా కమిషన్ సభ్యుడు భూమి సునీల్ రూ.25 వేల ఆర్థిక సాయం చేశారు. ఈ మేరకు గురువారం తార్నకలోని లీఫ్స్ కార్యాలయంలో ఈ కార్యక్రమానికి హాజరైన కమిషన్ సభ్యులు కేవీఎన్‌రెడ్డి, రాములునాయక్, గోపాల్‌రెడ్డి ఆ కుటుంబానికి అప్పటికప్పుడు నిర్ణయం తీసుకొని అదనంగా మరో రూ.15 వేల ఆర్థిక సాయమందించారు. కమిషన్ సభ్యురాలు భవానిరెడ్డి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఆ కుటుంబానికి ఆత్మ స్థైర్యంగా ఉంటూ వారి కుటుంబంలోని పిల్లల్ని బాగా చదివించాలని, అందుకు తగ్గ సాయ మందిస్తామని పేర్కొన్నారు. ములుగు జిల్లా దేవగిరిపట్నంకు చెందిన గిరిజన రైతు నాగవతరాజు(40) ఎనిమిది ఎకరాల భూమిని కౌలు తీసుకుని పత్తి, వరి సాగు చేశాడు. వరుసగా మూడేళ్లు పంట నష్టం రావటంతో రూ.5 లక్షలవరకు అప్పులు అయ్యాయి. అప్పుల ఒత్తిడిని తట్టుకోలేక 2020 జనవరి 23న పురుగుల మందు తాగి చికిత్స పొందుతూ మృతి చెందాడు. భార్య లావణ్య కూలీ పనులు, కుట్టు మిషన్‌తో పోషిస్తోంది. పెద్ద కుమార్తె తేజశ్రీ మానసిక దివ్యాంగురాలు కాగా చిన్న కుమార్తె అంజలి, కుమారుడు జస్వంత్, ఆర్థ ఉన్నారు. కాగా.. కమిషన్ సభ్యుడు భూమి సునీల్ తన తండ్రి మేక సంజీవరెడ్డి ద్వితీయ వర్ధంతిని రైతు కుటుంబాలను ఆదుకునే కార్యక్రమంగా మార్చారు. తండ్రి జ్ఞాపకార్థం ప్రతియేటా ఒక రైతు కుటుంబానికి ఆర్థిక సాయం చేయాలని నిర్ణయించుకున్నారు.

## అనుబంధ గుర్తింపు కోసం 12 నుంచి దరఖాస్తుల స్వీకరణ

### మార్చి 13 వరకు ప్రైవేటు జూనియర్ కాలేజీలు దరఖాస్తు చేసుకోవాలి.. ఆన్‌లైన్‌లోనే స్వీకరణ

### అపరాధ రుసుంతో ఏప్రిల్ 17 వరకు అవకాశం

**హైదరాబాద్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కొనసాగుతున్న ప్రైవేట్, కార్పొరేట్, కంపోజిట్ కాలేజీల నుంచి ఇంటర్ బోర్డు అనుబంధ గుర్తింపు కోసం దరఖాస్తులను స్వీకరించనుంది. 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించిన అనుబంధ గుర్తింపు కోసం ఈ నెల 12 నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరించనున్నట్టు ఇంటర్ బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య గురువారం షెడ్యూల్‌ను జారీ చేశారు. మార్చి 13 వరకు ఎటువంటి ఆలస్యం రుసుం లేకుండా దరఖాస్తులను స్వీకరించనున్నారు. రూ. 1000 లేట్ ఫీతో మార్చి 20 వరకు, రూ. 5000తో మార్చి 27 వరకు, రూ. 10వేలతో ఏప్రిల్ 3 వరకు, రూ. 15వేలతో ఏప్రిల్ 10 వరకు, రూ. 20వేల ఆలస్యం రుసుంతో ఏప్రిల్ 17 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరించనున్నట్టు తెలిపారు. 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించి అనుబంధ గుర్తింపుతోపాటు అదనపు సెక్షన్లకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. సంబంధిత సర్టిఫికెట్లతోపాటు దరఖాస్తు ఫీజు తనిఖీ రుసుంలను చెల్లించి గుర్తింపు కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. తనిఖీ ఫీజు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో అనుమతుల కోసం జనరల్ కాలేజీలకు రూ. 65వేలు, 5 కాలేజీలకంటే అదనంగా ఒకే యాజమాన్యానికి ఉంటే వారు తనిఖీ ఫీజును రూ. 75వేలు చెల్లించాలి. అఫిలియేషన్ ఫీజుగా రూ. 16వేలు చెల్లించాలి.. అదే 5 కాలేజీల కంటే అదనంగా రూ. 20వేలు చెల్లించాలి.

అదే మున్సిపాలిటీలు, నగరపంచాయతీలు అయితే తనిఖీ ఫీజు రూ. 50వేలు, 5 కాలేజీల కంటే ఎక్కువగా ఉంటే రూ. 62,500, అఫిలియేషన్ ఫీజు రూ. 14వేలు, 5 కాలేజీల కంటే ఎక్కువగా ఉంటే రూ. 15వేలు. గ్రామ పంచాయతీల్లో తనిఖీ ఫీజు రూ. 20వేలు, 5 కాలేజీల కంటే ఎక్కువగా ఉంటే రూ. 25వేలు, అఫిలియేషన్ ఫీజు 5 వేలు, 5 కాలేజీల కంటే ఎక్కువగా ఉంటే రూ. 10వేలు చెల్లించాలి. ఒకేషనల్ కాలేజీలకు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో తనిఖీ ఫీజు రూ. 60,000 అఫిలియేషన్ ఫీజు రూ. 5వేలు, మున్సిపాలిటీలు, నగరపంచాయతీల్లో రూ. 36వేలు తనిఖీ ఫీజు, అఫిలియేషన్‌కి రూ. 5వేలు, గ్రామపంచాయతీల్లో అయితే తనిఖీ ఫీజు రూ. 16వేలు, అఫిలియేషన్ ఫీజు రూ. 5వేలుగా నిర్ణయించినట్టు ఇంటర్ బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో సుమారు 1450 వరకు ప్రైవేటు, కార్పొరేట్ జూనియర్ కాలేజీలు కొనసాగుతున్నాయి. అవి కాకుండా ప్రభుత్వ, ప్రభుత్వరంగ సంస్థల కాలేజీలు మరో 1200 నుంచి 1400 వరకు కొనసాగుతున్నాయి. వాటిన్నింటిలో కలిపి ఇంటర్మీడియట్ విద్యలో సుమారు 10 లక్షల మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు.

## పార్లమెంటు సమావేశాల్లోనే ఆర్‌టిఇ చట్టాన్ని సవరించాలి


### ఆర్‌యుపిపి టిఎస్ రాష్ట్ర కార్యవర్గంలో తీర్మానం

**హైదరాబాద్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:** ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంటు సమావేశాల్లోనే విద్యా హక్కు చట్టం(ఆర్‌టిఈ) చట్టాన్ని సవరించాలని ఆర్‌యుపిపి టిఎస్ రాష్ట్ర కార్యవర్గం తీర్మానం చేసింది. సంఘం రాష్ట్ర అధ్యక్షులుశానమోని నర్సిములు గురువారం అత్యవసర ఆన్‌లైన్ కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ... రికగ్నైజ్డ్ ఉపాధ్యాయ పండిత పరిషత్తు తెలంగాణ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో గత మూడు నెలలుగా నిరంతరం ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకి టెట్ మినహాయింపు కోరుతూ కేంద్ర మంత్రులు, పార్లమెంటు సభ్యులకు విజ్ఞప్తులు చేసినట్టు తెలిపారు. ఏదైనా జీవో, చట్టం సాధారణంగా విడుదలైన తేదీ నుంచి అమలులో ఉంటుందనీ.. కానీ నేడు ఆర్‌టిఈ చట్టాన్ని సవరించి ఎప్పుడో 20, 30 ఏళ్ల క్రితం నియామకం కాబడిన ఉపాధ్యాయులు కూడా తప్పనిసరిగా టెట్ పరీక్ష ఉత్తీర్ణులు కావాలని ఇచ్చిన సుప్రీంకోర్టు తీర్పు అసమంజసమన్నారు. రిటైర్మెంట్ కు దగ్గరగా ఉన్న ఉపాధ్యాయులు కూడా ఈ నిబంధన వల్ల మానసికంగా ఆందోళన చెందుతున్నారని అన్నారు. ఈ నేపథ్యంలో అసమంజసమైన తీర్పును నిరసిస్తూ.. 2012 సంవత్సరానికి పూర్వమే నియామకం కాబడి ప్రభుత్వ సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులకు టెట్ పరీక్ష తప్పనిసరిగా ఉత్తీర్ణులు కావాలనే నిబంధనను నుండి మినహాయిస్తూ.. సుప్రీంకోర్టులో కౌంటర్ దాఖలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నట్టు తెలిపారు. దానికంటే ముందు ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లోనే ఆర్‌టిఈ చట్టాన్ని సవరించాలన్నారు. ఇదే అంశంపై ఈనెల 16న కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌ని విజ్ఞప్తి చేయనున్నట్టు తెలిపారు.

## విద్యకు రాష్ట్ర బడ్జెట్‌లో 30 శాతం నిధులు కేటాయించాలి

### ఎంవిఎఫ్ రౌండ్‌టేబుల్ సమావేశానికి సిపిఎం మద్దతు

**హైదరాబాద్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం త్వరలో ప్రవేశపెట్టబోయే బడ్జెట్‌లో విద్యకు 20 శాతం నుండి 30శాతం నిధులు కేటాయించాలని సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ డిమాండ్ చేశారు. అలాగే కేంద్ర బడ్జెట్‌లో కనీసం 10శాతం నిధులు కేటాయించి విద్యా రంగాన్ని కార్పొరేటీకరణ నుండి కాపాడాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగంలో నాణ్యమైన విద్యను అందించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. విద్యారంగ సమస్యలపై ఎం.వి. ఫౌండేషన్ నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశానికి సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర కమిటీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందని తెలిపారు. సరైన నిధులు లేక మరుగుదొడ్లు, శుభ్రత, ఉపాధ్యాయుల కొరత వంటి కారణాలతో ప్రభుత్వ విద్యాసంస్థలు మూతపడుతున్నాయని, మరోవైపు సామాన్యులు తమ కష్టార్జితాన్ని ప్రైవేట్ సంస్థలకు ధారపోయాల్సి వస్తోందన్నారు. ప్రైవేట్ యూనివర్సిటీలకు అనుమతులు ఇస్తూ, విద్యను వ్యాపారంగా మార్చడానికి అనుకూలమైన పద్ధతులను కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తుందన మండిపడ్డారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రైవేటీకరణ విధానాలు.. పేదలను, అణగారిన వర్గాలను ఉన్నత విద్యకు దూరం చేస్తున్నాయని, ఇది చదువుకునే హక్కును హరించే కుట్ర అని విమర్శించారు. ఎస్ఎఫ్ఐతోపాటు ఇతర విద్యార్థి సంఘాలు 30 శాతం నిధులు కేటాయించాలని అనేక సంవత్సరాలుగా ఆందోళన చేస్తున్నాయని గుర్తు చేశారు. ఎంవి ఫౌండేషన్ కూడా 20శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేస్తుందన్నారు.



ఉపసర్పంచ్‌లను ఘనంగా సత్కరిస్తున్న జాజుల శ్రీనివాస్‌గౌడ్, జైహింద్‌గౌడ్, శ్రీకాంత్‌గౌడ్, వట్టికూటి రామారావు, విక్రంగౌడ్ తదితరులు

## బిసిలను అణచివేయాలని చూస్తే ఓటుతో బుద్ధి చెబుతాం: జాజుల

**హైదరాబాద్ (రవీంద్రభారతి), ఫిబ్రవరి 5, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో బిసిల రాజకీయ శకం ఆరంభమైందని, బిసిలంటే పాలితులుకాదు, పాలకులని గ్రామపంచాయతీ ఎన్నికల్లో నిరూపించామని, బిసిలను అణచివేయాలని చూసిన పార్టీలను, నాయకులను తమ ఓటనే వజ్రాయుధంతో తగిన బుద్ధిచెబుతామని జాతీయ బిసి సంక్షేమ సంఘం జాతీయాధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం బిసిలకు 17శాతం రిజర్వేషన్ల గురించి సర్పంచ్ ఎన్నికల నిర్వహిస్తే బిసిలు ఓటుపోటుతో 52 శాతం సర్పంచులుగా గెలిచి తమ సత్తాచాటాలని జాజుల పిలుపునిచ్చారు. సర్దార్ సర్వార్ పాపన్నగౌడ్ సేన జాతీయ అధ్యక్షుడు పంజాల జైహింద్‌గౌడ్ ఆధ్వర్యంలో రవీంద్రభారతి ప్రధాన మందిరంలో గురువారం జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో గెలిచిన నూతన సర్పంచులకు, ఉపసర్పంచులకు ఆత్మీయ అభినందన సభకు ముఖ్యఅతిథిగా హాజరైన శ్రీనివాస్‌గౌడ్ విశిష్ట అతిథులు బిసి కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్‌గౌడ్, డా. చెరుకు సుధాకర్‌గౌడ్, పల్లె లక్ష్మణ్‌గౌడ్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టికూటి రామారావు గౌడ్, తాటికొండ విక్రంగౌడ్ తదితరులతో పాల్గొని ప్రసంగించారు. గత రెండు సంవత్సరాలుగా బిసిలకు రాజకీయాల్లో 42శాతం రిజర్వేషన్లు అముచేయాలని పోరాటం చేస్తున్నామని, తెలంగాణలో బిసి ఎజెండా అంశంగా ముందుకు సాగుతున్నాయని, ఈదశలో గ్రామపంచాయతీ ఎన్నికల్లో జనరల్ స్థానాల్లో కూడా బిసిలను గెలిపించాలని తామిచ్చిన పిలుపుతో రాష్ట్రంలో 86శాతం బహుజన సర్పంచులు గెలిచారని, 52శాతం బిసి సర్పంచులు గెలిచారని, ఇదొక చరిత్రని జాజుల స్పష్టం చేశారు. బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ ఆశయం నెరవేరాలంటే సర్పంచ్ నుండి ముఖ్యమంత్రి సీటువరకు బహుజనులు పరిపాలించాలని, పాపన్న స్ఫూర్తితో ఆమార్గంలో పయనించాలని జాజుల శ్రీనివాస్‌గౌడ్ పిలుపునిచ్చారు.

# రేవంత్‌రెడ్డికి ఇచ్చిన సర్టిఫికెట్ వెనక్కి తీసుకోండి

### హార్వర్డ్ యూనివర్సిటీకి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ లేఖ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 5:** తెలంగాణ ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డికి ప్రపంచ ప్రఖ్యాత హార్వర్డ్ యూనివర్సిటీ ఇటీవల జారీ చేసిన సర్టిఫికెట్‌పై తీవ్ర వివాదం రేగింది. ఈ సర్టిఫికెట్‌ను తక్షణమే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ, అదే యూనివర్సిటీ పూర్వవిద్యార్థి, బీఆర్ఎస్ నేత డాక్టర్ ఆర్.ఎస్. ప్రవీణ్‌కుమార్ గురువారం హార్వ ర్డ్ అధ్యక్షుడికి, డీన్‌కు ఘాటైన ఈమెయిల్ పంపారు.

దేశంలోనే అత్య ధికంగా 89 క్రిమినల్ కేసులు ఎదుర్కొంటున్న, ఓటుకు నోటు కేసు లో ఏసీబీకి రెడ్‌హ్యాండెడ్‌గా దొరికి జైలు జీవితం గడిపిన వ్యక్తికి హార్వర్డ్ సర్టిఫికెట్ ఇవ్వడంపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రవీణ్ కుమార్ తన లేఖలో సీఎం రేవంత్ రెడ్డి ట్రాక్ రికార్డును ప్రస్తావిస్తూ తీవ్రమైన ఆరోపణలు చేశారు. 'దేశంలో ఏ ముఖ్యమంత్రి ఎదుర్కోనన్ని క్రిమినల్ కేసులు (89) ఎదుర్కొంటూ, ఓటుకు నోటు కేసులో రెడ్ హ్యాండెడ్‌గా ఏసీబీకి దొరికి, దాదాపుగా 50 రోజులు జైలులో గడిపి, ఇప్పుడు సీఎంగా పలు కుంభకోణాలకు పాల్పడుతూ, తెలంగాణ ప్రజల మీద ప్రతీకారం తీర్చుకుంటున్నారు. ప్రతిచోటా ప్రత్యర్థులపై అభ్యంతరకరమైన భాషను ప్రయోగిస్తున్న ఇలాంటి రాజకీయ నాయకుడు 21వ శతాబ్దానికి పనికిరాడు. ప్రాచీన రాతి యుగంలో కూడా ఇలాంటి నాయకులు ఉండి ఉండరు. ఇంతటి ట్రాక్ రికార్డు ఉన్న నాయకుడికి హార్వర్డ్ యూనివర్సిటీ సర్టిఫికెట్ ఇవ్వడం దేనికి సంకేతం?" అని ఆయన ప్రశ్నించారు. ఈ మేరకు హార్వర్డ్‌కు పంపిన ఈమెయిల్ సారాంశాన్ని ఆయన మీడియాకు విడుదల చేశారు. హార్వర్డ్‌కు పంపిన మెయిల్ సారాంశం ప్రకారం... మీ ఈ నిర్ణయం, సంస్థాగత బాధ్యతారాహిత్యానికి నిదర్శనంగా ఉంది. అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ (ఏడిఆర్) విశ్లేషించిన అఫిడవిట్ల ప్రకారం, రేవంత్‌రెడ్డిపై 89 క్రిమినల్ కేసులు ఉన్నాయి. ఇది భారత దేశంలోని ముఖ్యమంత్రుల్లో అత్యధికం. వీటిలో 72 తీవ్రమైన ఐపీసీ సెక్షన్ల కింద నమోదైన కేసులున్నాయి. 2015లో అపఖ్యాతి పాలైన ఓటుకు నోటు కుంభకోణంలో, తోటి శాసనసభ్యుడికి లంచం ఇవ్వ జూపు తుండగా తెలంగాణ అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు ఆయన్ను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఈ కేసులో ఆయన అరెస్ట్ అయి, దాదా పు 50 రోజులు జైలులో ఉన్నారు. అలాంటి వ్యక్తి ఇప్పుడు ఒక రాష్ట్ర ప్రభుత్వాన్ని నడిపిస్తూ, బహిరంగంగా కుల, మతపరమైన విభజన రాజ కీయాలకు పాల్పడుతున్నారు. ప్రత్యర్థులపై, వారి కుటుంబ సభ్యులపై అసభ్యకరమైన, అన్‌పార్లమెంటరీ భాషను ప్రయోగిస్తున్నారు.

ప్రత్యర్థు లను వేధించడానికి తప్పుడు కేసులను ఆయుధంగా వాడుతు న్నారు. ఆయన ప్రవర్తన, హెచ్‌కెఎస్ తన తరగతి గదుల్లో నేర్పుతుందని చెప్పుకునే నైతిక నాయకత్వం, నాగరికత, ప్రజాసేవ వంటి విలువలను అపహాస్యం చేస్తోంది.

400 యేళ్లుగా ప్రపంచవ్యాప్తంగా నైతిక విలువలతో కూడిన నాయకులను తయారుచేస్తున్న హార్వర్డ్ కెన్నెడీ స్కూల్, ఇంతటి వివా దాస్పద నేపథ్యం ఉన్న రాజకీయ నాయకులకు సర్టిఫికెట్లు ఇచ్చే స్థాయికి ఎలా దిగజారింది? రేవంత్‌రెడ్డికి అడ్మిషన్ ఇచ్చేటప్పుడు కనీస నేపథ్య విచారణ, అధికారిక ఇంటర్వ్యూ లేదా తగిన శ్రద్ధ తీసుకున్నట్లు కనిపించడం లేదు. హార్వర్డ్ కేవలం ప్రతిష్ఠ లేదా ఫీజుల కోసం వివాదాస్పద వ్యక్తులకు ఇలాంటి చిన్న ఎగ్జిక్యూటివ్ ప్రోగ్రామ్‌లను అమ్ముకుంటోంది అనిపిస్తోంది. ఇలా చేయడం ద్వారా అవినీతిపరులైన నాయకులు తమ నైతిక తప్పిదాలను, నేరాలను కప్పిపుచ్చుకుని, చట్టబద్ధత అనే ముసుగును ధరించడానికి అవకాశం కల్పిస్తున్నారు. ఇది నాయకత్వం కాదు, నమ్మక ద్రోహం అని పేర్కొన్నారు.

# రెండేళ్లలో పట్టణాలకు రూ.17వేల కోట్లు

## 130 మున్సిపాలిటీల్లో 3,994 పనులు

## మున్సిపల్ శాఖలో కీలక సంస్కరణలు

## మున్సిపల్ మంత్రిగా ముఖ్యమంత్రి స్పెషల్ ఫోకస్

## సిఎం కార్యాలయం వెల్లడి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 5:** ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాల్లో రాష్ట్రంలోని అన్ని నగరాలు, పట్టణాల అభివృద్ధికి భారీగా నిధులు కేటాయించింది. రాష్ట్రంలోని 130 మున్సి పాలిటీలకు వివిధ పథకాల ద్వారా రూ.17,472.22 కోట్లు విడు దల చేసింది. వీటితో దాదాపు 3,994 అభివృద్ధి పనులు చేపట్టింది. రోడ్లు రహదారుల నిర్మాణం, వరద నిర్వహణ నియంత్రణ పనులు, చెరువులలో కాలుష్యాన్ని అరికట్టడం, కాలనీలు, బస్తీల్లో సౌకర్యాలు కల్పించడం, పబ్లిక్ పార్కులు, నీటి సరఫరా, మురుగు నీటి వ్యవస్థలను మెరుగుపరచడానికి ఈ నిధులను ప్రణాళికాబద్ధంగా వినియోగించింది. ఈ మేరకు ముఖ్య మంత్రి కార్యాలయం గురువారం ఓ ప్రకటన విడుదల చేసింది. ప్రజా ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుంచి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా పురపాలక శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

మున్సిపాలిటీల అభివృద్ధికి సీఎం ప్రత్యేక చొరవ చూపటంతో పాటు గతంలో ఎన్నడూ లేని విధంగా మున్సిపల్ శాఖలో సంస్కరణలు చేపట్టారు. పరిపాలన సౌలభ్యంతో పాటు అన్ని పట్టణాల అభివృద్ధి, మెరుగైన పౌర సేవలు, పర్యవేక్షణకు వీలుగా సంస్కరణలు అమల్లోకి తెచ్చారు. ఉమ్మడి రాష్ట్రం నుంచి ఒకే శాఖగా ఉన్న మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ (ఎంఏయుడి)ని రెండుగా విభజించారు. తెలంగాణ కోర్ అర్బన్ రీజియన్‌లో ఉన్న జీహెచ్ఎంసీ, మున్సిపాలిటీలు, కార్పొరేషన్లను అర్బన్ విభాగంగా ఏర్పాటు చేసి ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిని నియమించారు. కోర్ అర్బన్ ఏరియా వెలుపల ఉన్న మున్సిపాలిటీలు, కార్పొరేషన్లను మరో విభాగంగా ఏర్పాటు చేసిమరో సీనియర్ ఐఏఎస్ అధికారిని నియమించారు.

హైదరాబాద్ తరహాలో రాష్ట్రంలోని అన్ని నగరాలు, పట్టణాలను అభివృద్ధి చేయాలనే భవిష్యత్తు ఆలోచనలతో ముఖ్యమంత్రి స్వయంగా ప్రణాళికలు తయారు చేయించారు. 2019 నుండి పెండింగ్‌లో ఉన్న స్టాంప్ డ్యూటీ నిధులు రూ.996.27 కోట్లను పట్టణాల అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం విడుదల చేయడం గమనార్హం. గతంలో రాష్ట్ర వాటా నిధులు సకాలంలో విడుదల కాకపోవడంతో అనేక అభివృద్ధి పనులు ప్రారంభానికి నోచుకోలేదు. ప్రజా ప్రభుత్వం రాష్ట్ర వాటాను వెంటవెంటనే విడుదల చేస్తుండటంతో, ఇంత కాలం పెండింగ్‌లో ఉన్న అన్ని పనులు క్షేత్రస్థాయిలో ప్రారంభమ య్యాయి. రాష్ట్రాల ప్రత్యేక మూలధన పెట్టుబడి సహాయం (ఎస్ఏఎస్‌సిఐ) పథకం కింద అవసరమైన కీలక సంస్కరణలను ప్రభుత్వం పూర్తి చేసింది. దాంతో సంస్కరణల అనుసంధాన సహాయంగా రూ.1,698 కోట్ల నిధులను పొందేందుకు తెలంగాణ అర్హత సాధించడం విశేషమని సిఎం కార్యాలయం పేర్కొంది. .

రెండేండ్లలో కేటాయింపులు రూ.17,472.22 కోట్లు

నగరాభివృద్ధి, పట్టణ మౌలిక సదుపాయాల అభివృద్ధి నిధి (యూఐ డీఎఫ్).. 130 మున్సిపాలిటీల్లో 2,374 పనులకు రూ. 9,387.11 కోట్లు.

తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్ ఫ్రా స్ట్రక్చర్ డెవలప్మెంట్ అథారిటీ పథకం.. 85 మున్సిపాలిటీలలో 1,166 పనులకు రూ.1,896.96 కోట్లు.

ట్రాన్స్ ఫర్ డ్యూటీ కింద 110 మున్సిపాలిటీల్లో రూ.462.19 కోట్లు.

స్వచ్ఛ భారత్ పథకంలో 236 మున్సిపాలిటీల్లో 347 పనులకు రూ. 462.19 కోట్ల (ఇందులో రాష్ట్ర వాటా రూ. 286.20 కోట్లు, కేంద్ర వాటా రూ. 175.99 కోట్లు).

అటల్ మిషన్ ఫర్ రిజెనవేషన్ అండ్ ట్రాన్స్ఫమేషన్(ఏఎంఆర్ యూటీ) పథకం, 109 మున్సిపాలిటీల్లో 107 పనులకు రూ. 4,729.69 కోట్లు.

# డబ్ల్యుపిఎల్ చాంపియన్స్‌గా ఆర్సీబి



## 6 వికెట్ల తేడాతో విజయం

## పోరాడి ఓడిన ఢిల్లీ కేపిటల్స్

## కదంతొక్కిన మంధాన

**వడోదర, ఫిబ్రవరి 5:** ఉమెన్స్ ఇండియన్ ప్రీమియర్ లీగ్ విజేతగా మరోమారు రాయల్ చాలెంజర్స్ బెంగళూరు జట్టు నిలిచింది. గురువారం వడోదర వేదికగా జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో ప్రత్యర్థి ఢిల్లీ కేపిటల్స్‌పై 6 వికెట్ల తేడాతో విజయం సాధించి, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు డబ్ల్యూపిఎల్ శిఖరాన్ని అధిరోహించింది, కప్‌ను కైవసం చేసుకుంది. ఈ విజయంలో స్మృతి మంధాన కీలక ఇన్నింగ్స్ కీలక పాత్ర పోషించింది. బెంగళూరు జట్టు 2024లోనూ విజేతగా నిలిచిన విషయం తెలిసిందే. ఇక మ్యాచ్ విషయానికొస్తే, టాస్ గెలిచిన రాయల్ చాలెంజర్స్ బెంగళూరు జట్టు ఫీల్డింగ్ ఎంచుకోగా, ఢిల్లీ కేపిటల్స్ తొలుత బ్యాటింగ్‌కు దిగింది. ఓపెనర్లు లిజెల్లె లీ (37), షఫాలీ వర్మ (20) రాణించిచారు. వన్‌డౌన్‌లో వచ్చిన లారా వోల్వార్డ్ 25 బంతులెదుర్కొని 2 సిక్స్‌లు, 3 ఫోర్లతో 44 పరుగులతో దూకుడుగా ఆడింది. కెప్టెన్ రోడ్రిగ్యూస్(57) 37 బంతుల్లో ఫోర్లతో అర్ధసెంచరీతో కదం తొక్కింది. ఆఖరిలో చినెల్లీ హెన్రీ 15 బంతుల్లో 2 సిక్స్‌లు, 4 ఫోర్లతో 35 పరుగులతో రెచ్చిపోవడంతో ఢిల్లీ కేపిటల్స్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 203 పరుగులు చేసింది. రాయల్ చాలెంజర్స్ బెంగళూరు బౌలర్లలో సయాలీ సద్ఘరే, అరుంధతి రెడ్డి, నదినె డి క్లెర్క్ ఒక్కో వికెట్ పడగొట్టారు. అనంతరం 204 పరుగుల లక్ష్యఛేదనతో బరిలోకి దిగిన బెంగళూరు జట్టు ఆరంభంలోనే చతికిలపడింది. ఓపెనర్ గ్రేస్ హారీస్ (9) పరుగులకే పెవిలియన్ చేరగా, మరో ఓపెనర్ స్మృతి మంధాన రెచ్చిపోయి ఆడారు. వీలుచిక్కినప్పుడల్లా బౌండరీలు బాదుతూ ఢిల్లీ బౌలర్లకు చుక్కలు చూపించింది. మంధానకు జార్జియా వోల్ జత కలిసి జట్టు స్కోరు బోర్డును పరుగులెత్తించారు. జార్జియా వోల్ 54 బంతులెదుర్కొని 14 బౌండరీలతో 79 పరుగులు చేసి మిన్ను మణి బౌలింగ్‌లో బంతిని బౌండరీకి తరలించే యత్నంలో షఫాలీ వర్మకు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగింది. ఆ తర్వాత స్మృతి మంధాన (87) హెన్రీ బౌలింగ్‌లో పెవిలియన్ చేరింది. దీంతో ఆర్సీబి ప్రేక్షకులు ఒకింత ఆందోళనకు గురయ్యారు. మ్యాచ్ ఫలితంపై ఉత్కంఠ నెలకొంది. అప్పుడే క్రీజులోకి వచ్చిన రాధా యాదవ్, తన బ్యాట్‌ను ఝులిపించి జట్టును విజయతీరాలకు చేర్చింది. ఇంకా రెండు బంతులు మిగిలి ఉండగా, ఆర్సీబి విజయం సాధించి, డబ్ల్యూపిఎల్ విజేతగా నిలిచింది.

# గద్దర్ పేరిట తెలంగాణ ఫిల్మ్ అవార్డులు..

## నేటి నుంచి చిత్రాల ప్రదర్శన

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 5:**ప్రజా గాయకుడు, విప్లవకారుడు గద్దర్ స్మారకార్థం తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ఖితెలంగాణ గద్దర్ ఫిల్మ్ అవార్డ్స్ఖిను ఏర్పాటు చేయడం తెలిసిందే. తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (టీఎఫ్‌డీసీ) ఆధ్వర్యంలో జరగనున్న ఈ అవార్డుల ప్రక్రియలో భాగంగా చిత్రాల ప్రదర్శన కార్యక్రమం నేడు (ఫిబ్రవరి 6) ప్రారంభం కానుంది. హైదరాబాద్‌లోని బంజారాహిల్స్, రోడ్ నెం.2లో ఉన్న ప్రసాద్ ఫిల్మ్ ల్యాబ్‌లో మధ్యాహ్నం 12 గంటలకు ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభిస్తారు. ఈ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రోడ్లుభవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి హాజరుకానున్నారు. టీఎఫ్‌డీసీ ఛైర్మన్, ప్రముఖ నిర్మాత దిల్ రాజు సారథ్యంలో ఈ అవార్డుల వేడుక జరగనుంది. గద్దర్ పేరు మీద అవార్డులను అందించడం ద్వారా ఆయనకు ఘన నివాళి అర్పించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ చిత్రాల ప్రదర్శనతో అవార్డుల ఎంపిక ప్రక్రియ మొదలు కానుంది.

# ఒమన్ రాయబారితో మాజీఎంపి జితేందర్‌రెడ్డి భేటీ

## తెలంగాణలో పెట్టుబడులు, ఉపాధి, క్రీడా సహకారంపై కీలక చర్చలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 5:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి (మాజీ ఎంపి) ఎపి జితేందర్‌రెడ్డి గురువారం ఢిల్లీలో ఒమన్ రాయబారి ఇస్సా సలేహ్ అల్ షిబానీతో భేటీ అయ్యారు. ఢిల్లీలోని ఒమన్ రాయబార కార్యాలయంలో జరిగిన ఈ సమావేశం.. తెలంగాణ, ఒమన్ మధ్య సంబం ధాలను కొత్త పుంతలు తొక్కించే దిశగా సాగింది.



తెలంగాణలోని పెట్టుబడి అనుకూలమైన విధా నాలను జితేందర్ రెడ్డి వివరించారు. ముఖ్యంగా ఐటీ, ఫార్మా, లైఫ్ సైన్సెస్, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాల్లో ఒమన్ పెట్టు బడులకు ఉన్న అవకా శాలను రాయబారి దృష్టికి తీసుకెళ్లారు. తెలంగాణ నుంచి గ్రానైట్, వ్యవసాయ ఉత్పత్తులు, ఇంజనీరింగ్ వస్తువులను ఒమన్‌కు ఎగుమతి చేయడంపై సానుకూల చర్చలు జరిగాయి. తెలంగాణ, ఒమన్ మధ్య సాంస్కృతిక సంబం ధాలను పెంచేందుకు.. తెలంగాణ, ఒమన్ జట్ల మధ్య స్నేహపూర్వక ఫుట్‌బాల్ మ్యాచ్ నిర్వహించాలని.. ఏ.పీ.జితేందర్ రెడ్డి ప్రతిపాదించారు. దీనికి రాయబారి ఇస్సా సలేహ్ అల్ షిబానీ సానుకూలంగా స్పందించారు .ఒమన్‌లో నివసిస్తున్న తెలంగాణ వలస కార్మికుల సంక్షేమంపై ప్రత్యేకంగా చర్చించారు.తెలంగాణ పారిశ్రామిక వృద్ధిని అభినందించిన ఇస్సా సలేహ్ అల్ షిబానీ.. త్వరలోనే ఉన్నత స్థాయి ప్రతినిధి బృందాలతో తదుపరి చర్చలు జరుపుతామని చెప్పారు.ఈ సందర్భంగా జితేందర్ రెడ్డి మాట్లాడుతూ.. 'తెలంగాణ వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రం. ఒమన్ వంటి దేశాలతో దీర్ఘకాలిక భాగస్వామ్యం ఏర్పడటం వల్ల.. ఇరుపక్షాలకు ఆర్థికంగా, సాంస్కృతికగా గొప్ప ప్రయోజనం చేకూరుతుంది' అని వ్యాఖ్యానించారు.

# మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ కోఆర్డినేటర్లుగా ముగ్గురు బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు!

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 5:** తెలంగాణలో మున్సిపాలిటీలు,కార్పొరేషన్ల ఎన్నికల ప్రచార హడావిడితో రాజకీయం వేడెక్కింది. ఈ క్రమంలో గురువారం ఓ అనూహ్య పరిణామం చోటు చేసుకుంది. మున్సిపల్ ఎన్నికల కోసం కోఆర్డినేటర్ల జాబితాను టిపిసిసి విడుదల చేసింది. అయితే ఈ జాబితాలో బిఆర్ఎస్ ఎమ్మెల్యేల పేర్లు కనిపించడం చర్చనీయాంశమైంది. నిజామాబాద్ కార్పొరేషన్ కోఆర్డినేటర్‌గా శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరికెపూడి గాంధీ,ఇల్లందు మున్సిపాలిటీకీ భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు,షాద్‌నగర్ మున్సిపాలిటీకి రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ పేర్లు టిపిసిసి విడుదల చేసిన జాబితాలో చోటు చేసుకున్నాయి. ఈ ముగ్గురు అనర్హత వివాదంలో స్పీకర్ క్లీన్ చిట్ ఇవ్వడం తెలిసిందే. కారు గుర్తు మీద పార్టీ గెలిచి పార్టీ ఫిరాయించారని 10 మంది ఎమ్మెల్యేలపై బిఆర్ఎస్ తెలంగాణ స్పీకర్ కార్యాలయంలో ఫిర్యాదు చేయడంతో పాటు సుప్రీంకోర్టుకు కూడా వెళ్లింది. వీళ్లలో ఇప్పటి వరకు కడియం శ్రీహరి,.దానం నాగేందర్ తప్ప మిగతా 8 మందికి స్పీకర్ క్లీన్ చిట్ ఇచ్చారు. వాళ్లు పార్టీ మారారు అనడానికి ఎలాంటి ఆధారాల్లేవని,ఇంకా బిఆర్ఎస్ ఎమ్మెల్యేలుగానే ఉన్నారంటూ తీర్పు ఇచ్చారు. మున్సిపల్ ఎన్నికలు పార్టీ గుర్తు మీద జరిగే ఎన్నికలు కావడంతో పరిణామం చర్చ నీయాంశమైంది.

# భారత్- అమెరికా ట్రేడ్ డీల్‌పై వచ్చేవారం ఉమ్మడి ప్రకటన

## ముసాయిదా సిద్ధమవుతోంది

## మార్చిలో సంతకాలకు చాన్స్

## కేంద్ర వాణిజ్యమంత్రి పియూష్‌గోయల్



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5:** భారత్, అమెరికా మధ్య జరిగిన వాణిజ్య ఒప్పందంపై త్వరలో ఉమ్మడి ప్రకటన ఉంటుందని కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ తెలిపారు. రెండు దేశాల మధ్య జరిగిన అతిపెద్ద ద్వైపాక్షి క వాణిజ్య ఒప్పందంలో ఇది మొదటి అంకమని ఆయన అన్నారు. రెండు దేశాల నుంచి వచ్చే వారంలో సంయుక్త ప్రకటన వెలువడుతుందని కేంద్ర మంత్రి వెల్లడించారు.

ఒప్పందానికి సంబంధించి ముసాయిదా తుది రూపు సిద్ధమవుతోందని పీయూష్ గోయల్ అన్నారు. ఈ ఒప్పందానికి సంబంధించి మార్చి నెల మధ్యలో సంతకాలు జరిగే అవకాశముందని వెల్లడించారు. జిసిసి (6 అరబ్ దేశాలు బహ్రెయిన్, కువైట్, ఒమన్, ఖతార్, సౌదీ అరేబియా, యుఎఇ)తో నిబంధనల (టిఓఆర్)పై సంతకం చేసిన సందర్భంగా కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రి తెలిపారు. అలాగే రాబోయే ఐదేళ్లలో అమెరికా నుండి కనీసం 500 బిలియన్ డాలర్ల (రూ. 42 లక్షల కోట్లు) విలువైన వస్తువులను భారత్ కొనుగోలు చేసే అవకాశం ఉందని తెలిపారు.

భారత్, అమెరికా మధ్య కుదిరిన ట్రేడ్ డీల్ కు సంబంధించి తొలి దశ ప్రక్రియ దాదాపు పూర్తయిందని కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ స్పష్టం చేశారు. ఈ రెండు దేశాల మధ్య జరిగిన అతిపెద్ద ద్వైపాక్షి క వాణిజ్య ఒప్పందంలో ఇది మొదటి పేజీ అని గోయల్ పేర్కొన్నారు. ఈ మేరకు భారత్- అమెరికా వాణిజ్య ఒప్పందంపై గోయల్ హర్షం వ్యక్తం చేశారు. ఇరు దేశాల మధ్య జరిగిన ఈ ఒప్పందం కారణంగా భారత ఆర్థిక వ్యవస్థ మరింతగా బలపడుతుందని పేర్కొన్నారు. వాణిజ్య పరంగా అనేక అవకాశాలను ఈ డీల్ ఇస్తుందన్నారు. ఈ మేరకు అమెరికాతో వెరీ గుడ్ డీల్ జరిగిందన్నారు. ఈ ఒప్పందంతో భారత్‌లోని రైతులు ఏమాత్రం నష్టపోరని పేర్కొన్నారు. భారత్‌కు మున్ముందు శుభ ఫలితాలు సమకూరుతాయని పీయుష్ గోయల్ తెలిపారు.

ఇక భారత్ పై సుంకాలను 18 శాతానికి తగ్గిస్తూ అమెరికా ఒక కార్యనిర్వాహక ఉత్తర్వును విడుదల చేసిన విషయం తెలిసిందే. ఇటీవల అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో ప్రధాని మోడీ ఫోన్‌లో మాట్లాడారు. అనంతరం ట్రంప్ .. భారత్‌కు చెందిన ఉత్పత్తులపై ఇక నుంచి అమెరికాలో 18 శాతం సుంకాలు మాత్రమే ఉంటాయి అని పోస్టు చేశారు. భారత్‌తో వాణిజ్య ఒప్పందానికి ఆమోదం తెలిపినట్టు ట్రంప్ పేర్కొన్నారు.

# సివిల్స్-2026 నోటిఫికేషన్ విడుదల

## అఖిల భారత సర్వీసుల్లో 933 పోస్టుల భర్తీ

**హైదరాబాద్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా లక్షలాది మంది అభ్యర్థులు ఎదురుచూస్తోన్న యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన (యుపిఎస్‌సి) సివిల్స్-2026 పరీక్షకు నోటిఫికేషన్ జారీ అయింది. ఈ నెల 24 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరించనున్నారు. అఖిల భారత సర్వీసుల్లో 933 పోస్టుల భర్తీ కోసం సివిల్ సర్వీస్ ఎగ్జామినేషన్- 2026 పరీక్షకు యుపిఎస్‌సి నోటిఫికేషన్ విడుదల చేసింది. గురువారం నుంచి ఈ నెల 24 సాయంత్రం 6 గంటల వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించనున్నారు. ప్రిలిమినరీ పరీక్షను మే 24న, మెయిన్స్ పరీక్షలను ఆగస్టు 21 నుంచి నిర్వహించనున్నట్టు నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు.

# సిఎం రేవంత్ వికృత మాటలపై మేధావులు స్పందించాలి: హారీశ్‌రావు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్, ఫిబ్రవరి 5:** తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి వికృత మాటలకు సభ్య సమాజం ఛీ కొడుతోందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను జాతిపిత అన్నందుకు రేవంత్ రెడ్డి విషం కక్కుతున్నారని మండిపడ్డారు. ముఖ్యమంత్రి వ్యాఖ్యలు చూస్తుంటే ఆవేదన కలుగుతోందన్నారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ లక్ష్యంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న వరుస విమర్శలపై మాజీ మంత్రి హరీశ్ రావు గురువారం కౌంటర్ ఇచ్చారు. కేసీఆర్‌ను జాతిపితగా తెలంగాణ సమాజం పిలుచుకుంటే రేవంత్ రెడ్డికి ఎందుకు కడుపునొప్పి అని ప్రశ్నించారు. బూతుల ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి చరిత్రలో మిగిలిపోతాడన్నారు. పాలన చేతకాక సీఎం రేవంత్ రెడ్డి నిరాశ నిస్పృహాలో ఉన్నారని చెప్పారు. నీతి లేకుండా జాతి అని మాట్లాడుతున్నారని సీఎం రేవంత్ వైఖరిని ఎండగట్టారు.

సీఎం రేవంత్ రెడ్డి భాష, అరాచకాలపై స్పందించాలంటూ తెలంగాణ మేధావులకు ఈ సందర్భంగా హరీశ్ రావు పిలుపునిచ్చారు. రేవంత్ రెడ్డి అదుపు తప్పి ఎలా మాట్లాడుతున్నారో గమనించాలంటూ కొడంగల్ నియోజకవర్గ ప్రజలకు సూచించారు. ఇలాంటి ముఖ్యమంత్రి తెలంగాణకు ఉండటం మన దౌర్భాగ్యమన్నారు. ఏడేళ్లలో ఎస్ఎల్‌బిసి టన్నెల్‌ను 11 కిలో కిలోమీటర్లు బీఆర్ఎస్ ప్రభుత్వంలో తవ్వామని.. ఈ రెండేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం వంద మీటర్లు కూడా తవ్వలేదని విమర్శించారు. ఎస్ఎల్‌బిసి టన్నెల్‌లో జరిగిన ప్రమాదంలో శవాలు బయటకు తీసుకురాలేని దద్దమ్మ రేవంత్ రెడ్డి అని వ్యాఖ్యానించారు. తెలంగాణ ఉద్యమం గురించి రేవంత్ రెడ్డి మాట్లాడితే అమరవీరుల ఆత్మ ఘోషిస్తుందన్నారు. జస్టిస్ సుదర్శన్ రెడ్డి హేట్ స్పీచ్‌పై ఉపన్యాసం ఇచ్చారని.. అదే వేదికపై రేవంత్ రెడ్డి హేట్ స్పీచ్‌కు లైవ్ డెమో ఇచ్చారని తెలిపారు. ప్రతిసారీ డైవర్షన్ చేయాలనుకుంటే ప్రజలే రేవంత్‌ని ముఖ్యమంత్రి పదవి నుంచి డైవర్షన్ చేస్తారని చెప్పారు. ప్రతి నెలకో కుంభకోణానికి పాల్పడ్డారంటూ కాంగ్రెస్ నేతలపై తీవ్ర ఆరోపణలు చేశారు హరీష్ రావు. గ్యారెంటీలు నిల్.. స్కామ్‌లు ఫుల్ అంటూ రేవంత్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. తన కుర్చీని కాపాడుకోవటానికి బీజేపీతో రేవంత్ రెడ్డి చీకటి ఒప్పందం చేసుకున్నారని ఆరోపించారు.మహబూబ్‌నగర్ ఎంపీ సీటును బీజేపీకి రేవంత్ రెడ్డి బహుమానంగా ఇచ్చారని చెప్పారు. చాలా రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ ఖాతా తెరవలేదన్నారు. పగ ప్రతీకారాలు తప్ప పాలన మీద దృష్టి లేదంటూ సీఎం రేవంత్ రెడ్డి అనుసరిస్తున్న వైఖరిపై మండిపడ్డారు. రూ. 25 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు ఎక్కడ ఇచ్చావో ప్రెస్ క్లబ్‌లో చర్చ పెడదామా? అంటూ సీఎం రేవంత్‌కు హరీశ్ రావు సవాల్ విసిరారు. .

# 2047 నాటికి అందరికీ ఎల్ఐసి బీమా

## ఇప్పటివరకు పన్నుల తర్వాత లాభాలు రూ. 33,998 కోట్లు

## ఎల్ఐసి సిఇఒ, ఎండి ఆర్.దొరైస్వామి

**హైదరాబాద్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:** రానున్న 2047 నాటికి అందరికీ బీమా లక్ష్యసాధనకు ఎల్ఐసీ కట్టుబడి ఉందని సంస్థ సీఈవో, ఎండీ అర్, దొరైస్వామి ప్రకటించారు. ఇందుకు వ్యక్తిగత ప్రీమియం విభాగంలో.. ఈ ఆర్థిక సంవత్సరంలో గత ఏడాది డిసెంబరుతో ముగిసిన 9 నెలల కాలానికి సంస్థ గణనీయమైన పురోగతి సాధించిందని వివరించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో గడిచిన 9 నెలల కాలానికి రూ. 1,16,63, 856 మేర వ్యక్తిగత పాలసీలు విక్రయించామని వివరించారు. వ్యక్తిగత పాలసీ విభాగంలో ఎల్ఐసీ నాన్‌పార్ షేర్ 36.46 గా నమోదైందని, గత ఆర్థిక సంవత్సరంలో ఈ సమయానికి ఇది 27.68శాతం మాత్రమేనన్నారు. సంస్థ వాల్యూ ఆఫ్ న్యూ బిజినెస్ (వీఎన్‌బీ) 18.8శాతంగా నమోదై 170 బీపీఎస్‌ను అదనంగా నమోదు చేసిందని వివరించారు. మరింత మెరుగ్గా గ్రామీణ ప్రాంత ప్రజలకు బీమా సౌకర్యాన్ని విస్తరించేందుకు ప్రత్యేకంగా మహిళ లను బీమా సఖిల పేరుతో నియమించామని వివరించారు. ఇప్పటి వరకు 2, 97, 028 మంది మహిళలు బీమా సఖిలుగా నియమితులయ్యారని వెల్లడించారు.

ఈ మేరకు ముంబైలో జరిగిన ఎల్‌సీఐ డైరెక్టర్ల బోర్డు మండలి సమావేశంలో ఈ ఆర్థిక సంవత్సరంలో31 డిసెంబరు 2025తో ముగిసిన 9 నెలల కాలానికి సంబంధించిన సంస్థ సాధించిన ఆర్థిక ప్రగతి గణాంకాలను బోర్డు ఆమోదించింది. ఈ సందర్భంగా సంస్థ పనితీరుకు సంబంధించిన వివిధ విభాగాల పనితీరు ఆర్థిక ఫలితాలను సీఈవో దొరైస్వామి విడుదల చేశారు. సంస్థ పన్నుల అనంతర లాభం గత ఆర్థిక సంవత్సరంలో ఇదే సమయానికి రూ.29, 138 కోట్లుగా ఉండగా 16.68శాతం వద్ధితో ఈ ఆర్థిక సంవత్సరం డిసెంబరు..25తో ముగిసిన కాలానికి రూ. 33, 998 కోట్లుగా నమోదు చేసింది. ఇక వ్యక్తిగత కొత్త పాలసీల ఆదాయం విషయంలో గత ఏడాది ఇదే సమయానికి రూ.42, 441 కోట్లు ఉండగా ఈ ఆర్థిక సంవత్సరంలో 9 నెలల కాలానికి 5.89 వృద్ధితో 44, 941 కోట్లుగా నమోదు చేసింది.

మొత్తం ప్రీమియం ఆదాయం విభాగంలో 9.02 శాతం వృద్ధితో రూ. 3, 71, 239 కోట్ల ఆదాయాన్ని సమకూర్చుకుంది. 27.96శాతం వృద్ధితో వీఎన్‌బీ (నెట్) విభాగంలో రూ. 8288 కోట్ల ఆదాయాన్ని గడించింది.

# గ్రామ పంచాయతీలకు గుడ్‌న్యూస్

## 15వ ఆర్థిక సంఘం నిధుల విడుదలకు కేంద్రం ఉత్తర్వులు

## తొలి విడతగా రూ.259.36 కోట్లు విడుదల

## మిగిలిన నిధులను తక్షణమే విడుదల చేయాలని మంత్రి సీతక్క విజ్ఞప్తి

**హైదరాబాద్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:** గ్రామాల అభివృద్ధికి కీలకమైన 15వ ఆర్థిక సంఘం నిధుల విడుదలకు కేంద్ర ప్రభుత్వం ఎట్టకేలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. కేంద్ర ఆర్థిక శాఖ ఉత్తర్వుల మేరకు గ్రామ పంచాయతీలకు తొలి విడతగా రూ. 259.36 కోట్లను విడుదల చేసింది. ఇది రాష్ట్ర గ్రామ పంచాయతీలకు ఊరటనిచ్చే పరిణా మమని పంచాయతీరాజ్‌శాఖవర్గాలు చెబుతున్నాయి. పంచాయతీ ఎన్నికల జాప్యంతో రెండేళ్లుగా నిధులు నిలిచిపోయాయి. 2024-25, 2025-26 ఆర్థిక సంవత్సరాలకు సంబంధించిన 15వ ఆర్థిక సంఘం నిధులు రాష్ట్రానికి రావాల్సి ఉన్నప్పటికీ పలు కారణాల వల్ల గత రెండేళ్లుగా నిలిచి పోయాయి. బీసీ రిజర్వేషన్ల పెంపు అంశం, దానిపై వచ్చిన సుప్రీంకోర్టు తీర్పు కారణంగా గ్రామ పంచాయతీ ఎన్నికలు ఆలస్యం కావడం ఈ జాప్యానికి ప్రధాన కారణంగా మారింది.

ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీ ఎన్నికలు పూర్తయిన తరువాతే పెండింగ్ నిధులు విడుదల చేస్తామని స్పష్టంగా ప్రకటించింది. కేంద్ర పెద్దలతో రాష్ట్ర పంచాయతీ గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి సీతక్క పలు దఫాలు చర్చలు జరిపారు.

గ్రామ స్థాయిలో అభివృద్ధి పనులకు ఆటంకాలు ఎదురు కావడం, ప్రజలకు కలుగుతున్న అసౌకర్యాన్ని కేంద్రం దృష్టికి తీసుకెళ్లి నిధులు వెంటనే విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. మార్చి 31 లోపు నిధులు విడుదల కాకపోతే నిధులు శాశ్వతంగా రద్దయ్యే ప్రమాదం ఉండటంతో ప్రక్రియను వేగవంతం చేశారు. పంచాయతీ ఎన్నికలు పూర్తికావడంతో పెండింగ్ నిధులు వెంటనే విడుదల చేయాలంటూ మంత్రి సీతక్క కేంద్ర ప్రభుత్వానికి లేఖలు రాశారు. కేంద్ర శాఖలతో నిరంతర సంప్రదింపులు జరిపారు. అదే సమయంలో రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఎన్. శ్రీధర్, ఇతర అధికారులు కూడా నిరంతరంగా కేంద్రంతో ఉత్తర ప్రత్యుత్తరాలు జరిపి నిధుల విడుదలకు కృషి చేశారు. ఈ ప్రయత్నాల ఫలితంగా కేంద్ర ప్రభుత్వం 15వ ఆర్థిక సంఘం నిధుల విడుదల ప్రక్రియను ప్రారంభించింది.

# గ్యారంటీ స్కీంలు నిల్.. స్కాంలు ఫుల్

## రేవంత్‌రెడ్డి స్కామ్ పేరుతో క్యాలెండర్‌ను విడుదల చేసిన హారీశ్‌రావు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్,ఫిబ్రవరి5:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన తీరుపై బిఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీష్‌రావు తీవ్ర స్థాయిలో విరుచుకు పడ్డారు. నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్ లేదు కాని స్కాం క్యాలెండర్ మాత్రం ఇచ్చారని ఆరోపించారు. గ్యారంటీ స్కీంలు నిల్..స్కాంలు ఫుల్ అంటూ ఆరోపించారు. 12 నెలల్లో 12 స్కాంలకు పాల్ప డారని విమర్శించారు. ఈ మేరకు గురువారం తెలంగాణ భవన్‌లో రేవంత్‌రెడ్డి స్కామ్ పేరుతో క్యాలెం డర్‌ను విడుదల చేశారు.




నెలనెలా ఉద్యోగాలు ఇస్తా.. జాబ్ క్యాలెండర్ తెస్తానని నిరుద్యోగులను నమ్మించి ఓట్లు పొందారని ఆరోపించారు. జనవరిలో సివిల్ సప్లై స్కాం, ఫిబ్రవరిలో ఎన్‌టీపీసీ ఫ్లైయాస్ స్కాం, మార్చిలో స్కాండ్ స్కాం, ఏప్రిల్‌లో ఆర్టీసీ కాంట్రాక్టర్ల స్కాం, మేలో బామ్మర్దికిచ్చిన అమృత్ టెండర్లలో, జూన్‌లో ఫోర్త్ సిటీ, జులైలో లగచర్ల సెంట్రల్ వర్సిటీ, ఆగస్టులో పీజీ మెడికల్ సీట్ల స్కాం, సెప్టెంబర్‌లో రూ.5లక్షల కోట్ల హిల్ టీపీ ఇండ్రస్టియల్ భూములు, అక్టోబర్‌లో పవర్, నవంబర్‌లో సింగరేణి, డిసెంబర్‌లో కేఎల్ఎస్ఆర్ స్కాంలకు పాల్పడ్డారని ఆరోపించారు. రైతుల గురించి ముఖ్యమంత్రి ఒక్కడు నాడుకూడా మాట్లాడలేదని విమర్శించారు. గురుకులాల్లో పాముకాటులతో, కల్తీ ఆహారంతో పిల్లల ప్రాణాలు పోతుంటే రేవంత్ రెడ్డి మాట్లాడిండా? అంటూ ప్రశ్నించారు. 20లక్షల మంది విద్యార్థులకు సంబంధించిన ఫీజు రీయింబర్స్‌మెంట్ ఊసు కూడా ఎత్తడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలపై మాట్లాడకుండా కేసీఆర్‌పై మీద మాత్రం బూతులు మాట్లాడుతాడని ఎద్దేవా చేశారు

# దిగివస్తున్న చికెన్ ధరలు

## పది రోజుల్లో రూ.100 మేర తగ్గుదల

## ప్రస్తుతం కేజీ చికెన్ రూ.240కే

## కోడిగుడ్ల ధరలు సైతం తగ్గుముఖం

**హైదరాబాద్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:** రెండు నెలలుగా కొండెక్కి కూర్చున్న చికెన్ ధరలు దిగివస్తున్నాయి. అదే సమయంలో కోడిగుడ్ల ధరలు సైతం తగ్గుముఖం పట్టాయి. ధరలు దిగివస్తుండడంతో మాంసాహారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. మొన్నటివరకు వరుసగా పండుగలు, జాతరలు, సెలవులు ఉండటంతో చికెన్ ధరలు భారీగా పెరిగాయి. గత నెలలో సంక్రాంతి, మేడారం జాతర ఉండటంతో వివిధ ప్రాంతాలకు కోళ్ల సరఫరా పెరిగిపోయింది. డిమాండ్ ఎక్కువగా ఉండటం, కోళ్ల ఉత్పత్తి తక్కువగా ఉండటంతో ధరల్లో పెరుగుదల నమోదైంది. ప్రస్తుతం పండగల సీజన్ ముగియడంతో చికెన్ డిమాండ్ తగ్గింది. దీంతో గత కొద్దిరోజులుగా చికెన్ ధరలు తగ్గుతూ వస్తోండటంతో సామాన్యులకు భారం తగ్గుతోంది. గత నెలలో చికెన్ ధరలు పెరిగాయి. సంక్రాంతి సందర్భంగా కేజీ బ్రాయిలర్ చికెన్ ధర రూ.350 పలికింది. అయితే గత పది రోజులుగా ధరలు తగ్గుముఖం పడుతు న్నాయి. కోళ్ల ఉత్పత్తి పెరగడం, డిమాండ్ తగ్గడంతో చికెన్ ధరలు దిగివస్తు న్నాయి. ప్రస్తుతం కిలో చికెన్ రూ.240కే లభిస్తోంది. గత నెలతో పోలిస్తే కిలోపై ఏకంగా రూ.100 మేర ధర తగ్గడం గమనార్హం. ప్రస్తుతం రిటైల్ మార్కెట్‌లో లైవ్ చికెన్ రూ.140గా కొనసాగుతోండగా డ్రెస్డ్ రూ.220గా ఉంది. స్కిన్‌లెస్ కేజీ చికెన్ రూ.240 నుంచి 250 మధ్య పలుకుతోంది. ప్రస్తుతం కోళ్ల ఫారాల్లో ఉత్పత్తి పెరడంతో కోళ్ల లభ్యత కూడా ఎక్కువగా ఉంది. దీంతో చికెన్ ధరలు తగ్గినట్లు వ్యాపారులు చెబుతున్నాయి. ఇక కోళ్ల ఉత్పత్తి మరింతగా తగ్గితే ధరలు ఇంకా ఎక్కువగా తగ్గే అవకాశముందని పేర్కొంటు న్నారు. కాగా. చికెన్ ధరలతోపాటు కోడిగుడ్ల ధరలు కూడా తగ్గుముఖం పడుతున్నాయి. మొన్నటివరకు ఒక్కో కోడిగుడ్డు రూ.9 వరకు పలకగా పది రోజులుగా ధరలు తగ్గుతూ వస్తోన్నాయి. రెండు నెలలపాటు రూ.9 వద్ద గుడ్ల ధరలు కొనసాగాయి. అయితే ఇప్పుడు ధరలు ఒక్కసారిగా తగ్గాయి. ప్రస్తుతం ఒక్కో గుడ్డు రూ.6కే లభిస్తోంది. ఇప్పుడు చికెన్ ధరతో పాటు కోడిగుడ్ల ధరలు కూడా అమాంతం తగ్గిపోతున్నాయి. దీంతో సామాన్యులపై ఇంటి ఖర్చుల భారం తగ్గుతుంది.



## భగవంతుడితో పెట్టుకున్నవాడు సర్వనాశనం అయిపోతాడు

### - డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

**విజయవాడ.ఫిబ్రవరి5,ప్రభాతవార్తప్రతినిధి:** దేవుడి విషయంలో పరమ పాపం చేసి తాము తప్పు చేయలేదని బొంకే వాళ్ళకు భగవంతుడు ఎంత మాత్రం క్షమించడని,వాళ్ళకు ప్రజా తిరస్కారం శాశ్వతంగా ఉంటుందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఉద్ఘాటించారు.భగవంతుడుపై పగ పట్టి ఏడుకొండల్ని రెండు కొండలుగా చిత్రీకరించిన నేపథ్యం వైఎస్సార్సీపీది అని పవన్‌కల్యాణ్ ఆరోపించారు. భగవంతుడితో పెట్టుకున్నవాడు సర్వనాశనం అయిపోతాడు తప్ప బతికి ఉన్న దాఖలాలు లేవని అన్నారు. ఇప్పటికైనా చేసిన మహాపాపానికి దేవుణ్ణి క్షమాపణ కోరకుంటే మట్టి కరిసిపోతారని మండిపడ్డారు. భగవంతుడికి మోకరిల్లే వరకూ విషయాన్ని వదిలిపెట్టమని ఆయన హెచ్చరించారు. సీఎం చంద్రబాబుతో కలసి నిర్వహించిన మీడియా సమావేశంలో పవన్ ఉద్వేగంగా మాట్లాడుతూ తిరుమల లడ్డు కల్తీ వ్యవహారంపై ఎలా ముందుకు వెళ్లాలనే అంశంపై కూటమి నేతలు సమావేశమై చర్చించారు.హిందూ ధర్మాన్ని కాపాడే విషయంలో చాలా స్పష్టంగా ఉన్నామని పవన్‌కల్యాణ్ స్పష్టం చేశారు.

## తొక్కిసలాట ఘటన నివేదిక

# బుట్టదాఖలేనా?



2025 జనవరిలో ఘటన

**తిరుపతి,ఫిబ్రవరి 5ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో పదిరోజుల వైకుంఠద్వార దర్శనాలకు సామాన్యభక్తులను అనుమతించడంలో నిర్దేశిత టైమ్‌స్లాట్ టోకెన్ జారీకి ముందే 2025 జనవరిలో తిరుపతిలో చోటుచేసుకున్న తొక్కిసలాట ఘటనపై విశ్రాంత జడ్జి దర్యాప్తు నివేదికలు బుట్టదాఖలయ్యాయా అనే ప్రశ్నల చర్చసాగుతూనే ఉంది. ఈ ఘటనలో తొలిరోజుల్లోనే టిటిడిలో కీలక అధికారులను బదలీ చేయడం, చివరకు పోలీసుయంత్రాంగంపై ఆ ప్రభావంచూపింది. గత ఏడాది జనవరి 8వతేదీ టోకెన్ల జారీకి ముందే సరైన సౌకర్యాలు కల్పించకపోవడం,భద్రత అంతంమాత్రంగానే ఉండటంతో తొక్కిసలాట జరిగిందనే ప్రధాన కారణాలను బాధితులు ఏకంగా సిఎం చంద్రబాబుకు, డిసిఎం పవన్‌కల్యాణ్‌కు, చివరకు విచారణ కమిటీ విశ్రాంత న్యాయమూర్తికి వెల్లడించారు. ఏకంగా ఆరుగురు భక్తులు విశాఖపట్నం తాటిచెట్లపాలెంకు చెందిన లావణ్యస్వాతి(37), కంచర్లపాలెంకు చెందిన శాంతి(35), మద్దెలపాలెంకు చెందిన రజని(47), నరసరావుపేట రామచంద్రాపురంకు చెందిన బాబునాయుడు(51), తమిళనాడు సేలంజిల్లా మేదారిగ్రామంకు చెందిన మల్లిగ(50), పొల్లాచ్చికి చెందిన నిర్మల(45) ప్రాణాలు కోల్పోయారు. యాభైమందికిపైగా క్షతగాత్రులైన విషయం తెలిసిందే. ఆ రోజు తిరుపతిలో భక్తుల రద్దీ నియంత్రణలో టిటిడి అధికారులు, పోలీసుఅధికారుల అతివిశ్వాసంతోనే విషాద ఘటన జరిగిందనేది చివరకు తేల్చారు. ఈ ఘటనపై పూర్తి స్థాయిలో సమగ్ర విచారణకు రాష్ట్ర ప్రభుత్వం విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ ఎం. సత్యనారాయణమూర్తిని నియమించింది. ఆయన ఏకంగా పది పదకొండునెలలు ఈ ఘటనపై సమగ్రంగా క్షేత్రస్థాయిలో కూడా దర్యాప్తు చేశారు. చివరకు నివేదికలను ప్రభుత్వానికి అందజేశారు. తిరుపతి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రత్యేక ఛాంబర్ నుండి విచారణ చేపట్టారు. వైకుంఠద్వార దర్శన టోకెన్ల జారీకి ముందే చోటుచేసుకున్న తొక్కిసలాటకు కారణాలు, అక్కడ భద్రత ఏర్పాట్లపై సంబంధిత పోలీసు,రెవెన్యూ, టిటిడి అధికారుల నుండి వివరాలు సేకరించారు.ఘటన జరిగిన బైరాగిపట్టెడ పద్మావతి ఉద్యానవనం,సత్యనారాయణపురం ప్రాంతాల్లో ప్రజలను కలసి వివరాలను రాబట్టారు. ఇదంతా ఒక నివేదిక రూపంలో సమర్పించారు. ఎక్కడికక్కడ పోలీసులు, విజిలెన్స్ సెక్యూరిటీ సిబ్బంది అప్రమత్తంగా లేకపోవడంతో ఒక్కసారిగా నిరీక్షణ ప్రాంతం నుండి క్యూలైన్లలోనికి చేరుకునేందుకు తోపులాట ,చివరకు తొక్కిసలాట జరిగిందనేది నిర్ధారించారు. బైరాగిపట్టెడలో బందోబస్తు ప్పటి తిరుపతి క్రైమ్ డిఎస్పీ రమణకుమార్, పూర్వ టిటిడి గోశాల డైరెక్టర్ డాక్టర్ హరనాథరెడ్డి సస్పెన్షన్ వేటుపడింది. కమిటీలోని జస్టిస్ సత్యనారాయణమూర్తి పూర్వ టిటిడి ఇఒ,పూర్వ టిటిడి జెఇఒ,జిల్లా కలెక్టర్‌ను,పోలీసు అధికారులను లోతుగా విచారణ చేసి వివరాలు రికార్డు చేశారు. ఆ తరువాత ప్రత్యక్షసాక్షులు, బాధితులనుండి కూడా సమాచారం రాబట్టి నివేదికగా తయారుచేశారు. భక్తుల భద్రతలో, రద్దీని నియంత్రించడంలో టిటిడి అధికారులు, బందోబస్తు నిమిత్తం జిల్లావ్యాప్తం నుండి వచ్చిన పోలీసులు, రెవెన్యూ విభాగం విధుల్లో పూర్తిగా విఫలమైందనేది విచారణ కమిషన్‌కు అందిన సమాచారం. ఆఫ్‌లైన్‌లో టోకెన్ల జారీకి ముందు తగిన జాగ్రత్తలు, ఏర్పాట్లు, సౌకర్యాలు కల్పించలేకపోవడమే తొక్కిసలాటకు కారణమని పలువురు బాధితులు విచారణ కమిషన్ విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ సత్యనారాయణమూర్తికి విన్నవించారు. ఈ నివేదిక ఆధారంగా గత ఏడాది ఘటనకు కొందరు సిఐలు, ఎస్‌ఐలపై చర్యలకు సిఫార్సు చేశారా?లేదా అందులోని ప్రధాన వివరాలపై ఇంతవరకు చర్యలు లేకపోవడం దేనికి సంకేతమనేది రాజకీయవర్గాల్లోనూ చర్చగా మారింది. ఇంతకీ గత ఏడాది జనవరి 8న తిరుపతిలో జరిగిన తొక్కిసలాట ఘటనలో ఎవరెవరి తప్పిదమనేది ఇప్పటికీ తేలని విషయాలు. ఈ ఘటన నివేదికలు ఏమయ్యాయనేది సందిగ్ధతే.

**-విశ్రాంత జడ్జి దర్యాప్తులో వెల్లడైన లోపాల అంశాలేమిటి?**

## తిరుమల సమాచారం

### 15న తిరుమలలో రుద్రుడికి విశేష అభిషేకాలు



**తిరుమల,ఫిబ్రవరి 5ప్రభాతవార్తప్రతినిధి:** శేషాచలంకొండల్లో తిరుమలక్షేత్ర పాలకుడుగా రుద్రుడు కొలువై పూజలందుకుంటున్నాడు. హిందూ పుణ్యక్షేత్రం తిరుమలలో వరాహస్వామి క్షేత్రప్రాధాన్యత సంప్రదాయం. అయితే శ్రీనివాసుడు కొలువైన చోట రుద్రుడు కూడా క్షేత్ర పాలకుడుగా వెలియడం విశేషం.తిరుమల గోగర్భం సమీపంలో రుద్రుడికి 15వతేదీ ఆదివారం మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా విశేష అభిషేకాలు, పూజలు నిర్వహించనున్నారు. దేవదేవుని ఆలయం నుండి ఆలయ మర్యాదలతో అధికారులు, అర్చకులు కాలినడకన క్షేత్రపాలక శిల వద్దకు చేరుకుని, విశేష ప్రత్యేక అభిషేకాలు జరిపిస్తారు.

### టిటిడి నూతన ఇఒ ముద్దాడ రవిచంద్ర నేడు బాధ్యతలు



**తిరుమల,ఫిబ్రవరి 5ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి నూతన ఇఒగా నియమితులైన ముద్దాడ రవిచంద్ర గురువారం మధ్యాహ్నం తిరుపతికి చేరుకున్నారు. ఆయనకు తిరుపతిలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సలిజామల వెంకటేశ్వర్, జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు,జిల్లా సంయుక్త కలెక్టర్ ఆర్.గోవిందరావు తదితరులు స్వాగతం పలికారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న భక్తుల సూచనలు స్వీకరించి టిటిడి సేవలు మెరుగుపరచడంపై ఒకింత దృష్టి సారించనున్నారు. నేటి ఉదయం ఆయన తిరుమల ఆలయంలో ఇఒగా బాధ్యతలు చేపట్టనున్నారు.

### తెరచుకున్న బంగారు డాలర్ల అమ్మకాల కౌంటర్

#### - వారం రోజులు స్థిరంగా ధరలు




**తిరుమల,ఫిబ్రవరి 5ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలలో భక్తుల సౌలభ్యం కోసం నిర్వహిస్తున్న బంగారు,వెండి డాలర్ల విక్రయాల కౌంటర్ ఎట్టకేలకు తెరచుకుంది. ఇక్కడ మార్కెట్‌లో వాటి ధరలకు అనుగుణంగా భక్తులకు అవసరమైన డాలర్ల అమ్మకాలు చేస్తారు. ఈ మేరకు ధరల్లో తేడాతో కొద్దిరోజులు ఈ కౌంటర్‌ను టిటిడి మూసివేంది. చివరకు గురువారం ఉదయం నుండి కౌంటర్‌ను తెరచి భక్తులకు దేవుని ప్రతిమతో విక్రయించే డాలర్ల అందుబాటులో ఉంచింది. ఈనెల 10వతేదీ వరకు ఒకే ధరపై పలు రకాల డాలర్లు అమ్మకాలు భక్తులకు అందుకునే వెసలుబాటు కలిగింది. 2గ్రాముల బంగారు డాలర్ ధర 30,828 రూపాయలుగా, 5గ్రాముల బంగారు డాలర్ 74,799 రూపాయలు, 10గ్రాముల బంగారుడాలర్ ధర 1,47,852రూపాయలుగా నిర్ణయించి అమ్మకాలు చేస్తున్నారు. అలాగే 5గ్రాముల వెండి డాలర్‌ను 1,648రూపాయలకు, 10గ్రాముల డాలర్ 3,132రూపాయలు, 50గ్రాముల వెండి డాలర్‌ను 15,002రూపాయలకు విక్రయిస్తున్నారు. ఈనెల 10వతేదీ వరకు ఇదే దరలు నిర్ణయించబడింది. శ్రీవారి భక్తులు ఎంతో పవిత్రంగా, భక్తితో కొనుగోలుచేసి ధరించడం సాంప్రదాయం. భక్తులు 50వేల రూపాయలు పైగా విలువైన డాలర్లు కొనుగోలు చేస్తే పాన్‌కార్డును తప్పనిసరిగా (జిరాక్స్‌కాఫీ)సమర్పించాల్సి ఉంటుంది.

### లోటుపాట్లు లేకుండా భద్రత ఏర్పాట్లు

#### కపిలేశ్వరస్వామి ఆలయం వద్ద టిటిడి, పోలీసుల పరిశీలన



**తిరుమల,ఫిబ్రవరి 5ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడికి అనుబంధంగా తిరుపతిలోని ప్రముఖ శైవాలయం కపిలేశ్వరుని ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు ఆరంభం కానుండటంతో భక్తులకు లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లుకు అధికారులు సిద్దమయ్యారు. ఆలయం వద్ద భక్తులను అనుమతించే విషయం, క్యూలైన్లు, వాహన సేవల సమయంలో ఊరేగింపు, క్రమబద్ధీకరణ, ట్రాఫిక్ నియంత్రణ అంశాలపై గురువారం సాయంత్రం తిరుపతి జిల్లా ఎస్పీ లంకెలసుబ్బరాయుడు, టిటిడి సివిఎస్‌ఒ కెవి మురళీకృష్ణ, తిరుపతి డిఎస్పీ భక్తవత్సలం, అలిపిరి సిఐ పివిఎస్ రామకిశోర్‌తో కలసి అధికారులు ఏర్పాట్లపై సూచనలు చేశారు. 8వతేదీ నుండి ప్రారంభంకానున్న బ్రహ్మోత్సవాల్లో ఆలయంలోపల భద్రతపై కూడా పరిశీలన చేసి సూచనలచ్చారు.

## కల్తీ లడ్డూ వ్యవహారంలో వైఎస్సార్సీ నేతలు తమకుతాము క్లీన్ చిట్ ఇచ్చుకోవటం దుర్మార్గం

### - బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్

**విజయవాడ.ఫిబ్రవరి 5,ప్రభాతవార్తప్రతినిధి:**కల్తీ లడ్డూ వ్యవహారంలో దేవుడినే మోసగించిన వైఎస్సార్సీపీ నేతలు తమకు తాము క్లీన్ చిట్ ఇచ్చుకోవటం దుర్మార్గమని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ ధ్వజమెత్తారు. సీఎం చంద్రబాబు,డీసీఎం పవన్ కల్యాణ్‌తో కలిసి ఏర్పాటు చేసిన కూటమి పక్షాల మీడియా సమావేశంలో మాధవ్ మాట్లాడుతూ సొంత మాధ్యమాల ద్వారా నిజాలను కప్పిపెట్టి ప్రజలను మభ్యపెట్టాలని వైఎస్సార్సీపీ చూస్తుందన్నారు.ప్రజలను దోచుకున్నది కాక,దేవుడి దోచుకోవాలని చేసిన ఆరితెరిన దొంగలు వైఎస్సార్సీపీ నేతలన్నారు.తిరుమల తిరుపతిలో అన్యమతస్థుల ప్రాబల్యం పెంచి దానిని ఓటు బ్యాంకుగా మార్చుకునే కుట్రకు వైఎస్సార్సీపీ తెరలేపిందని ఆయన ఆరోపించారు. అన్యమతస్థుల ప్రాబల్యం వైఎస్సార్సీపీ పెంచే కుట్రలను రాజీలేకుండా కూటమి ప్రభుత్వం అడ్డుకుంటోందని తెలిపారు.

## శ్రీశైలానికి నకిలీ నెయ్యి సరఫరా అయింది: చైర్మన్ పట్టాభిరామ్




పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతున్న పట్టాభిరామ్

**శ్రీశైలంప్రాజెకు,ఫిబ్రవరి05,ప్రభాతవార్త:** శ్రీశైలం మహాపుణ్యక్షేత్రంకు 3లక్షల 25 వేల టన్నుల నకిలీ నెయ్యి సరఫరా అయిందని స్వచ్ఛాంధ్ర కార్పోరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ వెల్లడించారు. గురువారంశ్రీశైలంకు చేరుకున్న ఆయన దేవస్థానం కార్యలయ భవనంలోని సమావేశ మందిరములో దేవస్థానంలో సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్‌పై ఆదికారులతో సమీక్షించారు.అనంతరం విలేఖర్లతో మాట్లాడారు.మే 2022 నుండి ఏప్రిల్ 2023 దాదాపు 11 నెలలపాటు నకిలీ నెయ్యిని సరఫరా చేసారని ఆరోపించారు.ఈ కాలవ్యవదిలో 11 కోట్ల రూపాయల విలువైన నకిలీ నెయ్యి ఏ బోలేబాబా డైరి అయితే తిరుమల్లో పాపానికి వడిగట్టిందో అదే డైరి నుండి రాజేష్ కార్పోరేషన్ అనే సంస్థ ద్వారా శ్రీశైలదేవస్థాన ఒకు కూడా నకిలీ నెయ్యి సరఫరా చేసారని తెలియడం చాల బాధ కలిగిందన్నారు.వైస్ జగన్ ముఖ్యమంత్రిగా ఉన్నటువంటి ప్రభుత్వం అనాడు హిందూ దేవాలయాలపై చేసిన దాడులు,వారు చేసిన అవినీతి,వారు చేసిన పాపాలు కోట్లాది మంది హిందువుల మనోబావాలు తీవ్రంగా గాయపరుస్తున్నాయని వ్యాక ్యనించారు.ఒక మతంపట్ల వారు చేసిన దాడి రధాలు తగలబెట్టడం,విగ్రహాలను ధ్వంసం చేయడం ఇటువంటి పాపాలకు వడిగట్టడం స్వామివారి ప్రసాదాలకు ఉపయేగించే పధార్ధలు కూడా ఇటువంటి పాపాలు చేస్తారా అని అన్నారు.కొంచం కూడా భయం కూడా లేకుండా అక్కడ వేంకటేశ్వరస్వామివారి సన్నిదిలో ఇక్కడేమో శివయ్య సన్నిదిలో ఈ రకమైన పాపాలు చేయడం ఇవని ్న క్షమించరాని పాపాలు స్వామివారు అగ్రహానికి గత ఎన్నికల్లో గురిఅయ్యారన్నారు.శ్రీశైలదేవస్థానంలో జరిగిన నకిలీ నెయ్యి సరఫరా గురించి ట్రస్ట్‌బోర్డు ఉన్నది కనుక వారి పరిదిలో వారు విచారణ జరుపుతారని అన్నారు.ప్రభుత్వ పరంగా చర్యలు కఠినంగా తీసుకుంటుందని చెప్పారు.ఎన్‌డిఏ ప్రభుత్వం,కూటమి ప్రభుత్వం దేశంలోని అన్ని మతాలను గౌరవిస్తూ ఎవరి మనోబావాలు కూడా ఇబ్బంది కలుగకుండా పరిపాలన చేయడం జరుగుతుందని

## రాష్ట్రంలో ఎఫ్‌సిఐకి 14.35 లక్షల టన్నుల సామర్థ్యం గల గోదాములు

**విజయవాడ,ఫిబ్రవరి5,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో ఎఫ్‌సీఐకి 14.35 లక్షల టన్నుల సామర్థం గల గోదాములు ఉన్నట్లు కేంద్ర ఆహారం, ప్రజాపంపిణీ వ్యవహారాలశాఖ సహాయమంత్రి నిమున్‌బెన్ జయంతిభాయ్ బంభానియా తెలిపారు.ఇవన్ని కేంద్ర ప్రభుత్వ పరిధిలోకి వచ్చే ఆహార ధాన్యాల నిల్వల కోసమని తెలిపారు. ఇవికాకుండా ఎఫ్‌సీఐ కేంద్ర గోదాముల కార్పొరేషన్ నుంచి 39.38 లక్షల టన్నుల సామర్థం గల గోదాములను అద్దెకు తీసుకొందని ఆయన వెల్లడించారు. లోక్‌సభలో రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి అడిగిన ప్రశ్నకు ఆమె సమాధానం ఇచ్చారు. ఫుడ్ కార్పొరేషన్ ఇండియా (ఎఫ్‌సీఐ)కి కాకినాడ పరిధిలో 90,132 టన్నులు, రాజమండ్రిలో 1,05,792 టన్నుల సామర్థం ఉన్న గోదాములు ఉన్నట్లు వివరించారు. కేంద్ర గోదాముల కార్పొరేషన్‌కు రాజమండ్రిలో 51,895 టన్నులు, కాకినాడలో 29,943 టన్నుల నిల్వ సామర్థం ఉన్న గోదాములు ఉన్నట్లు చెప్పారు. ఇక ఏపీలో 2,51,753 కిలోమీటర్ల మేర పొడవైన ఓఎఫ్‌సీ నిర్మాణం పూర్తి అయినట్లు కేంద్ర కమ్యూనికేషన్ల శాఖ సహాయమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. ఆయన లోక్‌సభలో ఒక ప్రశ్నకు సమాధానంగా ఈ విషయం చెప్పారు. రాష్ట్రంలో 2,759 గ్రామాలు 4జీ కనెక్షన్ల పరిధిలోకి వచ్చినట్లు వెల్లడించారు.



## కేన్సర్‌తో పోరాడుతూ వాహిని మృతి

### సినిమాలతోపాటు పలు సీరియల్స్‌లోనూ నటించిన వాహిని

**విజయనగరం, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :** సినీ నటి వాహిని కన్నుమూశారు. కొంతకాలంగా కేన్సర్ మహమ్మారితో పోరాడుతున్న ఆమె తన స్వస్థలం విజయనగరంలో తుదిశ్వాస విడిచారు. ఈ విషయాన్ని సినీ నటి కరాటే కళ్యాణి వెల్లడించారు. వాహిని మృతి పట్ల సహ నటీనటులు, సినీ అభిమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 48యేళ్ళ వాహిని విజయనగరంలో జన్మించారు. తెలుగుతోపాటు పలు తమిళ చిత్రాల్లో కూడా ఆమె నటించారు. సహాయ నటిగా మంచి గుర్తింపుపొందారు. సినిమాలతో పాటు బుల్లి తెరపై ఆమె సందడి చేశారు. అనేక ప్రేక్షకాదరణ పొందిన సీరియల్స్ లో ఆమె నటించారు. సీరియల్స్‌లో ఎంతో క్రేజ్ తెచ్చుకున్నారు.

## విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసు సిబ్బంది కుటుంబాలకు అండగా ఉంటాం : డిజిపి హరీష్‌కుమార్ గుప్తా

### - పోలీసు సిబ్బంది కుటుంబాలకు ప్రమాదబీమా చెక్కులను అందించిన డిజిపి




పోలీసు సిబ్బంది కుటుంబాలకు ప్రమాదబీమా చెక్కులను అందిస్తున్నడీజీపీ హరీష్‌కుమార్ గుప్తా

**విజయవాడ.ఫిబ్రవరి5,ప్రభాతవార్తప్రతినిధి:** విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసు సిబ్బంది కుటుంబ సభ్యులకు అన్ని విధాలుగా అండగా నిలుస్తామని డీజీపీ హరీష్ కుమార్ గుప్తా తెలిపారు. రాష్ట్రంలోని వేర్వేరు జిల్లాల్లో విధుల్లో ఉండగా వివిధ ప్రమాదాల్లో మరణించిన పోలీసు సిబ్బంది కుటుంబాలకు డీజీపీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో చెక్కులను అందజేశారు. బాపట్ల ఇంటెలిజెన్స్ విభాగంలో విధులు నిర్వహిస్తూ ప్రమాదవశాత్తు మరణించిన హెడ్ కానిస్టేబుల్ కీర్తి వెంకటరాజు (హెచ్.సీ నం. 1924) కుటుంబానికి రూ.1,11,00,000/చెక్కును బ్యాంక్ ఆఫ్ బరోడా పోలీస్ శాలరీ ప్యాకేజ్ లో భాగంగా కీర్తి వెంకటరాజు భార్య పెరుగు నన్నూరమ్మకు డీజీపీ హరీష్ కుమార్ గుప్తా అందజేశారు.అదేవిధంగా రాష్ట్రంలోని వేర్వేరు జిల్లాల్లో వివిధ పోలీస్ స్టేషన్లలో విధులు నిర్వహిస్తూ... ప్రమాదవశాత్తు మరణించిన పోలీసు సిబ్బంది కుటుంబాలకు న్యూ ఇండియా అష్యూరెన్స్ కంపెనీ గ్రూప్ పర్సనల్ యాక్సిడెంటల్ ఇన్స్యూరెన్స్ (జీపీఏఐ) లో భాగంగా ప్రమాదాల్లో మరణించిన పోలీసుల కుటుంబ సభ్యులకు డీజీపీ చెక్కులను అందజేశారు. అనంతపురం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వర్తిస్తూ ప్రమాదవశాత్తూ మరణించిన పోలీస్ కానిస్టేబుల్ ఎ.సతీష్ కుమార్ (పీసీ, నం. 3168) కుటుంబానికి రూ.20.65 లక్షలు. డిస్ట్రిక్ట్ ఆర్మ్డ్ రిజర్వులో విధులు నిర్వరిస్తూ యాక్సిడెంటులో మృతిచెందిన ఏఆర్ కానిస్టేబుల్ ఎం. నిరీక్షణ బాబు (పీసీ. నం. 2057) కుటుంబానికి రూ.20.37 లక్షలు.ముచ్చుమర్రి పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వర్తిస్తూ ప్రమాదవశాత్తు మరణించిన హెడ్ కానిస్టేబుల్ ఎం.నగేష్ (హెచ్. సీ. నం. 2838)

కుటుంబానికి రూ.20.45 లక్షలు.ఇంటెలిజెన్స్ డీఎస్పీ ఆఫీసులో విధులు నిర్వహిస్తూ మృతి చెందిన హోం గార్డ్ ఎస్.కె కాసిం అలా (నం.1187) కుటుంబానికి రూ.10.35 లక్షలు చెక్కులు అందజేశారు.

## ట్రయల్‌కోర్టు ఆదేశాలు కొనసాగించండి

## వివేకా హత్యకేసులో సిబిఐకి సుప్రీంకోర్టు ఆదేశం

**విజయవాడ,ఫిబ్రవరి,ప్రభాతవార్తప్రతినిధి:**వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసు దర్యాప్తుపై ట్రయల్ కోర్టు ఆదేశాలను కొనసాగించాలని సీబీఐని సుప్రీంకోర్టు ఆదేశించింది. నెల రోజుల్లో పూర్తి చేయాలన్న సీబీఐ కోర్టు ఉత్తర్వును సవరించి సాధ్యమైనంత త్వరగా దర్యాప్తును పూర్తి చేయాలని స్పష్టం చేసింది. దర్యాప్తు సమయంలో ఇంకా ఎవరినైనా పిలవాల్సివస్తే దానికి ఎలాంటి అడ్డంకులు లేవని జస్టిస్ ఎంఎం సుందరేశ్ స్పష్టం చేశారు. ట్రయల్ కోర్టు ఉత్తర్వుల్లో ఆ విషయం స్పష్టంగా ఉన్నందున యథాతథంగా దర్యాప్తు కొనసాగించాలని సీబీఐని సుప్రీంకోర్టు ఆదేశించింది. మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో తదుపరి దర్యాప్తు కొనసాగించాలా? అక్కర్లేదా? అన్నది సీబీఐ స్పష్టంగా చెప్పాలని సుప్రీంకోర్టు గతంలో ఆదేశించింది. ఈ కేసులో సీబీఐ అస్పష్టంగా వ్యవహరిస్తోందని వ్యాఖ్యానించింది. ఇప్పటికైనా స్పష్టంగా ఏం కావాలో చెబితే దాని ప్రకారం ముందుకెళ్తామని తెలిపింది. అదే క్రమంలో సుప్రీం కోర్టు తాజాగా ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది. వివేకానందరెడ్డి హత్య కేసులో సీబీఐ ప్రత్యేక న్యాయస్థానం డిసెంబర్ 10న వెలువరించిన తీర్పును సవాల్ చేస్తూ ఆయన కుమార్తె సునీత దాఖలు చేసిన వ్యాజ్యకాలీన దరఖాస్తుపై సుప్రీంకోర్టు 2026 జనవరి 20 విచారణ జరిపింది. జస్టిస్ ఎం.ఎం. సుందరేష్, జస్టిస్ ఎన్ కే సింగ్ ధర్మాసనం ముందుకు సునీత దరఖాస్తు విచారణకు వచ్చింది. తన తండ్రి హత్య కేసులో విస్తృత కుట్రకోణాన్ని వెలికితీసే వరకూ సీబీఐ దర్యాప్తు జరిపేలా ఆదేశించాలని కోరినా కేవలం కిరణ్ యాదవ్, అర్జున్‌రెడ్డి అనే ఇద్దరి పాత్రపైనే దర్యాప్తునకు అనుమతిస్తూ సీబీఐ ప్రత్యేక న్యాయస్థానం ఇచ్చిన తీర్పును సునీత సవాల్ చేస్తూ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. సుప్రీంకోర్టులో ఈ వ్యాజ్యంపై విచారణ సందర్భంగా సునీత తరఫున సీనియర్ న్యాయవాది సిద్ధార్థ లూథ్రా వాదనలు వినిపించారు. తాము అడగని అంశాలను సీబీఐ కోర్టు పరిగణనలోకి తీసుకొని నిర్ణయం వెలువరించిందని కోర్టుకు వివరించారు. రూ.4 కోట్లు మనీట్రయల్‌పై దర్యాప్తు అసంపూర్తిగా జరిగిందని దానిపై లోతుగా పరిశీలించాలని కోరారు. సీబీఐ కూడా అదే చెప్పిందని గుర్తుచేశారు. నిందితుల కాల్ రికార్డుల్ని సేకరించడం వల్ల తదుపరి ప్రయోజనంలేదన్నారు.

## తిరుమల లడ్డూ కల్తీ గత పాలకులు తెలిసి చేసిన నేరం : ఆర్ధిక మంత్రి పయ్యావుల కేశవ్



**విజయవాడ.ఫిబ్రవరి 5,ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల లడ్డూ కల్తీ గత పాలకులు తెలిసి చేసిన నేరమని ఆర్ధిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ఆరోపించారు.కూటమి పక్షాల మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాజీ సీఎం జగన్, ఆయన సహచరులపై ధ్వజమెత్తారు. 2022లో వైసీపీ హయాంలోనే సీఎఫ్టీఆర్ఐ నివేదిక లడ్డూలో కల్తీ జరుగుతోందని నిర్ధారించినా నాటి టీటీడీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి నివేదికను తొక్కి పెట్టి కల్తీని 2024 వరకూ కొనసాగించారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం పరీక్ష చేయించిన ఎన్డీడీబీ ల్యాబ్ లడ్డూ కల్తీపై ఎలాంటి నివేదిక ఇచ్చిందో ఆ తరహా నివేదికే సీఎఫ్టీఆర్ఐ సంస్థ 2022లోనే వైసీపీ ప్రభుత్వానికి ఇచ్చిందని గుర్తు చేశారు. నెయ్యి అని పిలవబడే రసాయన పదార్థం తయారు చేశారు తప్ప నెయ్యే లేదన్నది నివేదికల్లో తేలిందని వెల్లడించారు. 2019లో నెయ్యి కొనుగోలు టెండర్లలో ఉన్న నిబంధనలను వైసీపీ ప్రభుత్వం సడలించటంతోనే కల్తీకి బీజం పడిందని మంత్రి వివరించారు. పాలు లేకుండా నెయ్యి తయారు చేసే విధానానికి ఊతమిచ్చేలా నిబంధనలు మార్చేశారన్నారు.

నాటి ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి పీఏ చిన్నప్పన్న నెయ్యి టెండర్లలో పాల్గొనే సంస్థలతో ఆర్థిక లావాదేవీల చర్చలు జరిపారని అన్నారు. కోట్లాది మంది వెంకటేశ్వర స్వామి భక్తుల మనోభావాలతో ముడిపడి ఉన్న వాస్తవాలు ప్రజల ముందు పెడుతున్నామని తెలిపారు. పవిత్రమైన శ్రీవారి లడ్డూ నాణ్యతపై గత ప్రభుత్వ హయాంలో అనేక ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. ఆర్గానిక్ నెయ్యి వల్ల లడ్డూ అలానే ఉంటుందని మభ్యపెట్టారని దుయ్యబట్టారు.

## ఓంకార జ్యోతిర్లింగేశ్వర శివరాత్రి ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరణ



**తిరుపతి,ఫిబ్రవరి 5ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతి జిల్లా రేణిగుంట మండలం వెదల్ల చెరువులోని ఓంకార జ్యోతిర్లింగేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి ఉత్సవాలు ఈ నెల 15వ తేదీన అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా గురువారం ఆలయ ప్రాంగణంలో శివరాత్రి ఉత్సవాలకు సంబంధించిన గోడపత్రికలను ఆవిష్కరించారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఉదయం నుండి రాత్రి వరకు స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, రుద్రాభిషేకాలు, అర్చనలు తదితర పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించనున్నట్లు తెలిపారు. 16వతేదీ గంగ గౌరీ సమేత పరశురామ స్వామివారి కళ్యాణాన్ని అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ అర్చకులు తెలిపారు.శివరాత్రి సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తిచేశామని, నిత్య అన్నదానం కూడా ఏర్పాటు చేస్తున్నామని కమిటీ సభ్యులు కృష్ణయ్య స్వామి, చంద్రశేఖర స్వామి, సింగంశెట్టి సుబ్బరామయ్య, సురేంద్ర రాజు, తొండమనాటి సుబ్రహ్మణ్యం రెడ్డి పాల్గొన్నారు.

## కల్తీ నెయ్యి డైవర్ట్‌కే అంబటి కుల రాజకీయాలు :జనసేననేత కిరణ్‌రాయల్

**తిరుపతి,ఫిబ్రవరి 5ప్రభాతవార్తప్రతినిధి:** ఆయన వైసిపి రాజకీయ అంబటి రాంబాబు కాదని త్రిబుల్ ఎక్స్ రాంబాబు అని పెట్టాలని తిరుపతి నియోజకవర్గ జనసేననేత కిరణ్‌రాయల్ ఎద్దేవాచేశారు. బూతులు మాట్లాడే ఆయన్ను సంస్కారవంతుడంటూ జగన్ కితాబునివ్వడం విడ్డూరంగా ఉందన్నాడు. అంబటి రాంబాబు త్రిబుల్ ఎక్స్ సబ్బుకు బ్రాండ్ అంబాసిడర్ గా తీసుకుంటే బాగుంటుందని సూచించారు. ఆయన పేరును త్రిబుల్ ఎక్స్ రాంబాబు గా మార్చితే జనానికి ఇంకా గుర్తుండిపోతాడని వ్యంగ్యంగా విమర్శించారు. కాపు కులానికే అంబటి మాయని మచ్చఅని,జగన్ ఆరు కిలోమీటర్ల యాత్రకు ఆరు గంటలు తీసుకోవడం కేవలం గ్రాఫిక్స్ కోసమేనని కిరణ్ ఘాటుగా విమర్శించాడు నెయ్యి కల్తీ జరిగిందని శ్రీవారి ఆలయ మాజీ ప్రధాన అర్చకుడు రమణ దీక్షితులు స్వయంగా చెబితే దాన్ని వక్రీకరించడానికి వైసిపి నాయకులు కుయుక్తులు పన్నుతారని అన్నారు. వైసీపీడైవర్షన్ పాలిటిక్స్ చేస్తోందని ఆరోపించారు భూతులు నేర్పించే యూనివర్సిటీని నెలకొల్పేందుకు వైసీపీ యోచిస్తున్నట్లు ఉందని కిరణ్ రాయల్, జనసేన నేతలు ఆకేపాటి సుభాషిణి,కిషోర్ మనోజ్,సాయి దేవ్,నవీన్,లోకేష్,సాయితో కలసి విమర్శనాస్త్రాలు సంధించారు.

# అమ్మాయిలు షాపింగ్ చేస్తున్నారా !



అమ్మాయిలెంతో ఉత్సాహంగా షాపింగ్ చేస్తున్నారా. అయితే ఈ సూచనలు.

✦ గతంలో పర్సులో నగదుతో వెళ్లేవాళ్లం. బడ్జెట్ తెలిసేది. ఫోన్‌ద్వారా చెల్లించడం వచ్చిన తర్వాత అకౌంట్‌లో ఉన్నదంతా ఖాళీ అయ్యేవరకు షాపింగ్ చేస్తూనే ఉంటాం. అలాకాకుండా ముందుగానే మన బడ్జెట్ నిర్ణయించుకొని, ఆ ప్రకారమే షాపింగ్ అన కోవాలి. ఇంటిల్లిపాదికీ ఎంత అవసరం అవుతుందో అనికాకుండా, మొత్తం మనం అనుకున్న బడ్జెట్‌లోకి వచ్చేలా జాగ్రత్తగా షాపింగ్ చేయాలి.

✦ మన దగ్గర కొనాల్సినవాటి జాబితా తప్పనిసరిగా ఉండాలి. అవసరమైన కౌంటర్లు / ఉత్పత్తులకు మాత్రమే వెళ్లి కొనాలి. లేదంటే కనిపించేవన్నీ కొనే ప్రమాదం ఉంది. క్రెడిట్‌కార్డ్‌తో చేసే షాపింగ్‌పై క్యాష్‌బ్యాక్, రివార్డులంటూ కొన్ని ప్రయోజనాలు ఉంటాయి. వాటిని తెలుసుకోవాలి. ముఖ్యంగా పండుగ సమయంలో ఇవి ఎక్కువగా కనిపిస్తాయి. వీటిని వినియోగించుకుంటే కొంత నగదును పొదుపు చేయొచ్చు. గతంలో మనవద్ద ఉండిపోయిన కూపన్లు వృథా కాకుండా ఆన్‌లైన్‌లో ఈ పండుగకు వినియోగించొచ్చేమో పరిశీలించాలి. ◻

# దీంతో అందం, ఆరోగ్యం..



కరివేపాకు.. కూరలో పడితే నేచురల్ ఫ్లేవర్ వస్తుంది. సాంబారులో వేస్తే.. అదిరిపోతుంది. పొడిగా చేసుకుంటే.. పడిపడి తినేయొచ్చు. ఆయుర్వేదంలోనూ కరివేపాకు విశేషంగా వాడుతుంటారు. ఎన్నో అనారోగ్య సమస్యలకు ఇది చెక్ పెడుతుంది. ఆరోగ్యాన్ని అందించడం మాత్రమే కాదు.. అందాన్ని రెట్టింపు చేయడంలోనూ కరివేపాకు ఎంతో సాయపడుతుంది. కరివేపాకులోని యాంటి ఆక్సిడెంట్లు, యాంటి బ్యాక్టీరియల్, యాంటి ఫంగల్ లక్షణాలు.. మచ్చల్లేని, కాంతిమంతమైన చర్మాన్ని అందిస్తాయి. మెరుస్తున్న చర్మం సొంతం కావాలంటే.. కరివేపాకు ఫేస్‌ప్యాక్స్ ట్రై చేయొచ్చు. కరివేపాకులను నీటిలో ఉడకబెట్టి.. చల్లారాక మిక్సీలో వేసి పేస్ట్‌లా తయారు చేసుకోవాలి. ఈ మిశ్రమానికి ఒక టేబుల్ స్పూన్ తేనె కలిపి.. ముఖం, మెడ, చేతులపై రాసుకోవాలి. 15 నిమిషాల తర్వాత కడిగేసుకుంటే.. ముఖంపై మచ్చలు, మొటిమలు తగ్గుతాయి. కరివేపాకు నీటితోనూ ముఖ సౌందర్యాన్ని మెరుగు పరుచుకోవచ్చు. కొన్ని కరివేపాకులను నీటిలో ఉడక బెట్టాలి. చల్లారాక.. ఆ నీటితో తరచూ ముఖాన్ని కడుక్కుంటే.. ఫేస్ రోజంతా ఫ్రెష్‌గా ఉంటుంది. ఈ నీటిని టోనర్‌గానూ ఉపయోగించవచ్చు. కరివేపాకును ఉడకబెట్టి.. పేస్ట్‌లా చేసుకోవాలి. అందులో రెండుమూడు చుక్కల నిమ్మరసం వేసి ఫేస్‌ప్యాక్‌లా వేసుకోవాలి. బాగా ఆరిపోయిన తర్వాత కడిగేసుకుంటే.. చర్మం నిగారిస్తుంది. వారానికి రెండుసార్లు ఇలా చేస్తే.. ముఖవర్చస్సు పెరుగుతుంది. జుట్టు రాలడం తగ్గాలన్నా.. వెంట్రుకలు ఒత్తుగా పెరగాలన్నా కరివేపాకును ఆశ్రయించా ల్సిందే! ఇందులోని ఔషధ గుణాలు.. జుట్టు సంరక్షణలో కీలకంగా పనిచేస్తాయి. కరివేపాకును ఎండబెట్టి, పొడిచేసి.. మామూలు కొబ్బరినూనెలో కలుపుకోవాలి. ఈ నూనెను వారానికి రెండుసార్లు కుదుళ్లకు బాగా పట్టిస్తే.. జుట్టు సమస్యలు దూరం అవుతాయి. ◻

# ప్రజలు మెచ్చిన కలెక్టరమ్మలు

**అధికారం చేతిలో ఉంటే పెత్తనం చలాయించేవాళ్లు కొందరైతే, దాన్ని ప్రజా సేవకు మళ్లించేవాళ్లు ఇంకొందరు. రెండో కోవకు చెందుతారు ఈ యువ ఐఏఎస్ అధికారులు!**



**అత్యుత్తమం..** తమిళనాడు, తంజావూరు ప్రజలు మా కలెక్టర్ ప్రపంచంలోనే అత్యుత్తమం.. అంటూ ప్రియాంక బాలసుబ్రమణ్యన్ను పొగిడేస్తున్నారు. ఆమె అధికారిణిగా కాకుండా సాటి మనిషిగా అందరికీ సాయపడుతుండటమే దీనికి కారణం, తన దగ్గరకు వచ్చే వాళ్లందరినీ



చిరునవ్వుతో పలకరిస్తూ వాళ్ల సమస్యలను తెలుసుకుని, పరిష్కారానికి తక్షణమే ఆదేశిస్తారు. తమిళ నాడు గిండీ కాలేజీ నుంచి ఇంజినీరింగ్, ఐఐఎం బెంగళూరు నుంచి ఎంబీఏ పూర్తిచేశారు ప్రియాంక, కాంక్రీట్ కెరియర్ కాదనుకుని, సివిల్ సర్వెంట్గా మారారు. విద్యా రంగానికి చాలా ప్రాధాన్యత ఇస్తారు. తరచూ స్కూళ్ల తనిఖీలకు వెళ్తారు. పోషకాహారం, నైపుణ్యాల విషయంలో రాజీ లేని బాట ఆమెది. అధికార దర్పం ఆమెలో ఇసుమంతైనా కనిపించదు.

**ఎఐతో లెక్క తేల్చేశారు...**

డాక్టర్ సౌమ్య ఝా.... రాజస్థాన్లోని టోంక్ జిల్లా కలెక్టర్. పదో తరగతి విద్యార్థుల్లో 90 శాతం తాము సైన్స్ రంగంలో అడుగు పెడతామని చెప్పేవారు. కానీ నిజంగా ఆ గ్రూపుల్లో చేరేవాళ్ల మాత్రం కేవలం 12 శాతమే ఉండేవారు. కారణం ఎక్కువమంది గణితం అంటే భయపడటమే. దీని వెనక కారణాలు టీచర్ల కొరత, ఉన్నవాళ్లకే సబ్జెక్టుల్లో లోతైన పరిజ్ఞానం లేకపోవటం, టీచర్లు, విద్యార్థుల గైర్హాజరీ... ఇవన్నీ వచ్చాయి. ముఖ్యంగా హిందీ మీడియం చదివేవాళ్లలో ఈ లోపాలు కనిపిస్తాయి. పరిష్కారంగా ఏఐని ఉపయోగించాలనుకున్నారు. పథాయీవిస్ఏఐ. ఇన్ పేరుతో వెబ్‌సైట్ ఈ వెబ్‌సైట్‌లో విద్యార్థులకు పరీక్షలు నిర్వహించేవారు. వాళ్ల జవాబు రాయని ప్రశ్నలేంటో తెలిసేవి. రివ్యూ చేసినప్పుడు అలాంటి ప్రశ్నలకు జవాబులు వివరించేలా చేశారు. దీనితో గణితంలో ఉత్తీర్ణత శాతం మూడు పాయింట్లు పెరిగాయి. పిల్లలు సాధించిన మార్కులూ పెరిగాయి.

**వరదల్లోనూ బెదరకుండా..**

ఈ ఆగస్టు ఏడాదిసెప్టెంబర్‌లో పంజాబ్ లో వరదలు వచ్చాయి. అజ్నాల జిల్లాలో 20 గ్రామాల్లో వరద తీవ్రత ఎక్కువగా ఉంది. అప్పటికి డెప్యూటీ కమిషనర్ ఆఫ్ అమృతసర్గా ఉన్న సాక్షి సాహ్నీ.... ప్రత్యేక అధికారిగా క్షేత్రస్థాయిలో పని చేశారు. వందల సంఖ్యలో రంగంలోకి దిగిన ఆర్మీ, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, రెడ్‌క్రాస్‌కు చెందిన బృందాన్ని సమన్వయ పరుస్తూ సహాయ కార్యక్రమాలను నిర్వహి స్తున్నారు. తానుగా మోకాలి లోతు వరకు నీరున్న చోట వరద నిల్వలు ఉన్నాయి.



వేల మందిని సురక్షిత ప్రాంతాలకు. తర్వాత వాళ్ళు తలదాచుకున్న ఇళ్లు, పాఠశాలలు, హాస్పిటల్స్‌ను పర్య వేక్షించారు. ప్రస్తుత గ్రేటర్ మొహాలీ ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీకి చీఫ్ అడ్మినిస్ట్రేటర్‌గా ఉన్నారు సాక్షి ◻

# నిజమైన పూజ

దేవతలను సాత్త్వికి, రాజస, తామస అంటూ మూడు రకాలుగా పూజిస్తారు. మనమంతా నిత్యం ఇష్ట దైవాన్ని పూజించే విధానం సాత్త్వికం. కొందరు ధ్యానం కూడా చేస్తారు. ఇక్కడ భగవంతుణ్ణి మెప్పించడం కన్నా తమను అందరూ అధికులుగా భావించాలి అనుకుంటారు. చిత్తశుద్ధి లేని ఈ పూజలు దాదాపు వ్యర్థమే. ఇక మూడో విధానం తామసం. ఎదుటివారిని నాశనం చేయాలనో లేక తామొక్కరే బాగుండాలంటే దురుద్దేశంతో చేసే పూజలు ఇందులో భయంకరమైన నివేదనలు, అర్చనలు ఉంటాయి. అన్యాయం, ఆక్రమం అయిన ఈ పూజలవల్ల ఎదుటివారి నాశనాన్ని కోరుకునే వీళ్ల తమ వినాశనాన్ని కొనితెచ్చు కోవడం తథ్యం ఆధ్యాత్మిక గ్రంథాలన్నీ కూడా కామక్రోధాది గుణాలను దూరం చేస్తాయి అని చెబుతున్నాయి. ఈ దుర్గుణాలను దూరంచేసుకొని సత్వగుణ సంపన్నులుగా ఉండాలని కోరుకునేది నిజమైన పూజ.. తోటివారిలో పరమాత్మను చూస్తూ అందరినీ చూస్తూ శ్రేయస్సునూ ఆశిస్తూ చేసే పూజలే అవసరమైనవి. ◻

భగవంతుణ్ణి మనసా వాచా కర్మణా ఆరాధించడమే నిజమైన పూజ. ఈ విధానంలో తమను రక్షించమని, తమ కోరికలను నెరవేర్చమని వేడుకుంటారు. రెండోది రాజసం. ఈ విధానం లో ఆడంబరాలు ఎక్కువ ఇది చూసేవారి కోసం దేవుణ్ణి పూజిస్తున్నట్టు ఉంటుంది. భారీ ఎత్తున పుష్పాలు, నివేదనలు మంత్రోచ్చారణలు ఉంటాయి.

# టైల్స్ మధ్య మురికి పోవాలంటే!



టైల్స్ మధ్య మురికి పోవాలంటే! నెలను శుభ్రం చేస్తున్నా సరే టైల్స్ మధ్య మురికి చేరుతుంది. ఇంట్లో చేరిన దుమ్ముకి, తేమ తోడవడం తో అది కాస్తా గట్టిపడి పోయి.. టైల్స్ మధ్యలో ఉండిపోతుంది. ఫలితంగా పోలిని తరమా శుభ్రం చేస్తున్నా.. ఆ మురికి మాత్రం ఓ పట్టాన పోదు. అయితే ఇందుకు ఈ సింపుల్ చిట్కాలు ఉపయోగపడతాయని నిపుణులువెనిగర్, గోరువెచ్చని నీళ్ల ఈ సమపాళ్లలో తీసుకోని దీన్ని స్ప్రే బాటిల్లో పోసి టైల్స్ మధ్య మురికి పేరుకున్న చోట చేయాలి తర్వాత బ్ర రుద్దితే మురికి పదికిపోయి ఫ్లోర్ శుభ్రపడుతుంది.

దెబ్బలు తగిలిన ప్పుడు ఆ శుభ్రం చేయ దానికి ఉపయో గించే హైడ్రోజన్ పెరా !!సైతం టైల్స్ మధ్య చేరిన మురికిని పోగొట్ట దానికి ఉపయో గించు కోవచ్చు దీన్ని నేరుగా శుభ్రం చేయ దానికి వాడుకోవచ్చుట లేదా ఇందులో కొద్దిగా బేకింగ్ సోడాను కలిపి ప్రమాదమని ఆ మధ్య రాయాలి. కాసేపయ్యాక సిటితో కడిగేస్తే మంచి ఫలితం కనిపిస్తుంది. నిమ్మ రసాన్ని నీటిలో టైల్స్ మధ్య మరికిగా ఉన్న చోట పై చేయాలి. ఆ తర్వాత సబ్బర్తో రుద్ది శుభ్రం చేస్తే మురికి వదిలిపోతుంది. అయితే నిమ్మ వల్ల రైల్స్ తగ్గే అవకాశం ఉంటుంది కాబట్టి కాస్త ఎక్కువ నీటిలో కొద్దిగా నిమ్మరసాన్ని కలిపితే సరిపోతుంది. ◻

# రాగి యాపిల్ హల్వా

కావలసిన పదార్థాలు: రాగులు: అర కప్పు, యాపిల్: ఒకటి, చక్కెర: ఒక టేబుల్ స్పూన్, తరిగిన డ్రైఫ్రూట్స్: ఒక టేబుల్ స్పూన్, నెయ్యి: ఒక టీస్పూన్, ఇలాచీ పొడి: చిటికెడు. **తయారీ విధానం:** స్టవ్‌మీద పాన్‌పెట్టి రాగులను సన్నని మంటపై దోరగా వేయించాలి. చల్లారిన తర్వాత వాటిని మిక్సీలో మెత్తని పిండిలా చేసుకోవాలి. యాపిల్ తొక్క తీసి ముక్కలుగా కోయాలి. స్టవ్‌మీద గిన్నెపెట్టి యాపిల్ ముక్కల్లో ఒక కప్పు నీళ్లుపోసి మెత్తగా ఉడికించాలి. ఒక గిన్నెలో రాగి పిండి, తగినన్ని నీళ్లు పోసి బాగా కలిపి సన్నని మంటపై రెండు నిమిషాలు ఉడికించాలి. రాగిపిండి దగ్గర పడుతుండగా యాపిల్ ముక్కలు, చక్కెర, ఇలాచీ పొడి వేసి మరింత ఉడికించాలి. స్టవ్‌మీద పాన్ పెట్టి, నెయ్యి వేడయ్యాక డ్రైఫ్రూట్స్ వెయ్యాలి. బాగా వేగాక రాగి మిశ్రమం జోడిస్తే రాగి యాపిల్ హల్వా సిద్ధం. ◻



## తెర

# 'మారెమ్మ' టీజర్ లాంచ్ ఈవెంట్




ఈవెంట్ లో బ్లాక్ బస్టర్ డైరెక్టర్ బాబీ కొల్లిమాధవ్, మంచాల నాగరాజు, మయూర్ రెడ్డి బండారు, మోక్ష ఆర్ట్స్ 'మారెమ్మ' ఇంటెన్స్ డివైన్ టీజర్ లాంచ్ మాస్ మహారాజా రవితేజ సోదరుడి తనయుడు, నటుడు రఘు కుమారుడు మాధవ్ విలేజ్ యాక్షన్‌డ్రామా 'మారెమ్మ' తో హీరోగా బిగ్ స్క్రీన్ పై అడుగుపెడుతున్నారు. ఈ చిత్రంతో మంచాల నాగరాజు దర్శకుడిగా పరిచయమవుతున్నారు. మయూర్ రెడ్డి బండారు మోక్ష ఆర్ట్స్ బ్యానర్‌పై ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్‌కు మంచి రెస్పాన్స్ వచ్చింది. టీం ఈరోజు టీజర్‌ను లాంచ్ చేసింది. ఒక అంటువ్యాధి గ్రామాన్ని చుట్టుముట్టి, ప్రజలు, పశువుల ప్రాణాలను బలిగొంటుంది. గ్రామస్తులు తమ గ్రామ దేవత మారెమ్మ తల్లిని ప్రార్థిస్తారు. తన తొలి ప్రయత్నంలోనే దర్శకుడు మంచర్ల నాగరాజు తెలంగాణలో జరిగిన వాస్తవ సంఘటనల ఆధారంగా గ్రామీణ నేపథ్యంలో అద్భుతమైన కథను సిద్ధం చేశారు. డైరెక్టర్ బాబి కొల్లి మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. రవితేజ గారితో జర్నీ చేస్తున్నప్పుడు మాధవ్ ని చూస్తూ ఉండేవాణ్ణి. రవితేజ గారు ఎలాంటి బ్యాగ్రౌండ్ లేకుండా వచ్చారు. అలాగే మాధవ్ కూడా తన కాళ్ళ మీద తనే నిలబడాలని ఆయన కోరుకుంటున్నారు. హీరో మాధవ్ మాట్లాడుతూ.. మీడియా మిత్రులకు, మా అన్నయ్య మాస్ మహారాజా రవితేజ గారి ఫాన్స్ కు నమస్కారం( నవ్వుతూ) ఈ వేడుకకు విచ్చేసిన బాబి గారికి ధన్యవాదాలు. హీరోయిన్ దీపా మాట్లాడుతూ.. ఇది నా ఫస్ట్ తెలుగు సినిమా. అందరూ థియేటర్స్ కి వచ్చి సినిమా చూస్తారని కోరుకుంటున్నాను కొత్తవాళ్లైనప్పటికీ ఒక అద్భుతం టీం తో వర్క్ చేశాం.

# 'యుఫోరియా' గ్రాండ్ రిలీజ్



'యుఫోరియా' గ్రాండ్ రిలీజ్ ప్రెస్ మీట్‌లో సెన్సేషనల్ డైరెక్టర్ గుణ శేఖర్.. భూమిక ప్రధాన పాత్రలో సారా అర్జున్, నాజర్, రోహిత్, విఘ్నేశ్ గవిరెడ్డి కీలక పాత్రలు పోషించిన చిత్రం"యుఫోరియా". రాగిణి గుణ సమర్పణలో నీలిమ గుణ, యుక్తా గుణ నిర్మాతలుగా సెన్సేషనల్ డైరెక్టర్ గుణ శేఖర్ తెరకెక్కించిన ఈ చిత్రాన్ని ఫిబ్రవరి 6న విడుదల చేయబోతోన్నారు. ..సెన్సేషనల్ డైరెక్టర్ గుణ శేఖర్ మాట్లాడుతూ.. .. "1992లో"లాఠీ చిత్రంతో ఇండస్ట్రీలోకి వచ్చాను. ఇన్నేళ్ల కెరీర్‌లో ఇది నా 14వ సినిమా. నా మొదటి చిత్రానికి ఎలా ఫీల్ అయ్యానో ఇప్పుడు కూడా అదే ఫీల్‌తో ఉన్నాను. ఓ మంచి కథను, కొత్త కథను మరింత కొత్తగా చెప్పే ప్రయత్నం చేశాను. నేను ప్రేక్షకుల దేవుళ్లని నమ్ముతాను. నేను వారి టైంకి, డబ్బుకి, విజ్ఞతకి విలువ ఇస్తాను. ..భూమిక మాట్లాడుతూ.. .. 'యుఫోరియా' లాంటి చిత్రాలను చేయాలంటే చాలా ధైర్యం ఉండాలి. ఇలాంటి చిత్రాల్లో రిస్క్ ఎంతో ఉంటుంది. కానీ గుణ శేఖర్ గారు, ఆయన ఫ్యామిలీ కలిసి రిస్క్ చేస్తున్నారు. నిర్మాత నీలిమ గుణ మాట్లాడుతూ.. 'యుఫోరియా' అనేది సందేశాత్మక చిత్రమేమో అని అంతా అనుకుంటున్నారు. కానీ ఇప్పటి వరకు ఈ మూవీని చూసిన వారంతా కూడా కొత్త కథకు కమర్షియల్ అంశాల్ని జోడించి కొత్తగా తీశారని మెచ్చుకున్నారు. నటి లిఖిత మాట్లాడుతూ.."ఎంబీబీఎస్ చదువుకుంటూనే మోడలింగ్ చేశాను. ఫెమినా మిస్ ఇండియా టైటిల్ కూడా గెల్చుకున్నాను..నటుడు విఘ్నేశ్ మాట్లాడుతూ.. .. 'యుఫోరియా' ప్రీమియర్‌ని మా అమ్మనాన్న కూడా చూశారు. నటుడు పృథ్వీరాజ్ మాట్లాడుతూ.. 'యుఫోరియా' ప్రీమియర్‌కి అద్భుతమైన స్పందన వచ్చింది. నాకు ఓ కొత్త గుణ శేఖర్ కనిపించారు. అని అన్నారు.

# రామ్‌చరణ్ 'పెద్ది' ఏప్రిల్ 30న రిలీజ్



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా, బుచ్చి బాబు సానా దర్శకత్వంలో రూపొందుతున్న అత్యంత ప్రతిష్టాత్మక పాన్‌ఇండియా స్పోర్ట్స్ యాక్షన్ డ్రామా 'పెద్ది' ప్రొడక్షన్ చివరి దశలో ఉంది. మార్చి 27న విడుదల చేయాలని భావించిన ఈ సినిమాను వేసవి సెలవుల్ని దృష్టిలో పెట్టుకుని ఏప్రిల్ 30కి మార్చారు. ఈ అదనపు సమయంతో మేకర్స్ భారీ స్థాయిలో ప్రమోషన్స్‌కు సిద్ధమవుతున్నారు. రిలీజ్ డేట్ పోస్టర్‌లో రామ్ చరణ్ మాస్ లుక్‌లో అదరగొట్టారు. పొడవైన జుట్టు, రగ్గడ్ గడ్డం, నోస్ రింగ్‌తో ఆయన లుక్ ఇంటెన్స్ గా కనిపిస్తోంది. ఆయన పదునైన చూపు నేరుగా గుండెల్లోకి దూసుకెళ్తుంది. చుట్టూ అలసిపోయిన, ముఖాల్లో వేదన కనిపించే జనసమూహం మధ్య నుంచి ఆయన రావడం ఎమోషన్ ని అద్భుతంగా ప్రజెంట్ చేస్తోంది. ఈ సినిమాలో కథానాయికగా జాన్వీ కపూర్ నటిస్తుండగా, శివ రాజ్‌కుమార్, జగపతి బాబు, దివ్యేందు శర్మ, బోమన్ ఇరానీ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. రామ్ చరణ్ ఈ సినిమాలో మునుపెన్నడూ చూడని విభిన్నమైన పాత్రలో కనిపించనున్నారు. వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై వెంకట సతీష్ కిలారు నిర్మిస్తున్న 'పెద్ది' చిత్రానికి టాప్ టెక్నిషియన్స్ పని చేస్తున్నారు. ఆస్కార్ అవార్డు గ్రహీత ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తుండగా, ప్రముఖ సినిమాటోగ్రాఫర్ ఆర్ రత్నవేలు డీవోపీ, జాతీయ అవార్డు గ్రహీత నవీన్ నూలి ఎడిటర్, అవినాష్ కొల్లా తన అద్భుతమైన ప్రొడక్షన్ డిజైన్‌తో పెద్దికి అద్భుతమైన వరల్డ్ బిల్డింగ్ చేశారు.

# 'సుమతీ శతకం' ప్రి రిలీజ్ ప్రెస్ మీట్



మైత్రి మూవీస్ ద్వారా ఫిబ్రవరి 6వ తేదీన ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్న "సుమతీ శతకం" ఆశ్చర్యపరుస్తున్న టికెట్ ధర..విజన్ మూవీ మేకర్స్ బ్యానర్‌పై రూపొందిన క్లీన్ ఫ్యామిలీ ఎంటర్టైనర్ 'సుమతీ శతకం' విడుదలకు సిద్ధమైంది. సాయి సుధాకర్ కొమ్మాలపాటి నిర్మాణంలో, ఎం.ఎం. నాయుడు దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రంపై ఇప్పటికే ఇండస్ట్రీలో మంచి అంచనాలు ఉన్నాయి. అమర్దీప్ చౌదరి, శైలి చౌదరి జంటగా నటించిన ఈ చిత్రం ఫిబ్రవరి 6న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. కాగా, తెలుగు రాష్ట్రాల్లో ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ ఈ చిత్రాన్ని డిస్ట్రిబ్యూట్ చేస్తున్నారు. హీరో అమర్దీప్ చౌదరి మాట్లాడుతూ... "అందరికీ నమస్కారం. ఒక సామాన్య స్థాయి నుండి మొదలై ఎన్నో సంవత్సరాలు కష్టపడి ఈరోజు . సుమతీ శతకం ద్వారా మీ ముందుకు వచ్చాను. ఒక్క ఛాన్స్, ఒకే ఒక్క ఛాన్స్ ఇచ్చి చూడండి. నన్ను నేను నిరూపించు కుంటాను. అన్నారు. హీరోయిన్ శైలి చౌదరి మాట్లాడుతూ... "అందరికి నమస్కారం. ఈ సినిమాలో నటించడం ఒక అదృష్టంగా భావిస్తున్నాను. ఎంతో కష్టపడి ఈ సినిమా కోసం కష్టపడ్డాము. అన్నారు. దర్శకుడు ఎం.ఎం. నాయుడు మాట్లాడుతూ... "అందరికీ నమస్కారం. మా సినిమాను ఇంతగా ఎంకరేజ్ చేస్తున్న మీడియా వారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. నిర్మాత కొమ్మలపాటి సాయి సుధాకర్ మాట్లాడుతూ... "ఈ కార్యక్రమానికి వచ్చిన అందరికీ ధన్యవాదాలు. సుమతీ శతకం ఫిబ్రవరి 6వ తేదీన ప్రేక్షకుల ముందుకు వస్తుంది. ఈ సినిమా పై మాకు నమ్మకం ఉంది.

# 'స్కై' 13న గ్రాండ్ రిలీజ్



ఈ నెల 13న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు వస్తున్న ఫీల్ గుడ్ రొమాంటిక్ ఎంటర్ టైనర్ 'స్కై' మురళీ కృష్ణంరాజు, శృతి శెట్టి, ఆనంద్ ప్రధాన పాత్రల్లో వేలార్ ఎంటర్ టైన్ మెంట్ స్టూడియోస్ బ్యానర్ పై నాగిరెడ్డి గుంటక, శ్రీలక్ష్మి గుంటక, మురళీ కృష్ణంరాజు, పృథ్వీ పెరిచర్ల నిర్మిస్తున్న సినిమా 'స్కై'. పృథ్వీ పెరిచర్ల దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రంతో శివ ప్రసాద్ అనే కొత్త మ్యూజిక్ డైరెక్టర్ ఇండస్ట్రీకి పరిచయమవుతున్నారు. 'స్కై' సినిమా ఫిబ్రవరి 6న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రావాల్సి ఉండగా వాయిదా పడింది. అనివార్య కారణాలతో వాయిదా పడిన ఈ సినిమాను ఈ నెల 13న రిలీజ్ చేస్తున్నట్లు మేకర్స్ ప్రకటించారు. ప్రమోషనల్ కంటెంట్ తో పాటు లిరికల్ సాంగ్స్ తో మంచి ఫీల్ గుడ్ ఎంటర్ టైనర్ గా 'స్కై' మూవీ ప్రేక్షకుల దృష్టిని ఆకర్షిస్తోంది.

# 'శ్రీ చిదంబరం గారు' బ్లాక్‌బస్టర్ అవ్వాలి: ఎమ్.ఎమ్.కీరవాణి




శ్రీమతి. చింతా వరలక్ష్మి సమర్పణలో శ్రీ చక్రాస్ ఎంటర్టైన్మెంట్ బ్యానర్ మీద చింతా వినీష రెడ్డి, చింతా గోపాల కృష్ణా రెడ్డి నిర్మాతలుగా చింతా రాజశేఖర్ రెడ్డి సహ నిర్మాతగా రూపొందిన 'శ్రీ చిదంబరం'. వంశీ తుమ్మల, సంధ్యా వశిష్ట జంటగా నటించిన ఈ చిత్రం ద్వారా వినయ్ రత్నం దర్శకుడిగా పరిచయమవుతున్నారు. ఫిబ్రవరి 6న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ చిత్రం ప్రీరిలీజ్ వేడుక ఎంతో ఘనంగా జరిగింది. ఈ వేడుకకు లెజెండరీ సంగీత దర్శకుడు ఎం.ఎం.కీరవాణి, కథానాయకుడు ఆనంద్ దేవరకొండ, నిర్మాత, నటి నిహారిక కొణిదెల హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎం.ఎం. కీరవాణి మాట్లాడుతూ యంగ్ బ్లడ్ అంతా ఎంతో ఉత్సాహంతో చేసిన సినిమా ఇది. ఈ సినిమా సక్సెస్ కావాలని కోరుకుంటున్నాను. అన్నారు. ఆనంద్ దేవరకొండ మాట్లాడుతూ తొలి సినిమా ఎంతో ఇంపార్టెంట్ నాకు తెలుసు. వాళ్ల కష్టం తెలుసు. అందుకే ఇక్కడికి వచ్చాను. అన్నారు. నిహారిక కొణిదెల మాట్లాడుతూ నాకు దర్శకుడు వినయ్ మూడు సంవత్సరాల నుంచి తెలుసు. ఈ ఫంక్షన్‌కు వినయ్‌కు సపోర్ట్ చేయడానికి నేను వస్తానని చెప్పి మరీ వచ్చాను. అన్నారు. నిర్మాత చింతా గోపాల కృష్ణారెడ్డి మాట్లాడుతూ 'క్రౌడ్ ఫండింగ్‌తో ఈ టీమ్‌ను తిరుగుతుంటే కథ విని ఈ సినిమా

వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్..

# మూడు రికార్డులు బద్దలు కొట్టిన మీరా

**న్యూఢిల్లీ:** జాతీయ వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్-2026లో మహిళల 48 కిలోల విభాగంలో ఒలింపిక్ రజత పతక విజేత మీరాబాయి చాను అద్భుతమైన ప్రదర్శన ఇచ్చి మూడు జాతీయ రికార్డులను నమోదు చేసింది. మీరా మొత్తం 205 కిలోల బరువు ఎత్తి, స్నాచ్, క్లీన్ అండ్ జెర్క్, మొత్తం మీద కొత్త జాతీయ రికార్డులను సృష్టించింది.

31 ఏళ్ల ఆమె స్నాచ్‌లో 89 కిలోలు ఎత్తి, ఆ తర్వాత క్లీన్ అండ్ జెర్క్‌లో 116 కిలోలు ఎత్తి బంగారు పతకాన్ని సులభంగా కైవసం చేసుకుంది. మీరా మొత్తం వెయిట్ లిఫ్టింగ్ ఆమె మునుపటి అత్యుత్తమ బరువు 199 కిలోల (ఫోర్డ్‌లో 2022 ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో రజత పతకం) నుండి 6 కిలోలు భారీగా మెరుగుపడి 2023 డిసెంబర్‌లో జరిగిన ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో 205 కిలోలకు చేరుకుంది. 2022 ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లలో ఆమె గతంలో 48 కిలోల విభాగంలో 115 కిలోలు మరియు మొత్తం 199 కిలోల (ఆ పోటీలో) జాతీయ క్లీన్ అండ్ జెర్క్ రికార్డును కలిగి ఉంది. భవిష్యత్తులో, టోక్యో ఒలింపిక్ పతక విజేత ఆసియా క్రీడల తర్వాత క్రమంగా 53 కిలోల విభాగానికి చేరుకుంటారని భావిస్తున్నారు.



53 కిలోల విభాగం ఎల్ఏ 2028 ఒలింపిక్ క్రీడలలో మహిళల అత్యల్ప బరువు తరగతి అవుతుంది. ముఖ్యంగా, ప్రపంచ వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్‌లలో మూడు పతకాలు మరియు మూడు కామన్వెల్త్ గేమ్స్ పతకాలతో సహా మీరాబాయి చాను సాధించిన ప్రధాన అంతర్జాతీయ విజయాలన్నీ 50 కిలోల కంటే తక్కువ విభాగాలలో వచ్చాయి.

ఆసియా షూటింగ్ ఛాంపియన్‌షిప్..

# రస్మిక, వంశికకు స్వర్ణం, రజతం


## మిక్స్‌డ్ జోడీ సురుచి-రాణాకు రజతం

**న్యూఢిల్లీ:** ఆసియా షూటింగ్ ఛాంపియన్‌షిప్-2026, ఎయిర్ పిస్టల్ మిక్స్‌డ్ టీమ్ విభాగంలో వ్యక్తిగత విభాగాల్లో రస్మిక సెహగల్ స్వర్ణ పతకం సాధించగా, వంశికా చౌదరి రజతాన్ని దక్కించుకుంది. అలాగే భారత్ మిక్స్‌డ్ ద్వయం సురుచి సింగ్, సామ్రాట్ రాణా రజత పతకాన్ని గెలుచుకుంది. న్యూఢిల్లీలో గురువారం జరిగిన ఈ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌లో మహిళల జూనియర్ 10 మీటర్ల ఎయిర్ పిస్టల్‌లో, భారతదేశం స్వర్ణం మరియు రజతం గెలుచుకుంది, రష్మిక సహగల్ 237.9 స్కోరుతో ఫైనల్‌ను గెలుచుకోగా, వంశికా చౌదరి 236.7 స్కోరుతో రెండవ స్థానంలో నిలిచి రజతాన్ని దక్కించుకుంది. అలాగే 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్‌లో ఉజ్బెకిస్తాన్‌ను సురుచి-సామ్రాట్ జోడీ తృటిలో ఓడించింది. 479.6 పాయింట్లతో ముగించారు. ఈ జంటను ఉజ్బెకిస్తాన్‌కు చెందిన నిగినా సైద్కులోవా-ముఖమ్మద్ కమాలోవ్ ఓడించి, రెండవ అర్ధభాగంలో బలమైన ఆటతీరును కనబరిచి 481.3 పాయింట్లతో స్వర్ణం సాధించారు. చెంగ్ యెన్‌చింగ్ మరియు హ్సీహ్ హ్సియాంగ్‌చెన్ ప్రాతినిధ్యం వహిస్తున్న చైనీస్ తైపీ 412.2 పాయింట్లతో కాంస్యం సాధించింది. తొలి రెండు సిరీస్‌ల తర్వాత భారత్ ఆధిక్యాన్ని నిలబెట్టుకుంది, తద్వారా ఉజ్బెకిస్తాన్‌ను ప్రారంభంలోనే ఒత్తిడిలోకి నెట్టింది. ఉజ్బెక్ ద్వయం మూడవ సిరీస్ నుండి పోటీని మలుపు తిప్పింది. అయితే, భారత్ జంట క్రమంగా 1.7 పాయింట్ల ఆధిక్యంతో ఫైనల్‌ను ముగించింది. అంతకుముందు సురుచి మరియు సామ్రాట్ 583 పాయింట్లతో క్వాలిఫికేషన్ రౌండ్‌లో అగ్రస్థానంలో నిలిచి ఫైనల్‌కు అర్హత సాధించారు.





ఆట



# జాగ్రెబ్ ఓపెన్‌లో సుజిత్‌కు స్వర్ణం

## అమన్, అభిమన్యుకు రజత, కాంస్యం

**న్యూఢిల్లీ:** జాగ్రెబ్ ఓపెన్‌లో 2026లో భారత వర్ధమాన రెజ్లర్ సుజీత్ కల్కల్ ఈ ఏడాది తన తొలి అంతర్జాతీయ టోర్నమెంట్‌లో బంగారు పతకాన్ని సాధించాడు. క్రొయేషియాలో జరిగిన పోటీల్లో సుజీత్ ఆధిపత్య ప్రదర్శన కనబరిచి 3 బౌట్లలో ఒక్క పాయింట్ కూడా కోల్పోకుండా పురుషుల 65 కిలోల ఫ్రీస్టైల్ టైటిల్‌ను కైవసం చేసుకున్నాడు. అలాగే అమన్ సెహ్రావత్ (61 కిలోలు), అభిమన్యు మాండ్వాల్ (70 కిలోలు) వరుసగా రజత, కాంస్య పతకాలను గెలుచుకున్నారు. యూరోపియన్ రజత విజేత ఫ్రాన్స్‌కు చెందిన ఖమ్జత్ అర్సమెర్‌జౌవ్‌పై 10 -0 తేడాతో ఆధిపత్యంతో సుజీత్ రోజును ప్రారంభించాడు. ఆపై అమెరికన్ రెజ్లర్ జోసెఫ్ మెక్‌కెన్నాను ఓడించి ఫైనల్‌కు చేరుకున్నాడు. ఫైనల్లో టైటిల్ కోసం ఇరానియన్ రెజ్లర్ పేమాన్ నెమతిపై హోరాహోరీ పోరులో 3-0 తేడాతో సుజిత్ గెలిచాడు. ఇక ఒలింపిక్ పతక విజేత అమన్ సెహ్రావత్ పురుషుల 61 కిలోల విభాగంలో స్వర్ణం కోల్పోయి రజతంతో సరిపెట్టుకున్నాడు. గ్రూప్ దశ రౌండ్ రాబిన్ నార్డిక్ ఫార్మాట్‌లో, అమన్ 4 బౌట్‌లలో 3 విజయాలతో రెండవ స్థానంలో నిలిచాడు. అలాగే అభిమన్యు మాండ్వాల్ మూడవ పతకాన్ని అందించాడు. పురుషుల 70 కిలోల విభాగంలో అమెరికన్ రెజ్లర్ ఇయాన్ మాక్స్వెల్ పార్కర్‌పై 6-3 తేడాతో విజయం సాధించి కాంస్య పతకాన్ని గెలుచుకున్నాడు. అయితే మరో ఇద్దరు భారత రెజ్లర్లు ముకుల్ దహియా (86 కిలోలు), అతిష్ తోడ్కర్ (57 కిలోలు) ఇరానియన్ రెజ్లర్ల చేతిలో ఓటమిపాలయ్యారు.

ఆసియా స్నూకర్ ఛాంపియన్‌షిప్..

# పంకజ్‌కు రజతం



**న్యూఢిల్లీ:** 2026 ఆసియా స్నూకర్ ఛాంపియన్‌షిప్‌లో భారతదేశానికి చెందిన పంకజ్ అద్వానీ రజత పతకాన్ని గెలుచుకున్నాడు. ఖతార్‌లో జరిగిన ఈ స్నూకర్ ఛాంపియన్‌షిప్‌లో 40 ఏళ్ల పంకజ్ ఫైనల్‌లో చైనాకు చెందిన డెంగ్ హావోహుయ్ చేతిలో 1-4 తేడాతో ఓడిపోయి కాంటినెంటల్ ఛాంపియన్‌షిప్‌లో రన్నరప్‌గా నిలిచాడు. టైటిల్ పోరులో మొదటి ఫ్రేమ్‌ను గెలిచి 1-0 ఆధిక్యంలోకి వెళ్లడంతో పంకజ్ పోటీకి మంచి ఆరంభం ఇచ్చాడు. కానీ తన ప్రత్యర్థి చైనీస్ క్యూయిస్ట్ తదుపరి మూడు ఫ్రేమ్‌లను గెలుచుకుని తిరిగి పుంజుకున్నాడు. అంతకుముందు, పంకజ్ గ్రూప్ ఎ లో రెండు మ్యాచ్‌ల్లో రెండు విజయాలతో అగ్రస్థానంలో నిలిచి తదుపరి రౌండ్‌కు చేరుకున్నాడు. ఒమన్‌కు చెందిన అహ్మద్ బషీర్ 4-0తో తన ప్రచారాన్ని ప్రారంభించాడు. ఆపై శ్రీలంకకు చెందిన మొహమ్మద్ తహా ఇర్షాత్‌ను 4-3తో ఓడించాడు. ఆ తర్వాత క్వార్టర్ ఫైనల్స్‌లో యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌కు చెందిన మొహమ్మద్ షెహాబ్‌ను 4-0 తేడాతో ఓడించి, ఇరాన్‌కు చెందిన షాహిన్ సబ్జీని 4-1 తేడాతో ఓడించి టోర్నమెంట్‌కు అర్హత సాధించాడు. అయితే ఫైనల్లో ఓటమిపాలై రజతంతో సరిపెట్టుకున్నాడు.

# సంతోష్ ట్రోఫీ ఫైనల్‌కు కేరళ

## 4-0 తేడాతో పంజాబ్ ఓటమి



**న్యూఢిల్లీ:** సంతోష్ ట్రోఫీ 2025-26లో కేరళ జట్టు పంజాబ్‌ను 4-0 తేడాతో ఓడించి సర్వీసెస్‌తో ఫైనల్‌కు చేరుకుంది. గురువారం అస్సాంలోని ధకుఖానా ఫుట్‌బాల్ స్టేడియంలో జరిగిన సెమీఫైనల్లో ముహమ్మద్ రియాస్ పిటి ప్రతి అర్ధభాగంలో ఒకసారి గోల్ చేయగా, ముహమ్మద్ అజ్సల్, విక్నేష్ ఎం ఒకసారి గోల్ చేశారు. అభిషేక్ పవార్ సర్వీసెస్ తరపున మెరిశాడు, ప్రతి అర్ధభాగంలో ఒకసారి గోల్స్ చేసి తన జట్టును రెండేళ్ల తర్వాత శిఖరాగ్ర పోరులోకి నడిపించాడు. 30 నిమిషాల తర్వాత పవార్ అద్భుతమైన హాఫ్‌వాలీతో గోల్ చేశాడు, ఆపై రెండవ అర్ధభాగంలో గోల్ కీపర్‌ను తప్పుదారి పట్టించాడు, గోల్‌ను గోల్‌గా మార్చాడు. ఈ ఫలితంతో కేరళ దాదాపు రెండు దశాబ్దాల తర్వాత వరుసగా సంతోష్ ట్రోఫీ ఫైనల్స్‌కు చేరుకుంది. అంతకుముందు రైల్వేస్‌పై 2-0 తేడాతో క్లినికల్ విజయం సాధించిన సర్వీసెస్ 13వ సారి ఫైనల్స్‌లో తమ స్థానాన్ని బుక్ చేసుకుంది. దూకుడుగా ప్రారంభించిన తర్వాత, అభిషేక్ పొవార్ అద్భుతమైన ముగింపుతో అరగంట తర్వాత ఎస్ఎస్‌బి ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. రైల్వేస్ స్పందించినా, 73వ నిమిషంలో జహీర్ ఖాన్‌పై బాక్స్‌లో ఫౌల్ తర్వాత పెనాల్టీ స్పాట్ నుండి పొవార్ మళ్ళీ గోల్ చేయడంతో సర్వీసెస్ గెలుపొందింది. దీంతో కేరళ, సర్వీసెస్ మధ్య ఫైనల్ పోరు జరగనుంది.



# సైబర్ మోసాల ఎఫెక్ట్

## 39.43 లక్షల మొబైల్ కనెక్షన్లు కట్

## 1.31 లక్షల ఎస్ఎంఎస్ టెంప్లేట్‌లు బ్లాక్

## పార్లమెంట్‌లో కేంద్రం వెల్లడి

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5:** దేశవ్యాప్తంగా సైబర్ నేరాలు, ఆర్థిక మోసాలను అరికట్టే ప్రయత్నాల్లో భాగంగా ప్రభుత్వం 39.43 లక్షల మొబైల్ కనెక్షన్‌లను డిస్‌కనెక్ట్ చేసింది, 2.27 లక్షల మొబైల్ హ్యాండ్‌సెట్‌లను బ్లాక్‌లిస్ట్ చేసింది. 1.31 లక్షల ఎస్ఎంఎస్ టెంప్లేట్‌లను బ్లాక్ చేసింది, గురువారం పార్లమెంటులో కేంద్రం ప్రకటన చేసింది. సైబర్ నేరాలు, ఆర్థిక మోసం కేసుల్లో టెలికం వనరుల దుర్వినియోగాన్ని నిరోధించడానికి టెలికమ్యూనికేషన్స్ శాఖ (డిఓటి) నేతృత్వంలో ఈ చర్యలు తీసుకున్నట్లు కమ్యూనికేషన్ల సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ రాజ్యసభకు లిఖితపూర్వక సమాధానంలో తెలియజేశారు. సుమారు 7.7 లక్షల పౌరుల ఇన్‌పుట్‌ల ఆధారంగా, అమలు సంస్థలు 39.43 లక్షల మొబైల్ కనెక్షన్‌లను డిస్‌కనెక్ట్ చేశాయి, 2.27 లక్షల హ్యాండ్‌సెట్‌లను బ్లాక్‌లిస్ట్ చేశాయి. మోసం సంబంధిత కార్యకలాపాలకు దోహదపడుతున్నాయని అనుమానించబడిన 1.31 లక్షల ఎస్ఎంఎస్ టెంప్లేట్‌లను బ్లాక్ చేశాయి. ధ్రువీకరణను నివారించడానికి వాటాదారులు డిజిటల్ ఇంటెలిజెన్స్ ప్లాట్‌ఫామ్ ద్వారా వారి సంబంధిత డొమైన్‌లలోని అనుబంధ ఖాతాలు, ప్రొఫైల్‌లను విశ్లేషించడం ద్వారా చర్య తీసుకుంటారని మంత్రి గుర్తించారు. ఇంకా, మోసం ప్రమాద సూచిక (ఎఫ్ఆర్ఐ) వ్యవస్థ కింద ఆర్థిక మోసాల నివారణ చర్యలు రూ. 1,000 కోట్లకు పైగా నష్టాలను నివారించడంలో సహాయపడ్డాయి. తిరస్కరించబడిన లావాదేవీలు, సంభావ్య మోసాలను నివారించడానికి పౌరులకు హెచ్చరికలు లేదా నోటిఫికేషన్‌లు జారీ చేయడం ద్వారా ఈ పొదుపులు సాధించబడ్డాయి. అదనంగా, ప్రభుత్వ సంస్థలు, టెలికం ఆపరేటర్లు, డిజిటల్ ప్లాట్‌ఫామ్‌ల మధ్య సమన్వయ చర్యను ప్రతిబింబిస్తూ, షేర్డ్ ఇంటెలిజెన్స్ ఫ్రేమ్‌వర్క్ ద్వారా ఫ్లాగ్ చేయబడిన మొబైల్ నంబర్‌లకు లింక్ చేయబడిన 28 లక్షల ప్రొఫైల్‌లు లేదా ఖాతాలను వాట్సాప్ నిలిపివేసింది. సైబర్ భద్రతను బలోపేతం చేయడానికి, టెలికం సంబంధిత మోసాల ప్రమాదాలను తగ్గించడానికి, అనుమానాస్పద కమ్యూనికేషన్‌లను నివేదించడం గురించి ప్రజలలో అవగాహనను పెంచడానికి ఈ చర్యలు విస్తృత వ్యూహంలో భాగమని ప్రభుత్వం పేర్కొంది.




# మెటల్, ఐటీ స్టాక్స్ పతనం

## నష్టాలతో ముగిసిన స్టాక్ మార్కెట్లు

## సెన్సెక్స్ 503, నిఫ్టీ 113 పాయింట్లు నష్టం

**ముంబై, ఫిబ్రవరి 5:** ప్రపంచ స్థూల ఆర్థిక పరిణామాలు, విదేశీ సంస్థాగత పెట్టుబడుల ప్రవాహాల ధోరణులపై స్పష్టత కోసం పెట్టుబడిదారులు వేచి చూడటంతో, భారత ఈక్విటీ మార్కెట్లు గురువారం మూడు రోజుల లాభాల పరంపరకు బ్రేక్ వేసి నష్టాలతో ముగిశాయి. ముగింపు సమయానికి, సెన్సెక్స్ 503 పాయింట్లు నష్టపోయి 83,313 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 113 పాయింట్లు తగ్గి 25,642 వద్ద ముగిసింది. విస్తృత మార్కెట్లు కూడా భారీ నష్టాలను చవిచూశాయి. నిఫ్టీ మిడ్‌క్యాప్ 100 ఇండెక్స్ 0.28 శాతం నష్టపోగా, ఎన్ఎస్ఈ స్మాల్‌క్యాప్ 100 1.29 శాతం పడిపోయింది. చాలా రంగాల సూచీలు నష్టాల్లోనే ట్రేడ్ అయ్యాయి, నిఫ్టీ పిఎస్‌యుబ్యాంక్ మాత్రమే 0.38 శాతం లాభపడింది. మెటల్స్ రంగం అత్యధికంగా 1.02 శాతం నష్టపోయింది. నిఫ్టీ ఐటీ, ఆటో రంగాలు 0.50 శాతానికి పైగా నష్టపోయాయి. ఇటీవల బాగా రాణించిన స్టాక్స్‌లో లాభాల స్వీకరణతో సమతుల్యం కావడంతో, బెంచ్‌మార్క్ పనితీరు మందకొడిగా ఉందని విశ్లేషకులు తెలిపారు. బ్యాంక్ నిఫ్టీ పెరుగుతున్న ట్రెండ్ లైన్ 60,150- 60,180 వద్ద ఉన్న ఇంట్రాడే విడబ్ల్యుఎపి జోన్ కంటే దిగువన ట్రేడ్ అవ్వడం కొనసాగిందని, ఇది బలహీనమైన స్వల్పకాలిక నిర్మాణాన్ని, బుల్లిష్ కొనసాగింపు లేకపోవడాన్ని సూచిస్తోందని మార్కెట్ పరిశీలకులు తెలిపారు. భారత రూపాయి అమెరికన్ డాలర్‌తో పోలిస్తే ఒక పరిధిలో ట్రేడ్ అయింది. గురువారం ఒక డాలర్‌కు 90.32 వద్ద ఉంది, ఇది స్థిరమైన ప్రపంచ సంకేతాల మధ్య సమతుల్య డిమాండ్ సరఫరా డైనమిక్స్‌ను సూచిస్తుంది. యుఎస్-ఇరాన్ చర్చల పురోగతిపై మరింత స్పష్టత కోసం కూడా మార్కెట్ భాగస్వాములు ఎదురుచూస్తున్నారు. నిఫ్టీ 50 కన్సాలిడేషన్‌లోనే కొనసాగింది, ప్రారంభంలో స్వల్పంగా పడిపోయిన తర్వాత, ఇండెక్స్ 25,580-25,600 జోన్‌లో మద్దతును కనుగొంది, ఇది సెషన్ అంతటా స్థిరమైన డిమాండ్ ప్రాంతంగా పనిచేసిందని విశ్లేషకులు తెలిపారు. బలమైన బ్రేకౌట్ లేదా బ్రేక్‌డౌన్ భారీ వాల్యూమ్‌తో వెలువడితే తప్ప, స్వల్పకాలిక ధోరణి పక్కకు లేదా స్వల్పంగా బలహీనంగా ఉంటుందని, ఇండెక్స్ 25,580 మరియు 25,750 మధ్య ఊగిసలాడే అవకాశం ఉందని మార్కెట్ నిపుణులు అభిప్రాయం వ్యక్తం చేశారు.






Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.